


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 4 మార్చి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 130

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ నవమి రా.2.56, జ్యేష్ఠ ఉ.11.35 వర్జ్యం రా.7.56 నుంచి 9.31 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి 1.20 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.43 వరకు

# 10 రోజులు..

# 12 రాష్ట్రాలు

## ప్రధాని నరేంద్ర మోడీ సుడిగాలి పర్యటనలు




- లోక్‌సభ ఎన్నికల నగారా మోగడానికి ముందే దేశాన్ని చుట్టేసే వ్యూహం
- పలు ప్రాంతాలలో 29 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- నేడు తెలంగాణకు రానున్న ప్రధాని నరేంద్ర మోడీ

6లో

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రావడానికి ముందే పలు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోడీ సుడిగాలి పర్యటనలకు షెడ్యూల్ ఖరారైంది. వచ్చే పది రోజుల్లో తెలంగాణతో పాటు మొత్తం 12 రాష్ట్రాలు/కేంద్రప్రాలిత ప్రాంతాల్లో 29 అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఏప్రిల్-మే నెలలో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో అభివృద్ధి, సంక్షేమ అజెండాపై దృష్టిసారించిన ప్రధాని.. దేశంలోని పలు రాష్ట్రాల్లో రూ.లక్షల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, బిహార్, జమ్మూకశ్మీర్, అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఢిల్లీల్లో ప్రధాని పర్యటించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# జగన్ రెడ్డీ నీకు

# సిగ్గుందా?



- ఏపీ సెక్రటేరియట్ తాకట్టుపై చంద్రబాబు ఫైర్
- అది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్నితాకట్టు పెట్టడమే
- ఈ చర్య రాష్ట్రానికి అవమానకరం, చాలా బాధాకరం
- ట్విట్టర్‌లో జగన్ వ్యవహారశైలిపై మండిపడ్డ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

2లో

## విద్యపై నిర్లక్ష్యం ఎందుకు..?



- మెస్ చార్జీలు..స్కాలర్‌షిప్‌లు పెంచాలి
- నాసిరకమైన ఆహారంతో విద్యార్థుల అవస్థలు
- సీఎం రేవంత్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలి
- ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో ఎంపీ ఆర్ కృష్ణయ్య

6లో

## వన్యప్రాణ మనుగడ, రక్షణపై చర్యలు

- ప్రతి ఏటా మార్చి 3న ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం
- ప్రాణుల మనుగడే సమతుల్యమైన ప్రకృతికి జీవనాధారం
- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



6లో

# బీసీలకు మొత్తం

# ఎన్ని సీట్లు?

- తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు
- అధిక సీట్లు మావే అంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- రాష్ట్రంలో 56 శాతానికిపైగా బీసీల జనాభా
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో బీసీల రాగం అందుకున్న బీఆర్ఎస్
- జన గణనలో కుల గణనకు కాంగ్రెస్ ఓకే
- రాష్ట్రంలో బీసీ సీఎం హామీ పనిచేయకపోవడంతో డీలా పడ్డ బీజేపీ
- మోడీ మంత్రమే గట్టెక్కిస్తుందంటున్న ధీమలో కమలదళం
- రంగంలోకి దిగిన గులాబీ దళపతి..అత్యధిక సీట్లే లక్ష్యం

త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తెలంగాణలో సత్తా చాటేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రంలో బీసీల జనాభా 56 శాతం. బీసీల మద్ధతు ఏ పార్టీ వైపు మొగ్గు చూపితే ఆ పార్టీ గెలుపు నల్లేరు మీద నడకే.గత 3 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అతివిశ్వాసంతో బొక్కబొర్లా పడిన విషయం తెలిసిందే.



6లో

సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

# నిరుద్యోగంలో పాక్‌ను

# మించిపోయింది

- రైల్వే పాలసీలు ధనికుల కోసమేనని ఆగ్రహం
- భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ విమర్శలు
- ఎక్స్ సర్వీస్‌మెన్, అగ్నివీర్‌లతో మాటా మంతి
- ఇండియా కూటమి ర్యాలీ సందర్భంగా యాత్రకు బ్రేక్
- నేటి నుంచి మధ్యప్రదేశ్‌లో పలు జిల్లాల్లో కొనసాగింపు

ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయాల వల్ల చిరువ్యాపారులు కుదేలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్‌లోని సభలో మాట్లాడారు.



2లో

## అంతా ఇంతే!




మీరే రెండు వేలిస్తే మిగతా వాళ్లు పదేసి రూపాయలిస్తారేమో సార్

# కాంగ్రెస్ క్యాడర్‌లో

# కొత్త జోష్

- అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఆరంభించిన పీసీసీ చీఫ్ షర్మిల
- ఇప్పటికే నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరణ
- ఇప్పుడు ఆశావహులతో నేరుగా మాట్లాడుతున్న షర్మిల

ప్రస్తుతం ఏపిలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చి పడుతుండటంతో అన్ని పక్షాలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టాయి. ఈ విషయంలో అధికార వైసిపి దూకుడుగా ఉంది. దాదాపు తొమ్మిది జాబితాలను ప్రకటించి 80 మంది వరకు సిట్టింగ్లను మార్చింది.



2లో

# ఎన్‌డిఎస్‌ఏ చేతుల్లో

# కాళేశ్వరం భవితవ్యం

- మూడు నెలల్లో మరమ్మతులు మృగ్యమే
- తెరపైకి సమగ్ర నివేదిక వ్యవహారం
- తక్షణ మరమ్మత్తులపై తేల్చని సర్కారు
- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ 4 నెలల గడువుతో ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్ధకం?
- మలుపులు తిరుగుతున్న మేడిగడ్డ బ్యారేజీ ఉనికి
- అవినీతిపై సిబిఐ విచారణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనకడుగు
- కొనసాగుతున్న ప్రతిష్టంభన

ప్రపంచంలో అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారుతున్నది. మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద ఇప్పటికే పగుళ్లు సంభవించి మూడు నెలలు సమయం గడిచిపోయింది. మరో మూడు నెలల్లో వర్షాకాలం రానున్నది. అయితే మరమ్మతులు చేపట్టాలని, వరద ముప్పును నివారించాలని సాంకేతిక నిపుణులు డిమాండ్ చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. అయితే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలమేరకే తాము నడుచుకుంటామని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్రానికి లేఖ కూడా రాయడం జరిగింది.



8లో

కాళేశ్వరం 8 కహానీ

## ఏపీ ఎన్నికలపై ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ పొలిటికల్ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఏపీ ఎన్నికలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాదులో పత్రికా కాంక్లేవ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయమని తేల్చేశారు. ఏపీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందుకే జగన్ ఏం చేసినా ఓటమి తప్పించుకోలేరని అన్నారు. ఏపీలో టీడీపీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. పథకాల పేరిట డబ్బులు ఇస్తే ఓట్లు పడవని ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యానించారు. సంక్షేమానికి అభివృద్ధి తోడైతేనే ప్రజల్లో నమ్మకం కలుగుతుందని వివరించారు.


## లగడపాటి దారిలో నేడు ప్రశాంత్ కిశోర్ సన్యాసం ఖాయం

ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఏపీ పరిస్థితులపై స్పందిస్తూ... ఏపీలో అధికార పార్టీకి ఎదురుగాలి వీస్తోందని, జగన్ ఏం చేసినా గెలవడం కష్టమని అభిప్రాయపడ్డారు. పథకాల పేరిట ప్రజలకు డబ్బు ఇస్తుండడం ఎన్నికల్లో ఎంతమాత్రం పనిచేయదని స్పష్టం చేశారు. ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. నాడు లగడపాటి సన్యాసం తీసుకున్నాడు... ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ సిద్ధంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ గతంలో సొంతంగా సర్వేలు చేయించి, ఎన్నికల ఫలితాలపై ముందే అంచనాలు వెలువరించేవారు. ప్రశాంత్ కిశోర్ సంగతి తెలిసిందే. ఐప్యాక్ వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రశాంత్ కిశోర్ గత ఎన్నికల్లో వైసీపీకి వ్యూహకర్తగా పనిచేసి, ఆ పార్టీ విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన వ్యూహకర్తగా సేవలు అందించడం మానేసి రాజకీయాలపై దృష్టి సారించారు.



# నిరుద్యోగంలో పాక్‌ను మించిపోయింది

● రైల్వే పాలసీలు ధనికుల కోసమేనని ఆగ్రహం ● భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ విమర్శలు ● ఎక్స్ సర్వీస్‌మెన్, అగ్నివీర్‌లతో మాటా మంతి ● ఇండియా కూటమి ర్యాలీ సందర్భంగా యాత్రకు బ్రేక్ ● నేటి నుంచి మధ్యప్రదేశ్‌లో పలు జిల్లాల్లో కొనసాగింపు



భోపాల్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయాల వల్ల చిరువ్యాపారులు కుదేలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్లోని సభలో మాట్లాడారు. ఈ రోజుల్లో గత 40 ఏళ్లలో లేని అత్యంత భారీ నిరుద్యోగం దేశంలో ఉంది. పాకిస్తాన్లో ఉన్న నిరుద్యోగం కంటే రెండింతలు అధికంగా ఉంది. బంగ్లాదేశ్, భూటాన్ దేశాలో కంటే ఎక్కువ నిరుద్యోగం భారత్లో ఉంది. దానికి గల కారణం ప్రధాని మోదీ అమలు చేసిన విధానాలు. ప్రధాని మోదీ తీసుకున్న నోట్ల రద్దు, జీఎస్టీ నిర్ణయాల వల్ల చిరు వ్యాపారులు కుదేలయ్యారు అని రాహుల్గాంధీ మడిపడ్డారు. అంతకు ముందు మరో సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు. గతంలో చేపట్టిన యాత్ర కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగింది. అయితే మిగతా రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, చత్తీస్గఢ్, గుజరాత్ ఎందుకు వెళ్లలేదని ప్రజలు తనను ప్రశ్నించారని తెలిపారు. అందుకే మరో యాత్ర చేపట్టానని.. ఇది న్యాయ కోసం చేసే యాత్ర అని రాహుల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ యాత్ర మధ్యప్రదేశ్లో ప్రవేశించిన ఇవాళ ఉదయం ఆయన ఎక్స్ సర్వీస్మెన్, అగ్నివీర్లతో మాట్లాడారు.

రాహుల్ గాంధీ బిహార్లో జరిగే ఇండియా కూటమి ర్యాలీ సందర్భంగా తన యాత్రకు బ్రేక్ ఇవ్వనున్నారు. తిరిగి సోమవారం ప్రారంభమై మధ్యప్రదేశ్లో పలు జిల్లాకుండా కొనసాగనుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైల్వే పాలసీలపై రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రైల్వే పాలసీలన్నీ కేవలం ధనికుల కోసమే తీసుకువచ్చారని మండిపడ్డారు. ప్రతి ఏడాది 10 శాతం రైల్వే చార్జీలు పెంచుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోపిడి చేస్తోంది.

క్యాన్సలేషన్ చార్జీలు పెంచుతోంది. ప్లాట్ఫామ్ టికెట్ చార్జీలు పెంచింది. ఉన్నత వర్గానికి చెందిన రైలు పేరుతో ప్రజలను దోపిడి చేస్తోంది.

పేదలు కనీసం ఆ రైలులో కాలుపెట్టలేని పరిస్థితి ఉంది. రైళ్లలో ఏసీ కోచ్లు సంఖ్య పెంచి.. జనరల్ కోచ్లు సంఖ్య తగ్గించారు. జనరల్ కోచ్ల తగ్గింపుతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ కోచ్ల తయారీ కంటే మూడు రెట్లు ఎక్కువ ఏసీ కోచ్లు తయారు చేస్తున్నారు. రైల్వే బడ్జెట్ విడిగా ప్రవేశపెట్టడం ఆపేయటం మూలంగా రైల్వేలో జరిగే కుట్రలు తెలియటం లేదు అని రాహుల్ గాంధీ ఎక్స్ ట్విటర్లో మండిపడ్డారు.



# కాంగ్రెస్ క్యాడర్‌లో కొత్త జోష్

● అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఆరంభించిన పీసీసీ చీఫ్ షర్మిల ● ఇప్పటికే నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరణ ● ఇప్పుడు ఆశావహులతో నేరుగా మాట్లాడుతున్న షర్మిల

ప్రస్తుతం ఏపిలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చి పడుతుండటంతో అన్ని పక్షాలు అభ్యర్థుల ఎంపికపై దృ ష్టి పెట్టాయి. ఈ విషయంలో అధికార వైసిపి దూకుడుగా ఉంది. దాదావు తొమ్మిది జాబితాలను ప్రకటించి 80 మంది వరకు సిట్టింగ్లను మార్చింది. ఎంపీలను ఎమ్మెల్యేలుగా, మంత్రులను ఎంపీలుగా ఎంపిక చేసింది. మరోవైపు తెలుగుదేశం పార్టీ 94 మంది అభ్యర్థులను ప్రకటించింది. అటు జనసేనకు 24 అసెంబ్లీ స్థానాలు కేటాయించగా.. పవన్ ఐదుగురు అభ్యర్థులను ఖరారు చేశారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ సైతం అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టింది. దీంతో విజయవాడలోని ఆ పార్టీ కార్యాలయానికి నేతల తాకిడి పెరగడం విశేషం. .పీసీసీ చీఫ్ షర్మిల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఆమె నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పుడు ఆశావహులతో షర్మిల నేరుగా మాట్లాడుతున్నారు. వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. బలమైన అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. వాస్తవానికి కాంగ్రెస్ లో ప్రజాబలం ఉన్న నేతలు చాలామంది ఇతర పార్టీల్లో చేరిపోయారు. దీంతో నియోజకవర్గాల్లో ప్రముఖ నేతలు ఎవరూ లేరు. కానీ ప్రతి నియోజకవర్గంలో పదుల సంఖ్యలో సీనియర్ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు కొనసాగుతూ వచ్చారు. షర్మిల నాయకత్వ పగ్గాలు తీసుకోవడంతో వారంతా యాక్టివ్ అయ్యారు. అందుకే ఇప్పుడు దరఖాస్తులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియారిటీతో పాటు తాము చేసిన ప్రజాసేవ ఇది అంటూ దరఖాస్తులో పేర్కొన్నారు. షర్మిల అందరితో మాట్లాడి వీలైనంత బలమైన నేతలను పోటీ చేసేందుకు సిద్ధం చేస్తున్నారు.

ఏపీ కాంగ్రెస్ కార్యాలయం గా ఉన్న విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ గతంలో నిర్మానుష్యంగా కనిపించేది. షర్మిల పగ్గాలు తీసుకున్నాక రద్దీగా మారుతోంది. మీడియా తాకిడి కూడా అధికంగా ఉంది. నేతల కంటే కార్యకర్తలు ఎక్కువగా కార్యాలయానికి వస్తున్నారు. దీంతో కిటకిటలాడుతూ కనిపిస్తోంది.

అటు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ సైతం జరుగుతుండడంతో చాలామంది తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అటు విభజన హామీలపై డిక్లరేషన్ సభ నిర్వహించనున్నారు. అటు విశాఖలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసనగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ, కర్ణాటక నుంచి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కానున్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ బలమైన ముద్ర వేయడానికి జరుగుతున్న ప్రయత్నం ఆ పార్టీ కేడర్ లో కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది.

# జగన్ రెడ్డీ నీకు సిగ్గుందా?

● ఏపీ సెక్రటేరియట్ తాకట్టుపై చంద్రబాబు ఫైర్ ● అది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్నితాకట్టు పెట్టడమే ● ఈ చర్య రాష్ట్రానికి అవమానకరం.. చాలా బాధాకరం ● అప్పులు మీద అప్పులు తెచ్చి జగన్ సర్కారు గుట్టుచప్పుడు వ్యవహారాలు బోలెడు ● ట్విట్టర్‌లో జగన్ వ్యవహారశైలిపై మండి పడ్డ టిడిపి అధినేత



అమరావతి : అమరావతిలోని ఏపీ సెక్రటేరియట్ భవనాలను జగన్ సర్కార్ తాకట్టు పెట్టడంపై మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. సీఎం జగన్ తాకట్టు పెట్టింది భవనాలను కాదు.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం జగన్ వైఖరిని తీవ్రస్థాయిలో ఖండిస్తూ చంద్రబాబు ఆదివారం ట్వీట్ చేశారు. ఏపీకి గుండెకాయలాంటి సచివాలయాన్ని తాకట్టుపెడతారా అంటూ ధ్వజమెత్తారు. ఈ చర్య రాష్ట్రానికి అవమానకరం.. చాలా బాధాకరం అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రాన్ని 12.5లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో ముంచిన సీఎం జగన్ ఇప్పుడు సెక్రటేరియట్ తాకట్టు పెట్టారని తెలిసి షాక్ కి గురైనట్టు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. సీఎం జగన్ తీరు చూసి ఆర్థికవేత్తలు తలబాదుకుంటున్నారని పేర్కొన్నారు.చంద్రబాబు హయాంలో 700కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సెక్రటేరియట్ భవనాలను తొలుత ఐసీఐసీఐ బ్యాంకులో తనఖా పెట్టేందుకు ఏపీ సర్కారు ప్రయత్నించినట్టు సమాచారం. వారు మార్టగేజ్‌కి ఒప్పుకోకపోవడంతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆశ్రయించింది. సెక్రటేరియట్ భవనాల మార్టగేజ్ రిజిస్ట్రేషన్ చేస్తే రుణం మంజూరు చేస్తామని బ్యాంకు అధికారులు స్పష్టం చేశారు. దీంతో జగన్ సర్కారు గుట్టుచప్పుడు కాకుండా సెక్రటేరియట్‌లోని ఐదు భవనాలను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు తనఖా రిజిస్ట్రేషన్ చేసినట్టు తెలిసింది. బ్యాంకు నుంచి మొత్తం 370 కోట్ల రూపాయల రుణాన్ని ఏపీ ప్రభుత్వం పొందినట్టు వెల్లడైంది. ప్రజల ఆస్తులు, సంపద తాకట్టు పెట్టి జగన్ సర్కారు అప్పులు తేవడం ఇదేమి తొలిసారి కాదు. గతంలో ఏపీ లిక్కర్ వ్యాపారాన్ని తనఖాపెట్టి 48 వేల కోట్ల రూపాయలు అప్పు తేవడం సంచలనం సృష్టించింది. వైజాగ్‌లో 13 ప్రభుత్వ ఆస్తులు, భవనాలు, భూములు, కాలేజీలు తాకట్టు పెట్టి ఏపీఎస్డీసీ ద్వారా 25 వేలకోట్లు అప్పులు తెచ్చారు. రోడ్లు భవనాల శాఖ ఆస్తులు తనఖాపెట్టి 7 వేల కోట్లు అప్పు చేశారు. ఇప్పుడు ఆ కోవలోకి సెక్రటేరియట్ భవనాలు చేరాయి.రాష్ట్రానికి ఎంత అవమానకరంఎంత బాధాకరంఎంత సిగ్గు చేటు జగన్ రెడ్డీ! ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు గుండెకాయలాంటి రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పు తేవడమా? రూ. 370 కోట్లకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కూర్చునే భవనాన్ని, ఒక రాష్ట్ర పాలనా కేంద్రాన్ని, తాకట్టు పెట్టడం అంటే ఏంటో ఈ ముఖ్యమంత్రికి తెలుసా? నువ్వు తాకట్టు పెట్టింది కేవలం భవనాలను కాదు.తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని. నువ్వు నాశనం చేసింది సమున్నతమైన ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్‌ని! ప్రజలారాఅసమర్థ, అహంకార, విధ్వంస పాలనలో మనం ఏం కోల్పోతున్నామో ఆలోచించండి! అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## జనసేనలోకి వైసీపీ ఎమ్మెల్యే



చిత్తూరు : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో పాటు చిత్తూరు జిల్లాకు చెం దిన పలువురు జనసేన నేతలు కూడా హైదరాబాద్ వచ్చారు. శ్రీనివాసులు జనసేన లో చేరడం ఇక లాంఛనమే. ఆయన తిరుపతి నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారని తెలుస్తోంది.2019 ఎన్నికల్లో చిత్తూరు నుంచి వైసీపీ తరఫున ఆరణి శ్రీనివాసులు విజయం సాధించారు. అయితే ఈ సారి ఆయనకు టిక్కెట్ దక్కదని తేలిపోయింది. ఈ పరిస్థితుల్లో కొద్దిరోజులుగా సైలెంట్ గా ఉన్నారు. ఇక వైసీపీకి గుడ్ చెప్పడమే మంచిదనే నిర్ణయానికి వచ్చేశారు. ఈ క్రమంలోనే జనసేనానితో భేటీ అయ్యారు. ఆరణి శ్రీనివాసులు జనసేన తరఫున తిరుపతి నుంచి పోటీ చేయాలన్న ఉద్దేశంతోనే ఆ పార్టీలోకి చేరేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఇక్కడ 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున భూమన కరుణాకర్ రెడ్డి గెలిచారు. ఈసారి ఆయన కుమారుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేయబోతున్నారు. తిరుపతిలో టీడీపీకి మంచి బలం ఉంది. గతంలో అనేకసార్లు టీడీపీ అభ్యర్థులు ఇక్కడ గెలిచారు. 2014 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. అయితే గత ఎన్నికల్లో తిరుపతిలో పోటీ హోరాహోరీగా సాగింది. చివరికి వైసీపీ అభ్యర్థి భూమన కరుణాకర్ రెడ్డి స్వల్ప మెజార్టీతో బయటపడ్డారు.టీడీపీతో పొత్తులో భాగంగా జనసేనకు తిరుపతి టిక్కెట్ కేటాయిస్తారని తెలుస్తోంది. అయితే ఇక్కడ నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తారని మరో ప్రచారం కూడా జరుగుతోంది. ఇంతవరకు జనసేనాని పోటీ చేసే స్థానంపై క్లారిటీ రాలేదు. ఆ విషయంలో స్పష్టత వస్తే.. తిరుపతిలో టీడీపీ పోటీ చేస్తుందా? జనసేన బరిలోకి దిగుతుందా అనేది తేలిపోతుంది.తాజాగా పరిణామాలను బట్టి చూస్తే తిరుపతి టిక్కెట్ జనసేనకే ఇస్తారని తెలుస్తోంది. అందువల్లే ఆరణి శ్రీనివాసులు ఆ పార్టీలోకి చేరతారనే

# బాబు భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు

● ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఏంటి? ● కదిరిలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి విసుర్లు ● పేదలకు ఇంగ్లీషు చదువువద్దంటారా? వెంకయ్యపై మండిపాటు



కదిరి... ఇంగ్లీష్ మీడియం ఎందుకు అంటున్న వెంకయ్య నాయుడు, చంద్రబాబు తమ పిల్లలు ఎందుకు ఇంగ్లీష్ మీడియంలో చదివారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ప్రశ్నించారు. వారి పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవొచ్చు కానీ పేద పిల్లలు చదవకూడదా? అని నిలదీశారు. కదిరి నియోజకవర్గంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచందర్రెడ్డి పర్యటించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నిర్వహిస్తున్న వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. ముందుగా తనకల్లు మండలంలో నిర్వహిస్తున్న వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పోలియో ఆదివారం కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చారు. ప్రతి ఇంటిలో ఏదో ఒక రూపంలో వైఎస్ జగన్ ప్రభుత్వం సహాయం అందించింది. ఆసరాతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ ది. చంద్రబాబు 2014 లో వంద పేజీల మానిఫెస్టో లో 600 హామీలు ఇచ్చారు. ఎన్నికలు పూర్తవగానే ఆ మానిఫెస్టో ను వెబ్ సైట్ నుండి తొలగించారు. 14 వేల కోట్లు ఉన్న డ్వాక్రా అప్పులు నాడు తీర్చలేదు... నేడు వడ్డీతో కలిపి దాదావు 24 వేల కోట్లు వైఎస్ జగన్ చెల్లించారు.

చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఏదైనా నెరవేర్చారా? రైతులను, మహిళలను, యువతను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి, అధికారంలోకి రాగనే రెండు లక్షల కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. చంద్రబాబు భవిష్యత్తు కే గ్యారెంటీ లేదు... అయన ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తారా? ఎన్నికల సమయం రాగానే ఇష్టం వచ్చినట్టు హామీలు ఇస్తున్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే మనకు రెట్టింపు బడ్జెట్ కావాలని సిఎం జగన్ అసెంబ్లీ సాక్షిగా వివరించారు

చంద్రబాబు ఇచ్చే హామీలు అన్ని బూటకపు హామీలు. చంద్రబాబు హామీలు నెరవేరుస్తారా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. విద్య వైద్యాన్ని ఎన్నడూ లేని విధంగా తీర్చిదిద్దారు.

ఇంగ్లీష్ మీడియం ఎందుకు అంటున్న వెంకయ్య నాయుడు, చంద్రబాబు తమ పిల్లలు ఎందుకు ఇంగ్లీష్ మీడియం లో చదివారు? మీ పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవొచ్చు, పేద పిల్లలు చదవకూడదా? చంద్రబాబు ప్రతి మహిళకు కేజీ బంగారం ఇస్తాను, ఇంటికి ఒక బెంజ్ కార్ ఇస్తాను అని అంటారు. ప్రజలు ఎవ్వరూ చంద్రబాబు నాయుడు మాటలు నమ్మే పరిస్థితిలో లేరు. మీకు మంచి జరిగుంటేనే ఓటు వేయండి అని చెప్పే ధైర్యం సిఎం జగన్ కు ఉంది. సీఎం జగన్ మరోసారి అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి, మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయి అని పెద్దిరెడ్డి రామచందర్రెడ్డి అన్నారు.

## బీజేపీకి పార్టీ ఫండ్‌గా ప్రధాని మోడీ రూ.2వేల విరాళం



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీజేపీ పార్టీకి రూ.2000 విరాళంగా ఇచ్చారు. నమో యాప్ ద్వారా శనివారం ఈ విరాళాన్ని ప్రధాని మోదీబీజేకి పార్టీ ఫండ్గా అందజేశారు. ఈ సందర్భంగా నమో యాప్ ద్వారా డొనేషన్ ఫర్ నేషన్ బిల్డింగ్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మోదీ పిలువునిచ్చారు. ఈ పేమెంట్కు సంబంధించిన స్లిప్పు షేర్ చేశారు. బీజేపీకి దోహదపడటం, వికసిత్ భారత్ నిర్మాణం కోసం మన ప్రయత్నాలను బలోపేతం చేయటం సంతోషంగా ఉంది. నమో యాప్ ద్వారా ప్రతీ ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని కోరుతున్నాను అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## విశాఖలో స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాల మహా పాదయాత్ర



విశాఖపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలు మహా పాదయాత్ర నిర్వహించాయి. కూర్మన్న పాలెంలోని దీక్షా శిబిరం నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ర్యాలీగా వెళ్లారు. రానున్న ఎన్నికల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లుగా మేనిఫెస్టోలో పెట్టాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో తెదేపా, వామపక్షాల నేతలు పాల్గొన్నారు

## త్రిశంకు స్వర్గంలో లబ్ధిదారులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి
హైదరాబాద్: గచ్చిబౌలిలోని భాగ్యనగర్ భాగ్యనగర్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వ్యవహారం రోజు రోజుకు జటిలంగా మారుతున్నది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో భూములు సైతం కేటాయించినప్పటికీ (అప్పట్లో ఏపీ ఎన్జీవోస్ గచ్చిబౌలి అని పిలిచేవారు) సభ్యులకు స్థలాలు ఇవ్వడం లో అనేక తప్పిదాలు జరుగుతూ వస్తున్నాయి. మూడు దశాబ్దాలుగా ఈ అంశం పెండింగ్ లో ఉంటూ వస్తున్నది. ఫలితంగా ఉద్యోగులు లబోదిబోమంటున్నారు. త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ఎంతోమంది చనిపోయారు .అనేకమంది రిటైర్ కూడా అయ్యారు. అయినప్పటికీ సొసైటీ యాజమాన్యానికి చీమకుట్టినట్టైనా లేకపోవడం విడ్డూరం. సమస్యలను పరిష్కరించాల్సిన పాలకవర్గం, పెద్ద ఎత్తున అక్రమాలకు తెర లేపడంతో, అసలు సమస్యలకు కేంద్ర బిందువుగా మారడం గర్హనీయం.అంతేకాకుండా ఈ పరిస్థితిని గాడిలో పెట్టాల్సిన సహకార శాఖ సైతం అచేతనంగా వ్యవహరిస్తూ ఉండటం కూడా సొసైటీలోనీ సభ్యులకు అశనిపాతగా మారింది .సభ్యుల హక్కులను కాపాడటంలో మేనేజింగ్ కమిటీ ఘోరంగా వైఫల్యం చెందినట్లు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. మూడు దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ ఈ సమస్య కు పరిష్కారం దొరకక ,ప్రభుత్వ లక్ష్యాలు, ఉద్యోగులైన సొసైటీ సభ్యుల హక్కులు మూన్నాళ్ళ ముచ్చటగా మారిపోయాయి. దీంతో సొంతింటి కలను నెరవేర్చుకోవడంలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తరవున రాష్ట్ర సహకార శాఖ యుద్ధ ప్రాతిపదికన చొరవ తీసుకొని తక్షణ విచారణ చేపట్టాలని డిమాండ్ తెరమీదకి వచ్చింది .కొత్త ప్రభుత్వం రావడంతో ఈ నినాదం ఊపందుకున్నది. ప్రస్తుత హౌసింగ్ సొసైటీ పై విచారణ చేసి వేలాది మంది ఉద్యోగస్తులకు న్యాయం చేయాలనే డిమాండ్ ప్రబలంగా ఉంది. ఈ భూములకు సంబంధించి అప్పట్లో అంటే 1991లో ప్రభుత్వం 589, 590, 850, 633, 416 వంటి జీవోలను జారీ చేసింది. అదే విధంగా 2007లో 46112 నెంబరు మెమో కూడా జారీ చేయడం జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం 7030 మంది లబ్ధిదారులను కూడా గుర్తించింది.

## జాతీయ రాజకీయాల్లో తగ్గిన తెలుగు ప్రాభవం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి
హైదరాబాద్: వుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 76 సంవత్సరాల్లో అన్నింటిపై అవగాహన పొందిన పెద్దలందరిని ఇక్కడ కలుసుకోవడం గొప్ప అనుభూతి అని చెప్పారు. ఆదివారం హైదరాబాదులోని ఎం హెచ్ ఆర్ డి లో జరిగిన గవర్నర్ పేట్ టు గవర్నర్స్ హౌస్ వుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కాలక్రమంగా తగ్గుతోందన్నారు.గతంలో సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారన్నారు.వారి తరువాత జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు ఆ స్థాయిని కొంతవరకు నిలబెట్టారాన్నారు.కానీ ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కనిపించడం లేదన్నారు. ఇది మన మనుగడకు, గుర్తింపునకు మంచి పరిణామం కాదు.మనవాళ్లుగా మనమంతా కలిసి ప్రయాణం మొదలు పెట్టాల్సిన అవసరం ఉంది. జాతీయ స్థాయిలో హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు. జాతీయ రాజకీయాల్లో కూడా ఆ స్థాయి ఉండాల్సిన అవసరం ఉంది. కేంద్ర కేబినెట్ లో మనవాళ్లను వెతికి చూసుకోవాల్సిన పరిస్థితి. మీలాంటి అనుభవజ్ఞుల నుంచి మా ప్రభుత్వం సూచనలు తీసుకుంటుంది. గతంలో నంద్యాలలో పీవీ పోటీ చేసినవుడు.. తెలుగువాడు ప్రధానిగా ఉండాలని ఎన్టీఆర్ పీవీపై తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నం చేశారు. రాజకీయాల్లో అప్పుడప్పుడు ఒక మంచి సంప్రదాయాన్ని పాటించడంలో తప్పులేదు. మా ప్రభుత్వం కూడా అలాంటి మంచి సంప్రదాయాన్ని పాటిస్తుంది.. రాష్ట్రాలుగా విడిపోయినా మనుషులుగా మనం కలిసి ఉండాల్సిన అవసరం ఉంది. అభివృద్ధిని ప్రజల చెంతకు చేరవేయడానికి మేం మా వంతు కృషి చేస్తాం.. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు.

# మాట తప్పని కేటీఆర్

**సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చెప్పిన మేరకు పిల్లల స్కూల్ వార్షికోత్సవానికి హాజరు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మూడు రోజుల కింద రాజేంద్రనగర్ లోని మిలీనియం స్కూల్ విద్యార్థులు కొంతమంది ఒక చిన్న వీడియో తయారుచేసి తమ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కేటీఆర్ కి సామాజిక మాధ్యమం ఎక్స్ లో విజ్ఞప్తి చేశారు. ఆ పోస్ట్ కి స్పందించిన కేటీఆర్ ఇప్పటికే తన షెడ్యూల్లో ఇతర కార్యక్రమాలు ఉన్నా, మీకోసం కొంత సమయం తీసుకుని వస్తాను, మీ ఆహ్వానం అంత బాగా నచ్చింది అంటూ స్పందించారు.

ఇప్పటిదాకా తనకు అనేక కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానాలు అందాయని, కానీ ఇంత అద్భుతంగా ( క్యూట్ గా) ఆహ్వానం అందడం ఇదే అంటూ కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాజేంద్రనగర్ వెళ్లి మిలీనియం స్కూల్ విద్యార్థులతో గడిపారు. స్కూల్ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్, తనకు ప్రత్యేకంగా ఆహ్వానం పంపిన చిన్న పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఆ తర్వాత స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడి వెనుతిరిగారు. కేటీఆర్ తమ విద్యార్థులకు కోరికను మన్నించి ఈ కార్యక్రమానికి హాజరు కావడం పట్ల స్కూలు యాజమాన్యంతో పాటు, ఈ కార్యక్రమానికి హాజరైన వందలాదిమంది విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. కేటీఆర్ తో సెల్ఫీలు తీసుకొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.

## జాతీయ రాజకీయాల్లో

# తగ్గిన తెలుగు ప్రాభవం

**పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 76 సంవత్సరాల్లో అన్నింటిపై అవగాహన పొందిన పెద్దలందరిని ఇక్కడ కలుసుకోవడం గొప్ప అనుభూతి అని చెప్పారు. ఆదివారం హైదరాబాదులోని ఎం హెచ్ ఆర్ డి లో జరిగిన గవర్నర్ పేట్ టు గవర్నర్స్ హౌస్ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కాలక్రమంగా తగ్గుతోందన్నారు. గతంలో సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారన్నారు.

వారి తరువాత జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు ఆ స్థాయిని కొంతవరకు నిలబెట్టారాన్నారు.కానీ ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కనిపించడం లేదన్నారు. ఇది మన మనుగడకు, గుర్తింపునకు మంచి పరిణామం కాదు. మనవాళ్లుగా మనమంతా కలిసి ప్రయాణం మొదలు పెట్టాల్సిన అవసరం ఉంది. జాతీయ స్థాయిలో హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు. జాతీయ రాజకీయాల్లో కూడా ఆ స్థాయి ఉండాల్సిన అవసరం ఉంది. కేంద్ర కేబినెట్ లో మనవాళ్లను వెతికి చూసుకోవాల్సిన పరిస్థితి. మీలాంటి అనుభవజ్ఞుల నుంచి మా ప్రభుత్వం సూచనలు తీసుకుంటుంది.

గతంలో నంద్యాలలో పీవీ పోటీ చేసినవుడు.. తెలుగువాడు ప్రధానిగా ఉండాలని ఎన్టీఆర్ పీవీపై తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నం చేశారు. రాజకీయాల్లో అప్పుడప్పుడు ఒక మంచి సంప్రదాయాన్ని పాటించడంలో తప్పులేదు. మా ప్రభుత్వం కూడా అలాంటి మంచి సంప్రదాయాన్ని పాటిస్తుంది..

రాష్ట్రాలుగా విడిపోయినా మనుషులుగా మనం కలిసి ఉండాల్సిన అవసరం ఉంది. అభివృద్ధిని ప్రజల చెంతకు చేరవేయడానికి మేం మా వంతు కృషి చేస్తాం.. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నాం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దెబ్బతిన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులందరికీ 1వ తేదీనే జీతాలు ఇస్తున్నామని తెలిపారు. అస్తవ్యస్తంగా మారిన టీఎస్ పీఎస్ సీ ని ప్రక్షాళన చేశామని చెప్పారు. కేవలం 3 నెలల్లోనే 25 వేల మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 119 నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేశామని, నిరుద్యోగ యువతకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని భట్టి స్పష్టం చేశారు.

# మేడిగడ్డను కొల్లగొట్టారు

**ఎమ్మెల్యే మందుల సామెల**



తెలంగాణ బ్యూరోప్రతినిధిఃకెసిఆర్, హరీష్ లు మేడిగడ్డ కు బొక్క కొట్టారని కాంగ్రెస్ పార్టీకి చెందిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు విమర్శించారు. దాన్ని చూడడానికి వెళ్లారా కేటీఆర్ అంటూ నిలదీశారు. ఆయనకు అసలు మేడిగడ్డ తెలుసా? కెసిఆర్ మేడిగడ్డ ను బొందల గడ్డ అన్నారు,కమిషన్ల కోసం కాళేశ్వరం అంటూ మండిపడ్డారు. కాలేశ్వరం విషయం లేవనెత్తినందుకు నాయిని నర్సింహా రెడ్డి కి టికెట్ కూడా ఇవ్వలేదు. మెడిగడ్డ కు పడ్డ బొర్రె ను పుడ్చడానికి పోతున్నారా? ఇదేమైనా ఇల్లా.. ఆగమేఘాల మీద మరమ్మత్తులు చేయడానికి? బీజేపీ తో లోపాయికరి ఒప్పందం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో 2, 3 సీట్లు గెలవాలని చూస్తున్నారు. కానీ అది నెరవేరదు. కాంగ్రెస్ ను ఏం చేయలేరు. బొందల గడ్డ అని కెసిఆర్ నిజమే చెప్పారు.

ఇక బి ఆర్ ఎస్ అంటే బొందల గడ్డ. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తట్ట బుట్ట సర్దుకొని పోవాల్సి వస్తుంది. బి ఆర్ ఎస్ నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరు. ఇంకనైనా డ్రామాలు బంద్ చెయ్యండి. పోడు భూములకు పట్టాలు ఎక్కడ పోయినయ్. తెలంగాణ రైతంగం ఉసురు తగిలింది కెసిఆర్ కు. దరిద్రపూ పాలనలో ఎవరికి ఉద్యోగాలు రాలేదు. విద్యాభివృద్ధికి రేవంత్ రెడ్డి డి ఎస్ సి ప్రకటించారు. నిర్వీర్యం అయిన అన్ని విభాగలాను కాంగ్రెస్ ప్రభుత్వం పునర్ నిర్మాణం చేసే పనిలో ఉంది. ఇకనైనా బోగస్ మాటలు ఆపేయాలిఅంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు.

# ఇక బస్సు యాత్రలు, రోడ్ షోలు

- కరీంనగర్ నుంచి బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావం
- 12న భారీ బహిరంగ సభ
- నేతలకు మాజీ ముఖ్యమంత్రి దిశా నిర్దేశం
- బిజెపి, బి.ఆర్.ఎస్‌ల మధ్యనే పోటీ అంటూ వ్యాఖ్య
- తెలంగాణ భవన్‌లో పాల్గొన్న కేసీఆర్‌సమీక్ష





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కసరత్తు ప్రారంభించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి లోక్సభ ఎన్నికలకు శంఖారావాన్ని తాజాగా పూరించింది. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 12న కరీంనగర్లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. తెలంగాణ భవన్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో బీఆర్ఎస్ అధినేత ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోక్సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోసం భాగంగా రోడ్షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో ఆయన స్వయంగా పాల్గొనున్నట్లు తెలిపారు. లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 12న కరీంనగర్లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనూ పార్టీ సమావేశాలు పెట్టాలని నేతలకు సూచించారు. బస్సు యాత్రలు చేద్దామని నేతలకు కేసీఆర్ పిలువునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో భేటీ అనంతరం కేసీఆర్.. పెద్దపల్లి నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు.

# సందడిగా మారిన ఈటల నివాసం

**వెల్లువెత్తిన అభినందనలు**




తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ పేరును అధినాయకత్వం ఖరారు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈటలకి అభిమానుల తాకిడి ఎక్కువ అయ్యింది. బీజేపీ నేతలు, కార్యకర్తలు, ఈటల అభిమానులతో షామీర్ పేటలోని ఈటల నివాసం సందడిగా మారింది. పెద్ద ఎత్తున తరలివచ్చి అభినందనలు తెలిపారు. ఈ సారి గెలువు మీదే అంటూ భరోసా ఇచ్చారు. శాలువాలు కప్పి సత్కరించారు. మోదీనీ ప్రధానమంత్రిని చేసేందుకు మల్కాజ్గిరి నుండి ఈటలను గెలిపించే భాధ్యత తమ భుజస్కందాల మీద వేసుకుంటామని పలువురు హామీ ఇచ్చారు. నిజాయితీ, నిబద్ధతకు మారు పేరైన ఈటలలాంటి నాయకుణ్ణి ఎంపీ అభ్యర్థిగా ఇచ్చినందుకు నరేంద్రమోదీకి, బీజేపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు దాదావు మూడు వేలకు పైగా అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నరేంద్రుడు, ఇక్కడ రాజేందడు అంటూ నినాదాలు చేసారు.

## ఇక తిరుగులేని

# తెలంగాణ టిడిపి

- రేపు తెలంగాణ టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రమాణ స్వీకారం
- రాష్ట్ర అధ్యక్షులుగా దుర్గారావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం మేరకు ప్రకటించిన నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్ లోని ఎన్టీఆర్ భవన్లో నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ మేరకు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పార్టీ మిత్రులను 17 పార్లమెంటు నియోజకవర్గం నేతలను శ్రేణులను ఆహ్వానించినట్టు టిటిడిపి తెలంగాణ విభాగం అధ్యక్షుడు వెలివెల దుర్గా రావు ఆదివారం ఇక్కడ వెల్లడించారు. పార్టీ సమన్వయకర్త కంభంపాటి రామ్మోహన్ రావు , జాతీయ నాయకులు నన్నూరి నర్సిరెడ్డి ఈ ముఖ్యమైన నాయకులు హాజరవుతున్నారని పార్టీ ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు.తనపై విశ్వాసం ఉంచి అధ్యక్ష పదవిలో నియమించిన నేపథ్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ,నారా భువనేశ్వరి, కంభంపాటి రామ్మోహన్ రావు,జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు .పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు తన శాయశక్తులు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా పార్టీ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని , అన్ని జిల్లాల నుంచి ప్రాతినిధ్యం కల్పించే విధంగా కూర్పు జరిగినట్టు దుర్గారావు తెలియజేశారు.ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

**అంకితభావానికి పట్టం**

అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏచూరి అనంత రాములు( మిర్యాలగూడ), కుందారవు ప్రవీణ్ ,జాలయ్య గౌడ్, తిరుమల శెట్టి గిరిబాబు ,బోనాల ప్రసాద్, నాలం రాంబాబు ,అక్కినేపల్లి కాశీనాథం, కలమల మహేందర్, కడియాల రమేష్ నియమితులయ్యారు .అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలుగా కోడె వాసుదేవరావు, అలిశెట్టి నారాయణ, బచ్చు బాల ప్రభు, కందిబండ నరసింహారావు, మహేష్ బలుమూరి, అనిశెట్టి సతీష్ , నగేష్ గుప్తా, వల్లకొండ శ్యాంసుందర్, కిషోర్ అగర్వాల్ నియమితులయ్యారు. అలాగే రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిదులుగా దిలీప్ కుమార్ మొవ్వ, అంగోతు నాగేశ్వరరావు, రాములు మాదుగుల, మల్లికార్జునరావు, ఉదయ్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. రాష్ట్ర కోశాధికారిగా కే. మధుబాబు ను నియమించారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మోత్కూరి రాజేందర్ గౌడ్, దయానంద్ ,అక్కినేపల్లి శ్రీనివాస్, కే.డి. దినేష్, అలిమిల్ల కిషన్, అయితా మల్లేశం, దామ శ్రీనివాసరావు ,తుమ్మలపల్లి నరసింహారావు, బత్తిని దుర్గారావు గౌడ్ , మారంపూడి రవికుమార్, చాటపల్లి రాజేష్ ,శేషం రామకృష్ణ గౌడ్, అల్లావుల ఉపేందర్ యాదవ్, బోడ సోమయ్య, సంతోష్ గుప్తా , గారేపల్లి నవీన్ ,విజయ రాటి, శివశంకర్, గరిపెల్లి శ్రావణ్ కుమార్ లను నియమించినట్లు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శులుగా జూలూరి శ్రీధర్, నరసింహారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మాదా రాము, తౌటం సంపత్ ,బైరి శేషాద్రి, కాశ్యప్ కుమార్, ఉదీప్త, నైనాల శివరామకృష్ణ, గుడిపూడి సీతారామారావు, ఎర్రగుంట వెంకలసూర్య తేజ, హనుమాన్ల శ్రీనివాస్ ,నువ్వుల సీతారాం కుమార్, గద్దె హేమంత్ సాయికుమార్, నిమ్మరబోయిన గంగయ్య, కొర్ర ప్రసాద్, ఈ పూరి సందీప్, మైదాల సుధాకర్, కంటిపూడి రాజేష్ నియమితులయ్యారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు వి. దుర్గారావు తెలియజేశారు.

# పీవీ సేవలు మరువలేనివి

- పీవీ కుటుంబ సభ్యులకు సన్మానం
- మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు దేశానికి ఎనలేని సేవలందించారని ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కొనియాడారు. దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చిన సందర్భంగా పీవీ కుటుంబ సభ్యులను ఆదివారం ఘనంగా సత్కరించారు. రవీంద్రభారతి లో జరిగిన మాజీ భారత ప్రధాని భారత రత్న పురస్కారం వచ్చిన సందర్భంగా పి.వీ కుటుంబ సభ్యులక పి.వీ ప్రభాకర్ రావు, శారదకి శాసనసభ వ్యవహారాలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హర్కర వేణుగోపాల్, తెలంగాణ ప్రభుత్వ గౌరవ సలహాదారు, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణలో

# ఐ.ఐ.హెచ్.టి ఏర్పాటుపై హర్షనీయం

- నెరవేరిన చేనేతల సుదీర్ఘ కల
- తెలంగాణలో ఐ. ఐ. హెచ్. టి ఏర్పాటుకు ప్రధాని నరేంద్ర మోడీకివెంకన్న నేత లేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఐ ఐ హెచ్ టి (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించడంపై చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు యర్ర మాద వెంకన్న నేత హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో చేనేత కళాకారుల తదుపరి తరాలు చేనేత వృత్తిలో నైపుణ్యం సాధించడానికి అవసరాన్ని గుర్తుచేస్తూ, 2021లోనే ప్రధాని నరేంద్ర మోడికి వెంకన్న నేత లేఖ రాశారు.

వెంకన్న నేత రాసిన లేఖను పరిశీలించవలసిందిగా మంత్రిత్వ శాఖ మినిస్ట్రీ (మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ)కి అప్పట్లోనే కేంద్ర ప్రభుత్వం పంపింది. విధివిధానాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుపై వెంకన్న నేత రాసిన లేఖ కాపీని తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం పంపింది. నిన్న తెలంగాణలో ఐ.ఐ.హెచ్.టి మంజూరు చేస్తూ కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. తెలంగాణలో ఎక్కడ ఏర్పాటు చేస్తారనే దానిపై స్పష్టత రావలసి ఉన్నదని స్పష్టం చేశారు.

# 6వ తేదీన కాళేశ్వరంకు నిపుణుల కమిటీ

- అన్ని విధాలుగా సహకరిస్తాం
- నేషనల్ డ్యామ్ సెఫిటీ అథారిటీ సూచనలను ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గతంలో కుంగిపోయిన మెడిగడ్డ బ్యారేజ్ ను నేషనల్ డ్యామ్ సెఫిటీ అథారిటీ పరిశీలించి నీటిని ఖాళీ చేయాలని సూచించిందని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్ లను పరిశీలించిన డ్యామ్ సెఫిటీ అథారిటీ మెడిగడ్డ లో ఉన్న సమస్యలు ఇక్కడ కూడా ఉన్నాయని ఈ రెండు బ్యారేజ్ లలో కూడా నీటిని ఖాళీ చేయాలని సూచించిందని ,అథారిటీ సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం నీటిని ఖాళీ చేస్తుందన్నారు.ఈ విషయంలో బిఆర్ఎస్ రాజకీయాలు చేస్తూ నీటిని నింపాలని డిమాండ్ చెయ్యడం అత్యంత బాధ్యత రాహిత్యం.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు నిర్మాణాన్ని పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని నియమించింది. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ సారథ్యంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. ఇందులో యు.సి. విద్యార్థి, ఆర్.పాటిల్, శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్ సభ్యులుగా నియమించింది. ఎన్డీఎస్ఏ డైరెక్టర్ (టెక్నికల్) అమితాబ్ మీనా ఈ కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. మేడిగడ్డ బ్యారేజీలోని ఫియర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది.మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను నిపుణుల అధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్ఏ విజ్ఞప్తి చేసింది.

స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మూడు బ్యారేజీలపై కమిటీని నియమిస్తూ మార్చి 2వ తేదీ శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది.బ్యారేజీలను పరిశీలించి, కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫారసు చేయాలని ఈ కమిటీకి సూచించింది. నాలుగు నెలల్లోపు తమ రిపోర్టును అందజేయాలని కమిటీకి నిర్ణీత గడువును విధించింది.బిఆర్ఎస్ నాయకులకు ఎలాంటి సాంకేతిక అవగాహన లేకున్నా మాట్లాడడం దురదృష్టకరం.కాళేశ్వరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించింది.నాణ్యత, నిర్వహణ, నిర్మాణం, డిజైన్లు, అన్ని విషయాలల్లో గత ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కింది . 94 వేల కోట్ల వ్యయం చేసిన ఈ ప్రాజెక్టులో మెడిగడ్డ బ్యారేజ్ గుండెకాయ లాంటిది. బిఆర్ఎస్ నాయకుల మాటలకు విలువ లేదు.కాళేశ్వరం ప్రాజెక్టు లో గుండెకాయ లాంటి మెడిగడ్డ కుంగిపోతే ఆవేదన వ్యక్తం చేయాల్సిన బిఆర్ఎస్ నాయకులు ఒక్క పిల్లర్ కుంగిపోయిందని మాట్లాడ్డం అత్యంత దురదృష్టకరం.

# బిఆర్‌ఎస్ మరో షాక్

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు రాజకీయ పరిణా మాలు శరవేగంగా మారిపోతున్నాయి. అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ ఈ రెండు పార్టీలూ బీఆర్ ఎస్ను టార్గెట్ చేశాయి. ఎమ్మెల్యేలంతా ఒక్కొక్కరుగా కాంగ్రెస్లో చేరిపోతుంటే ఎంపీలు కారు దిగి కాషాయ కండువాలు కప్పేసుకుంటున్నారు. ఇప్పటికే ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు బీఆర్ ఎస్కు గుడ్ బై చెప్పేసి బీజేపీ తీర్థం పుచ్చుకోగా మరో నలుగురు సిట్టింగులు కూడా రంగం సిద్ధం చేసుకున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. సరిగ్గా ఇదే పరిస్థితుల్లో బీఆర్ఎస్లోని అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలతో కాంగ్రెస్ పెద్దలు మంతనాలు జరిపే పనిలో పడ్డారు.

ఇప్పటికే పలువురు ముఖ్యనేతలు హస్తం పార్టీలోకి వచ్చేయగా తాజాగా ఖమ్మం నుంచి బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ తరపున గెలిచిన ఏకైక స్థానం భద్రాచలం మాత్రమే. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్లో చేరిన తెల్లం టికెట్ దక్కించుకుని గెలిచి నిలిచారు. కాంగ్రెస్ గెలిచిన తర్వాత బీఆర్ఎస్ నుంచి రేవంత్ రెడ్డిని కలిసింది కూడా మొదట ఈ ఎమ్మెల్యేనే. అయితే తాను పార్టీ మారట్లేదు అని చెప్పిన తెల్లం.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 4 మార్చి 2024

suryaeditpage@gmail.com


## రియల్ ఎస్టేట్ కల



బోర్డ్ పై అఆలు రాస్తూ వున్నా
ఆలోచనలన్నీ ఆశలవైపే
నిన్న మొన్న కొలువు కెక్కిన పిల్లలు కార్లో
వస్తూవుంటే
నాదిప్పటికీ అదే పాత స్కూటరు !
ఒకరేమో రియల్ ఎస్టేటట మరొకరేమో
షేరు మార్కేటట...
మధ్యతరగతి జీవితం అంతా
బతుకుపోరాటం
అయినా ఆశల ఆరాటం ఆకాశానికి
నిచ్చెన వేయాలి
ఒక్క చుక్కనైనా తెంపుకు రావాలి ?
ఐనా -
ఇంటిలోకి లెడ్ టీవీ వచ్చాక
ఇంటిముందు కారుండాలి
పట్నంలో ఫ్లాటుండాలి పెద్దూళ్ళో
ప్లాటుండాలి...
"ప్లాట్ల ధరలు పెరుగుతున్నాయి"
సిటీలో ఎక్కడ విన్నా ఇదే ముచ్చట
నిన్న సైకిల్ గతిలేని రియల్బ్రోకరు
కళ్ళ ముందే కారులో షికారు...
ఫ్రెండ్స్ దగ్గర అప్పులు చేసి బ్యాంకుల్లో
లోన్లు తీసి
నేనూ కొనేసా - ఓ ప్లాటు
ఇదిగో ఇటుపక్క ఐటి సెజ్జోస్తుంది
అటుపక్క ఏదో పార్కొస్తోంది
అంతా హ్యాపీసే ! అంబారీ మీదెక్కి
వూరేగినట్టు !!
మూడురోజులు గడిచాయో లేదో
కొత్త ముచ్చట వినిపిస్తోంది!
రియల్రంగంలో స్తబ్ధతట ప్లాట్లు అమ్ముడు
పోతలేవట
కొనే ముందర ఓ సెజ్జుండేది కొన్నాక
ఎటు పోయిందో ?
పెరుగుతున్న వడ్డీలు ఇంకా పెరుగుతున్న
బిపిలు
నా జీవనంలోనూ స్తబ్దతలోలోన ఏదో
నిశబ్దత!!!
నేనెక్కిన అంబారీ ఏనుగు నన్నే
తొక్కుతున్నట్టూ...

**అశోక్ గుంటుక**
**9908144099**

## మోదుగ పూలు



వనమును వీడి
వెళ్లిన వసంతం కోసం,
తరలింది తనకు తానే
ఆ శిశిరం, పర దేశం!

ఆకురాలు కాలానికి
ఆశల అనలు వేసి
అడవి కి తోరణం కట్టింది!

శిఖరపు కొమ్మ అంచు పైన
పూసింది మోదుగ, అగ్నిశిఖలై!
పట్టింది 'అగ్నిపూల' హారతులు!
పలికింది వనము
తనకు తానే ఆహ్వానం!
ఆమనికై !!

**కమలేకర్ శ్యామ్ ప్రసాద్ రావు.**
**9441076632**

## హస్త భూషణం



అక్షరాలు...అక్షరాలు
నేస్తం - నీవు చూపిన
జ్ఞాన ద్వారాలు !
ఎండు చెట్టుపైన
పండుటాకులోన
కదిలే నదిలోన
కారడవి లోన
కనిపించని గాలిలోన
కనిపించే నింగిలోన
వినిపించే గానం లోన
ఎగిరే పక్షులలోన %ా
%నిప్పులోన ...నివురు లోన
పొత్తమై నా అంతరంగమందు
జీవనదిలా ప్రవహిస్తుంటే
నీ జ్ఞాపకాల లోగిలి లో
నీవు నేర్పిన జ్ఞానామృత
పరిమళంలో ఒదిగిపోతే %ా
%సమస్తం నీలో మునిగిపోతే చాలదా !!!

**న్యాలకంటి నారాయణ**
**: 9550833490**

## నేటి యువత ఆశయం



కృషి, దీక్ష, పట్టుదల,
మానవ పురోగమనానికి
ఆయుధాలు
యువత ఆశయం
విజ్ఞాన పదం వైపు
పయనించాలి
నవ భావాల నవోదయం
యువ భావాల ఉషోదయం
అదిగో అల్లదిగో
ఆధునిక యుగం లో
యువత పయనం
మంచి స్నేహం
మంచి నడవడిక
మంచి ఆశయం
మానవ ధర్మానికి
మార్గదర్శకాలు
పెద్దల ఆశీస్సులతో
తల్లి తండ్రుల కలలు
నిజం చేయాలి
యువత కర్తవ్యం
మంచి బాటకు పునాది

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**
**6300546700.**

## అమ్మలూ సెలవు



ముగిసిన మేడారం జాతర
ఎటు చూసినా జనసంద్రమేరా
చూసే కనులకు కనువిందురా
తన్మయంతో తల్లడిల్లాంరా
ముకుళిత హస్తలతో వేడుకున్నాంరా
మమ్ము కాపాడేది అడవితల్లులేరా
మా దైర్యం సమక్క సారలమ్మలేరా
వీరికి సాటి ఎవరురా
వీరికి పోటీ ఎవరురా
అడవి తల్లుల పేర్లు వింటేనే గుండెలదు-
రునురా
సాహసానికి వీరు ప్రతీకలురా
ఖడ్గం చేపడితే విజయమేరా
ఆ తల్లుల చెంత ఉంటే భయమేలరా
సమ్మక్క సారలమ్మ మాకు ఊపిరిరా
వారు వనం కేగితే పూనకాలేరా
నిత్యము ఆ తల్లులను స్మరిద్దాంరా
బరువెక్కిన హృదయంతో అమ్మలూ
సెలవందాంరా

**- కనుమ ఎల్లారెడ్డి, ,93915 23027.**

# శుంగ వంశం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**



విద్వాంసుడు. మూసీ మాసపత్రిక వ్యవస్థాపకులు. శాస్త్రి బాల్యంలో నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. శాస్త్రిగారు రాసిన బ్రాహ్మణ రాజ్య సర్వస్వం నుండి సేకరించిన బ్రాహ్మణ రాజవంశీయుల వివరాలు

మౌర్య రాజ్య పతనానంతరం శుంగ వంశీయులు మగధ సామ్రాజ్యాన్ని క్రీస్తు పూర్వం 185 నుండి క్రీస్తు పూర్వం 73 వరకు 112 సంవత్సరాలు పాలించారు. మౌర్య సామ్రాజ్యపు భాగాలన్నింటినీ ఈ వంశీయులు తమ ఏలుబడిలోకి తెచ్చుకొని సామంతులను తమ అధీనంలో వుంచుకొని నిరాఘాటంగా పరిపాలించారు. శుంగ వంశపు రాజుల గురించి అనే చారిత్రిక, శాసనపరమైన ఆధారాలున్నాయి.

శుంగ వంశపు రాజులు బ్రాహ్మణులు. భారద్వాజ గోత్రం వారిది. వేద వేదాంగాలను అధ్యయనం చేసినవారు. సకల శాస్త్రాలను అవగతం చేసుకున్నారు. వైదిక మతోద్ధరణకు పాటుబడ్డారు. మౌర్య వంశీయుల కాలంలో కుల బ్రాహ్మనులుగావున్న శుంగవంశీయులు, వైదిక మతవ్యాప్తికి అధికార పదవులను ఆశించారు. కాలక్రమాన అమాత్య పదవులను అధిష్టించి రాజకీయాలలో తలదూర్చారు. వైదిక ధర్మనిరతికల ఈ వంశీయులు ప్రజలను ఉత్తేజితులను చేసి వారిని వైదిక మతం వైపు మరల్చారు.

శుంగ వంశీయులలో ప్రసిద్ధుడు పుష్యమిత్రుడు. గొప్ప రాజకీయవేత్త. యుద్ధ విశారదుడు. అసాధారణ ప్రజ్ఞా పాటవాలు కలవాడు. రాజ్య పాలనా వ్యవహారాలను క్షుణ్ణంగా తెలిసినవాడు. తన పూర్వీకులు ఆచరిస్తున్న పౌరోహిత్యానికి, రాజగురువు పదవికి స్వస్తి పలికి, తన మేధాసంపత్తితో మౌర్య చక్రవర్తి బృహద్రథుడి మంత్రిగా నియమించబడ్డాడు. పుష్యమిత్రుడు అమాత్య పదవిని చేపట్టిన తరువాత దేశ రాజకీయ పరిస్థితిని అవగాహన చేసుకున్నాడు. అప్పట్లో మగధ రాజ్య పరిస్థితి అల్లకల్లోలంగా వుండేది. మగధ చక్రవర్తి బృహద్రథుడు భోగలాలసుడు. పరిపాలనా దక్షత లేనివాడు. గర్వి. అవకతవక పనులు చేసేవాడు. అలాంటి వాడిని, రాజ్యాన్ని కోల్పోయే స్థితిలో వున్న బృహద్రథుడిని చంపి పుష్యమిత్రుడు మగధ రాజ్యాధికారాన్ని చేపట్టి శుంగ వంశాన్ని స్థాపించాడు.

పుష్యమిత్రుడు తరువాత అగ్నిమిత్రుడు, సుజ్యేష్ట, వసుమిత్రుడు, వజ్రమిత్రుడు, భగవతుడు, దేవభూతి రాజ్యపాలన చేశారు. పుష్యమిత్రుడు బృహ ద్రథుడిని సంహరించి మగధ రాజ్యాన్ని అధిష్టించిన తరువాత 36 సంవత్సరాలు వైభవోపేతంగా పరిపాలించాడు. పాలనావ్యవహారాలలో ఆయనకు కొడుకు, మనుమడు అండగా నిలిచారు. రాజ్యాన్ని అధిష్టించిన తరువాత పుష్యమిత్రుడు అనేక యుద్ధాలలో పాల్గొనాల్సి వచ్చింది. వారిలో ముఖ్యులు యవనులు. కాని పుష్యమిత్రుడి ముందు వారి ఆటలు సాగలేదు. యవనాధీశుడు డేమిట్రియాస్ యవనుల పరాజయాన్ని చవిచూసి భారతదేశాన్ని వీడిపోవాల్సి వచ్చింది. మగధ సైన్యం విజయం సాధించింది. తిరిగి పుష్యమిత్రుడి వృద్ధాప్యంలో యవనులు మీనాండర్ నాయకత్వంలో భారతదేశం మీదికి దండయాత్రకు వచ్చారు. సమరశూరుడైన ఆయన మనుమడు వసుమిత్రుడు వారిని విజయోపేతంగా ఎదుర్కొన్నాడు.

మగదాధిపతి పుష్యమిత్రుడు విదర్భ రాజ్యాన్ని నూతనంగా జయించి, కొత్తగా విదర్భ రాజ్యాన్ని ఏర్పాటు చేశాడు. ఆ రాజ్యాన్ని రెండుగా విభజించి యజ్ఞసేన, మాధవసేన అనే ఇరువురికి సమానంగా పంచి ఇచ్చి తనకు సామంతులుగా చేసుకున్నాడు. అదే సమయంలో కళింగ దేశాన్ని పాలిస్తున్న చేది వంశీయుడు ఖారవేల మహారాజు మగధ రాజ్యం మీద క్రీస్తు పూర్వం 165 లో దండెత్తాడు. తిరిగి మరోమారు క్రీస్తుపూర్వం 161 లో దండెత్తి రాజధానిలో ప్రవేశించి, దుర్గాన్ని ఆక్రమించాడు. పుష్యమిత్రుడు అతడితో సంధి చేసుకున్నాడు.

పుష్యమిత్రుడు రెండు అశ్వమేధ యాగాలను నిర్వహించాడు. పుష్యమిత్రుడు బ్రాహ్మణుడు. వేదవేదాంగ వేత్త. వైదిక ధర్మనిరతుడు. వైదిక మతాన్ని వ్యాపింప చేసినవాడు. బౌద్ధ మత పతనానికి పుష్యమిత్రుడు సహకరించాడు. పతనమవుతున్న మగధ రాజ్యాన్ని, దాని వైభవాన్ని పునరుద్ధరించి, మహోన్నతాశయంతో శుంగ వంశాన్ని స్థాపించి, వైదిక మతోద్ధరణకు పాటుపడి, 36 సంవత్సరాలు పాలించిన పుష్యమిత్రుడు చిరస్మరణీయుడు.

## బ్రాహ్మణ రాజులు-1

పుష్యమిత్రుడి మరణానంతరం అతడి కుమారుడు అగ్నిమిత్రుడు మగధ సింహాసనాన్ని అధిష్టించాడు. అతడు కూడా తండ్రిలాగే యుద్ధ విశారదుడు. పాలనానుభవం కలవాడు. తండ్రికి అనేక యుద్ధాలలో విజయాన్ని సాధించి పెట్టినవాడు. ఆయన మగధ రాజ్యాన్ని క్రీస్తుపూర్వం 149 నుండి క్రీస్తుపూర్వం 141 వరకు 8 సంవత్సరాలు పాలించాడు. అగ్నిమిత్రుడి తరువాత సుజ్యేష్టుడు క్రీస్తుపూర్వం 141 నుండి క్రీస్తుపూర్వం 133 వరకు 7 సంవత్సరాలు పాలించాడు.

సుజ్యేష్టుడి అనంతరం వసుమిత్రుడు క్రీస్తుపూర్వం 133 నుండి క్రీస్తుపూర్వం 123 వరకు 10 సంవత్సరాలు పాలించాడు. తండ్రి, తాతల కాలంలో గ్రీకులతో జరిగిన యుద్ధాలలో యితడు మగధ సైన్యాధ్యక్షుడిగా అనేక విజయాలను సాధించాడు. ఇతడి పాలనాకాలంలో మగధ రాజ్యం క్షీణించడం మొదలైంది. ఇతడిని మాలదేవుడు సంహరించినట్లు ఒక గాథ ప్రచారంలో వున్నది.


వసుమిత్రుడి అనంతరం మగధ రాజ్య పాలకుడిగా సింహాసనం అధిష్టించిన వాడు వజ్రమిత్రుడు. క్రీస్తుపూర్వం 123 నుండి క్రీస్తుపూర్వం 114 వరకు 9 సంవత్సరాలు యితడు పాలించాడు. వజ్రమిత్రుడి అనంతరం రాజ్యానికి వచ్చిన భగవతుడు పుష్యమిత్రుడి లాగానే చాలాకాలం పాలించాడు. క్రీస్తుపూర్వం 114 నుండి క్రీస్తుపూర్వం 82 వరకు 32 సంవత్సరాలు ఇతడి పాలన సాగింది.

భగవతుడి తరువాత దేవభూతి పాలనాబారాన్ని వహించాడు. యితడు విలాసపురుషుడు. స్త్రీలోలుడు. రాజ్యపాలనా వ్యవహారాలను పట్టించుకోలేదు. చివరకు అంతఃపుర పరిచారిక తనయ వల్ల వధించబడ్డాడు. అతడిని సంహరించడంలో ప్రధాన భూమిక ను నిర్వహించిన వాడు అతడి అమాత్యుడైన వాసుదేవుడు. 9 సంవత్సరాల పాలన అనంతరం క్రీస్తుపూర్వం 73లో దేవభూతి మరణానంతరం వాసుదేవ మంత్రి మగధ సింహాసనాన్ని అధిష్టించి కాణ్వ వంశాన్ని స్థాపించాడు.

**(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)**

### సమాజాభ్యుదయం, మానవతావాదం రెండూ సమంగా కలబోసిన కథల కదంబం

# 'విజయ మహల్ సెంటర్' కథలు



"రోహిణి వంజారి".. ఈ పేరు ప్రస్తుతం తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా కథా జగతిలో హృద్యమంగా వినిపిస్తున్న పేరు, ఉధృతంగా పారుతున్న స్వచ్ఛ సెలయేరు. నెల్లూరు పెన్నా నది తీయదనాన్ని అక్కడ ప్రత్యేక తీపి వంటకం రవ్వలడ్డు లోని మాధుర్యాన్ని రెండిటినీ సరి సమానంగా తన కథలలో కలబోసి నెల్లూరు మాండలిక సొబగులను జీడిపప్పు పలుకులుగా అద్ది తెలుగు పాఠకులకు అందమైన తాజా తాజా మిఠాయి పొట్లం లాంటి పుస్తకాలలో పాఠకులకు సిద్ధం చేసి ఉంచారు. గత సంవత్సరం వెలువరించిన "నల్ల సూరీడు" కథలు సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. విమర్శకుల మన్ననలను, పాఠకుల అనితర ప్రోత్సాహాన్ని సొంతం సొంతం చేసుకున్న కథా సంపుటి అది..

రోహిణి వంజారి".. విరచించిన నూతన కథా సంపుటి "విజయ మహల్ సెంటర్ కథలు" కేవలం పది రోజుల క్రితం హైదరాబాద్ బుక్ ఫెయిర్ జరుగుతున్న సమయంలోనే విడుదలై సాహితీ లోకంలో ఒక సంచలనాన్ని సృష్టించగలిగిన సామర్థ్యం పొందింన నేటి మేటి సుగంధ సాంబ్రాణి, పుస్తక సామ్రాజ్ని ఈ కథా సంపుటి. పుస్తక ప్రేమికులు. ముఖ్యంగా కథా ఇష్టాగరిస్టులు కళ్ళు తిప్పుకొనియకుండా క్షణం వదలకుండా చదివించగలిగే మానవీయ సంబంధాలను మహోన్నత శిఖరాల పైన నిలిపి ఉంచిన కథలు అనేకం ఈ సంపుటిలో ఉన్నాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే ఒక అమాయక అందమైన ఆడపిల్ల బాల్యంలోని అమలిన అనంత హృదయ వైశాల్యం నుండి జాలువారిన అరమరికలు లేని జీవితానుభవాల బొట్లను ప్రమిదలో జాగ్రత్తగా ఒడిసి పట్టి వెలిగించిన,, ప్రపంచానికి అందించిన అక్షర జ్ఞానజ్యోతి ఈ పుస్తకం..

ఈ పుస్తకాన్ని మొదలుపెట్టిన తర్వాత ఎవరికివారు ఆ పాత్రలను దగ్గరగా చూసిన వారితో మాట్లాడిన కలిసి తిరిగిన అనుభూతి పొందుతారు. అటువంటి సజీవ పాత్రలకు రూపకల్పన చేసిన రోహిణి గారు ఈ పుస్తకాన్ని అంతా వివిధ సందర్భాలలోని తమ జీవితానుభవాలను సౌందర్యమానంగా తీర్చిదిద్ది ఎటువంటి విసుగు విరామం తెలియకుండా ఏకబిగిన చదివించే మహాద్భుత కథలుగా రూపకల్పన చేశారు.

రచయిత్రి ఈ పుస్తకానికి తను పుట్టిన ఊరిలోని కొండగుర్తు లాంటి ఒక ప్రాంతం లేక ప్రదేశం పేరు పెట్టి చాలా చాకచక్యంగా ప్రజల్లోకి తీసుకెళ్ల గలిగే ప్రయత్నం చేశారు. పుస్తకం సజ్జన సాఫల్యత పొందిందని చెప్పడానికి అందమైన కవర్ పేజీ, ఆకర్షణీయమైన పుస్తక శీర్షికే సగం నిర్ణయిస్తుందని చెప్పవచ్చు.ఒక నామిని సుబ్రహ్మణ్యం నాయుడు రాసిన మిట్టూరోడి కథలు, ఒక ఖదీర్ బాబు రాసిన దర్గామిట్ట కథలు, ఒక శంకరమంచి సత్యం గారి అమరావతి కథలు, ఈ మధ్య వచ్చిన నవ యువ కథా రచయతలు హుమయూన్ సంఘీర్ రాసిన కాముని కంత కథలు, కె.వి మేఘనాధ రెడ్డి రచించిన కలంగూర గుట్ట కథలు లాగా ఇది ఒక ప్రాంతాన్ని సూచిస్తూ పాఠకుల మనసుల్లోకి శాశ్వతంగా చొచ్చుకుని పోయే ఒక మంచి ఆలోచనా రూపం ఈ పేరు.

నవలలు, కథానికలు, కథలంటేనే సజీవ సంఘర్షణలు, జీవన శకలాలు, జీవిత దృశ్యాలు. కథలన్నీ రచయిత్రి అనుభవాల్లోంచి, సామాజిక స్పృహ లోంచి, అసమానతలపై ధిక్కార స్వరంలో నుంచి, తాత్విక దృక్పథం లోంచి, తను నమ్మిన ఆదర్శాల్లోంచి పుట్టుకొచ్చినవే. కథలు చాలామంది రాస్తారు. కానీ కొంతమంది మాత్రమే కథను అందంగా చెప్పగలరు. హృదయా నికి హత్తుకునేలా చెప్పగలరు. కళ్ళు చెమ్మగిల్లేలా చెప్పగలరు. కళ్ళు తెరిపిం చేలా కూడా చెప్పగలరు. రోహిణి వంజారి గారు నిస్సందేహంగా అటువంటి కథకులే. అటువంటి అపురూపమైన కథ "కర్పూర దీపం" రూపంలో కనిపిస్తుంది. సెప్టిక్ టాయిలెట్స్ లేని రోజుల్లో మనుష ల మలమూత్రాలను చేత్తో ఎత్తిపోసే వృత్తిలోని "దొడ్డెత్తే నరసమ్మ" పాత్రను చాలా గొప్పగా చిత్రీకరించారు. ఆ కథలోని ప్రధాన పాత్ర విషాదాంత సందర్భం కఠిన పాషాణంకైనా కళ్ళు చెమ్మగిల్లేటట్లు చేస్తుంది.రచయిత్రి గారికి తల్లిదండ్రుల పైన తోబుట్టువుల పైన అచంచల ప్రేమ, కుటుంబ వ్యవస్థ పైన విశ్వాసం, స్నేహితుల, బంధువులు వీరని వారని ఏముంది... వారి జీవిత గమనంలో ఎదురైన ప్రతి వ్యక్తి పై అల్లుకున్న అనుబంధాలు, ఆత్మీయతలు, ఇష్టంతో పాటు అమితమైన గౌరవం అని ఇందులోని కథలు "సునీలు ఏమయ్యాడో"" "రూపాయి దేవుడు" "గంగరాయి చెట్టు కింద ఇరగాలమ్మో" చదివితే తెలుస్తుంది.

"రూపాయి దేవుడు" కథలో కేవలం ఒక రోగికి ఒక రూపాయి మాత్రమే తీసుకొని వైద్యం చేసే అరుదైన డాక్టర్ గురించి, అతడు రోగులు గురించి చూపించే వ్యక్తిగత శ్రద్ధను రోగులు డాక్టర్ మీద చూపించే ప్రేమను వివరించే కథ ఇది. చివర్లో డాక్టర్ గారికి యాక్సిడెంట్ అయిందని పుకారు విని ప్రజలంతా తండోపతండాలుగా డాక్టర్ గారి ఇంటికి చేరుకొని ఆయన నిర్జీవ శరీరం కోసం ఎదురుచూస్తూ ఉన్నప్పుడు వ్యాన్ లో నుంచి క్షేమంగా ఆయన దిగినప్పుడు ప్రజలు పొందిన వర్ణనాతీత ఆనందం చదువుతున్న పాఠకులను భావోద్వేగపు అంచులు తాకి కళ్ళను చెమ్మగిల్లేటట్టు చేస్తుంది. ఈ కథలో ముఖ్య పాత్రులైన పుల్లయ్య డాక్టర్, సత్యం పంతులు, బుజ్జమ్మ, బుజ్జమ్మ అక్కకొడుకు విసిగాడు అనబడే విశ్వనాథ్, మోహనన్న చుట్టూ కథ తిరుగుతుంది. కథలో అతిథులుగా కనిపించే కృపావతమ్మ, కరీముల్లా, రిక్షా సుధాకరు చీటీల అరుణమ్మ నేతాజీ స్కూల్ సుబ్బారెడ్డి, టెంకాయలు అమ్మే సుజాతమ్మ వీరంతా ఉంటారు.

రచయిత్రి నిజాయతీ ఎన్నుకున్న వస్తువులోనూ, కథ చెప్పే తీరులోనూ అంతర్లీనంగా కన్పిస్తూనే ఉంటుంది. మన సంస్కృతీ సాంప్రదాయాల మీద రచయిత్రికి గౌరవం ఉన్నా మూఢ నమ్మకాల్ని, దురాచారాల్ని మనుషుల మధ్య అంతరాలను, భేదాలను ఖండించడంలో వెనకాడని బలమైన వ్యక్తిత్వం, ధీరత్వం మనకు ప్రతి కథలోనూ ప్రబలంగా కనిపిస్తాయి. ఈ పుస్తకంలో ముఖ్యంగా ప్రస్తావించాల్సిన అంశం ఏమిటంటే ఇందులోని పాత్రలన్నీ రోడ్డుమీద నడిచేటప్పుడు మనకు ఎదురయ్యే సామాన్య పాత్రలు.

రచయిత్రి సమాజంలోని అన్ని వర్గాలను ముఖ్యంగా బహుజన, దళిత, ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను ఇందులో భాగం గావించి వారి సమానత్వ భావనల పరిమళాలను ప్రపంచానికి పంచారు

సమాజ పోకడలను నిశితంగా గమనించే పరిశీలనా దృష్టి ఏ రచయితకైనా చాలా అవసరం. సమాజాన్ని పట్టి పీడిస్తోన్న రుగ్మతల్ని, మనుషుల మానసిక ఉద్వేగాలని, ఘర్షణ వాతావరణాన్ని కలిగిస్తున్న పరిస్థితుల్ని, ప్రాపంచిక సమస్యల్ని, ఆధునిక పోకడల్ని, కులమత సమస్యలను వాటి వల్ల కలిగే అనర్థాలను, వాటికి సరియైన సమాధానాలను వెతికి, సునిశిత దృష్టితో పరిశీలించి, అర్థం చేసుకుంటేనే మంచి సాహిత్యాన్ని సృష్టించగలరు. రోహిణి గారిలో ఈ లక్షణం పుష్కలంగా ఉందనడానికి ఈ సంపుటిలోని కొన్ని కథలు ముఖ్యంగా "బాపనోళ్ల పిల్ల ముతరాసి యానాది పిల్లగాడు", షీర్ కుర్మా" తార్కాణంగా నిలుస్తాయి. బాపనోళ్ళ పిల్ల... కథలో పద్మ అనే ఒక బ్రాహ్మణ అమ్మాయి శ్రీనివాసులు అనే యానాది కుర్రవాడిని ప్రేమించి ఇద్దరూ కలిసి పారిపోయి పెళ్లి చేసుకున్న సందర్భంలో కథ చివర్లో కీలక మలుపుని, చక్కని ముగింపుని రచయిత్రి ఇచ్చి మనసుకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలగజేస్తారు. సహజంగా ముగిసిపోయే కులాంతర వివాహాల విషాదంతాలకు పూర్తి భిన్నంగా ముగింపు ఉండటంతో పాఠకులను ఆశ్చర్యచకితులను చేసి కులాంతర వివాహాలపై రచయిత్రి గారికి ఉన్న సానుకూల దృక్పథాన్ని, పురోగమన భావాలనీ ఈ కథ మనకు తేటతెల్లం చేస్తుంది. ఈ కథలో విశేషమేంటంటే బుజ్జమ్మే వారిద్దరికీ రాయబారిగా, లేఖా సేకరణ కార్యకర్తగా పనిచేసి వారిద్దరి జీవితాలకూ శుభం కార్డు పడేటట్టు చేస్తుంది. బాల్యంలోనే రచ యిత్రి కున్న అభ్యుదయ భావాలు ఈ కథ ద్వారా మనం తెలుసుకోవచ్చు. సమూల సమాజ మార్పు కోసం ఇటువంటి కథలు కదా సమాజంలో ప్రస్తుతం రావాల్సింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ సంపుటిలో ప్రతి కథ ఒక వజ్రం లాంటిది. అన్నట్లు ఈ పుస్తకంలో "వొజ్రం విలువ" అనే కథ కూడా ఉంది. బుజ్జమ్మ అనబడే కథానాయకి ఉరఫ్ రచయిత్రి ఊరఫ్ రోహిణి వంజారి స్కూల్లో చదువుతూ చేతి ఖర్చులకోసం తండ్రి ఇచ్చిన పావలా నాణేన్ని మురికి కాలువలో ఆడుకునేటప్పుడు పడవేసుకొని దానికోసం స్నేహితులతో చేసే విశ్వ ప్రయత్నం ఈ కథలో మనకు కనిపిస్తుంది. చివరకు తండ్రి వచ్చి దాన్ని వెతికి సాధించి తిరిగి ఇచ్చినప్పుడు బుజ్జమ్మ పొందే మహదానందం మనల్ని కూడా సంతోషభరితులను చేస్తుంది. తండ్రి గంటసేపు మురికి కాలువలో భరించలేని వాసన నడుమ చేతులు పెట్టి వెతకటాన్ని రచయిత్రి వర్ణిస్తూ పిల్లలకు డబ్బుల విలువ తెలియజేయాలని ఆయన చేసిన త్యాగం, పొందిన శ్రమ, పడిన తపనలను వర్ణిస్తూ అది మొదలు "నేను ఇంకెప్పుడు డబ్బులు అజాగ్రత్తగా పారేసుకోలేదు" అంటూ ముగిస్తారు. తల్లిదండ్రుల కష్టాన్ని, హృదయ స్పందనను గుర్తించిన బిడ్డలే కదా నిజమైన వారసులంటే అనే విషయం ఈ కథ ద్వారా రుజువవుతుంది.కథలలోనూ కవిత్వంలోనూ తనదైన ముద్రను ప్రస్ఫుటంగా తెలుగు సాహిత్యం పై ముద్రించిన శ్రీమతి రోహిణి వంజారి గారు భవిష్యత్తులో మరిన్ని సామాజిక చైతన్యాన్ని రగిల్చే, అభ్యుదయానికి ఆలవాలమైన మరిన్ని సంపుటాలను వెలువరించి సమాజంలో చీకట్లను నిలువరించి సమూలంగా పారదోలే కృషిని చేస్తారని విశ్వసిస్తూ ఇంతటి చక్కటి కథలను విరచించినందుకు వారికి నా అభినందనలు హృదయ పూర్వకంగా తెలియజేస్తూ ఈ సమీక్షను ముగిస్తున్నాను. ఇంతటితో స్వస్తి. ఇంతటి గొప్ప పుస్తకం కావలసినవారు రచయిత్రి గారిని వారి ఫోన్ నెంబర్ ఏ 90005 94630 లో సంప్రదించగలరు

**డాక్టర్ జెల్ది విద్యాధర్- హైదరాబాద్**

# నాన్న గొప్పతనం చాటిన నానీలు



నాన్న అనే రెండక్షరాల పదం వెనుక ఎన్నో కష్టనష్టాలు దాగి ఉన్నాయి. కుటుంబ వ్యవస్థకు అమ్మ నాన్న రెండు కళ్ళ వంటి వారు. వారిలో ఏ ఒక్కరు లేకున్న ఆ కుటుంబం జీవనం కుంటుబడుతుంది. కానీ సమాజం లో అమ్మకు ఉన్నంత ప్రాధాన్యత నాన్నకు లేదు. తెలుగు సాహిత్యంలో కలం పట్టిన ప్రతి కవి ఏదో ఒక సందర్భంలో అమ్మపై రచన చేసే ఉంటాడు. కానీ నాన్న గొప్పతనం గురించిన రాసిన కవులు అరుదనే చెప్పవచ్చు. పూర్తి కవిత్వం నాన్న వస్తువుగా తీసుకొని వచ్చిన రచనలు కూడా తక్కువనే చెప్పాలి. అలా ఏక వస్తువును తీసుకొని రాయడం కొంత కష్టతరం కుడా. కానీ వెన్నెల సత్యం అలాంటి కష్టమైన పనిని కూడా నాన్నపై తనకున్న ప్రేమతో సులభంగా పూర్తి చేశాడు. నాన్న అనే ఏకవస్తువును తీసుకుని "నాన్న నానీలు" పేరుతో పుస్తకాన్ని ప్రచురించి నాన్నకు నైవేద్యం సమర్పించారు.

తెలుగు సాహిత్యంలో నాలుగు ఫంక్తులుండి మొత్తం 20 నుండి 25 అక్షరాలతో సాగే సూక్ష్మరూప కవితా పద్ధతి 'నానీలు'. ఈ కవితా ప్రక్రియను ఆచార్య ఎన్. గోపి సృష్టించి నానీల నాన్నగా ప్రసిద్ధి పొందాడు. మాత్ర నియమం, ఛందోగణ నియమం లేకుండా సంక్షిప్తంగా ఉండే వచన కవిత్వం ఇది. ప్రతిభ కలిగిన అనేక మంది కవులు ఈ ప్రక్రియను అనుసరిస్తూ నానీల కవితా సంపుటాలు తెస్తున్నారు. ఆ వరుసలోనే వెన్నెల సత్యం 'అమ్మ నానీలు' పుస్తకాన్ని ఇది వరకే వెలువరించారు. ఇప్పుడు మళ్లీ నాన్న నానీలతో మన ముందుకు వచ్చారు.

ఈ సంపుటిలో 107 నానీలున్నాయి. ఇది కేవలం సత్యం నాన్న గురించే కాదు, అందరి నాన్నల వ్యక్తిత్వం ఇందులో కనబడుతుంది. నాన్నను భిన్న కోణాల్లో స్పృశించారు. నాన్న గొప్పతనమును, అతడు కుటంబం కొరకు పడే శ్రమను, తాపత్రయమును, ఆవేదనను, ఆర్తిని ఎంతో హృద్యంగా చిత్రించారు. ఈ పుస్తకంలో ఉన్న ప్రతి నానీ ఎంతో లోతైన భావాన్ని తెలుపుతుంది. మచ్చుకు కొన్ని చూద్దాం.

**పగలంతా పనిలో/ మండే సూర్యుడు/ రాత్రంతా ఇంట్లో చల్లని చంద్రుడు** నాన్న మన కొరకు పగలంతా సూర్యుడిలా నిరంతరం పనిచేస్తాడు. అలా పని చేసి రాత్రి ఇంటికి వచ్చిన నాన్న తన అలసటను ఏమాత్రం మనకు కనబడనీయకుండా, చంద్రుడు చల్లని వెన్నెల పంచినట్టు తన పిల్లలకు ఎంతో ప్రేమను పంచుతాడని అంటారు సత్యం. నాన్నను సూర్య చంద్రులతో పోల్చి పగలనక, రేయనక కష్టపడే నిత్య శ్రమ జీవిగా పేర్కొన్నారు.

**బంగారు బాల్యం/ నాన్న ఇచ్చిందే/ పీడకలల వృద్ధాప్యం పిల్లలు తెచ్చింది** పిల్లలకు బంగారంలాంటి బాల్యమును అందించడంలో నాన్న కృషి ఎంతో ఉంటుంది. నాన్న తాను తిన్న, తినకపోయినా తన పిల్లల భవిష్యత్తు కొరకు ఎన్నో త్యాగాలు చేస్తాడు. కానీ వృద్ధాప్యం పొందిన నాన్నను మాత్రం ఆశ్రమాల్లో వేస్తున్నారని ఆవేదన చెందారు.

**నాన్న మాట/ నస అనుకోకు/ అనుభావల పస/ అందుకొని చూడు** నాన్న చెప్పే మాటలను పిల్లలు విసుగుగా భావిస్తారు. నాన్న పాతకాలం వాడు అతనికి ఏమి తెలియదని, అన్ని తమకే తెలుసుననుకుంటారు. కానీ నాన్న మనకు ఏది చెప్పిన తన అనుభవంతో చెపుతాడు. మన మంచికోరి చెపుతాడు అనే విషయాన్ని పిల్లలు గ్రహించాలంటారు కవి.

**బాధ్యతలే తప్ప/ హక్కుల్లేవతనికి/ ఎవరాయన/ నాన్ననే కదూ** కుటుంబంలో అందరికీ హక్కులు ఉంటాయి. అందరూ తమకు కావలసినవి నాన్నపై హక్కుతో అడుగుతారు. కానీ ఏ ఒక్క రోజు కూడా నాన్న తన గురించి తాను ఆలోచించుకోడు. ఎప్పుడు కుటుంబ బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా ఉంటాడు.

**నీ అడుగులు / కందిపోకుండా చూసాడు/ నెర్రెలచ్చిన/ నాన్న పాదాలు చూడు** తను ఎంత పేదరికంలో ఉన్న మన కాళ్లకు మట్టి అంటకుండా పెంచడానికి ప్రయత్నం చేస్తాడు నాన్న. మనం ఉన్నతంగా జీవించడం కోసం తను ఎంతో కష్టపడతాడు. అందుకే నాన్న కష్టం తెలుకోవాలంటే ఒక్కసారి అతడి పగళ్లు పడిన పాదాలను చూడమంటాడు సత్యం.

ఇలా ఇందులో చెప్పిన కొన్ని నానీల ద్వారా నాన్న మనసు మన కళ్ళ ముందు కనబడుతుంది. నాన్న తన బిడ్డల బాగు కొరకు ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతాడు. అందరికీ అనురాగం, ఆత్మీయత పంచుతాడు. అందుకే నాన్న గుర్తొస్తే కన్నీళ్లు ఆగవని, తను లేని జీవితం చిరిగిన తెరవంటిదని బాధపడుతాడు కవి. నాన్నకో నూలుపోగులా రాసిన ఈ కవిత్వం ద్వారా మన జీవితానికి పరమార్థం నాన్న అని సగర్వంగా చాటాడు వెన్నెల సత్యం. ఈ పుస్తకం చదవడం ద్వార ప్రతీ నాన్న తనను తాను చూసుకోగలడని చెప్పవచ్చు.

**నాన్న నానీలు పుస్తకం వెల.. 60 రూ.**
**ప్రతులకు.. వెన్నెల సత్యం, 94400 32210.**
**సమీక్షకులు.. కందుకూరి భాస్కర్, సెల్. 9441557188**

### తెలుగు సాహితీవనం కథాపురస్కారం-2024, ఫలితాలు

తెలుగు సాహితీ వనం కథా పురస్కారాలు - 2024 కోసం నిర్వహించిన కథల పోటీ ఫలితాలను ప్రకటిస్తున్నాము. ఈపోటీకి రచయితల నుంచి సుమారు 150 కథలు వచ్చాయి. నలుగురు సభ్యుల ప్రాథమిక వడపోత అనంతరం శ్రీ ఆడెపు లక్ష్మీపతి, శ్రీ సత్యాజీ కథలను పరిశీలించి, పురస్కార కథలను ఎంపిక చేశారు. విజేతలు నలుగురికీ జూలై నెలలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే తెలుగు సాహితీ వనం ఏడవ వార్షికోత్సవ సభలో పురస్కారాలు అందజేస్తాము. రూ. 2116 నగదు బహుమతితో పాటు ముఖ్య అతిథులచే సన్మానం ఉంటుంది. విజేతలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై పురస్కారాన్ని తీసుకోవాలి.

పురస్కార గ్రహీతలు : డా. ఎం.సుగుణారావు -విశాఖపట్నం(స్పర్శ ) శ్రీ ఎం. సూర్య ప్రసాదరావు -ఖమ్మం(పంచప్రాణాలు). శ్రీమతి పులిపాక సీతాలక్ష్మి -గుంటూరు(మనసెరిగిన అత్తగారు)., శ్రీమతి సుధాకళ్యాణి ఆచంట -సికింద్రాబాద్ (జనులా పుత్రుని పొగడగ)

పురస్కార ప్రదాతలు .. డా. విజయలక్ష్మి పండిట్, డా. గడ్డం శ్యామల, డా. పాతూరి అన్నపూర్ణ, శ్రీ శ్రీనివాస్ తొడుపునూరి

న్యాయ నిర్ణేతలు .. శ్రీ ఆడెపు లక్ష్మీపతి, శ్రీ సత్యాజీ

నిర్వహణ .. తెలుగు సాహితీ వనం టీమ్ సభ్యులు

సూర్య
హైదరాబాద్
సోమవారం
4 మార్చి 2024


# బిజినెస్

## రూపాయితో ట్రేడింగ్ చేస్తాం



రూపాయిల్లో ట్రేడింగ్ ప్రారంభించేందుకు చాలా దేశాలు భారత్తో చర్చలు జరుపుతున్నాయి. దేశంలోని ప్రాథమిక అంశాలు బలంగా ఉన్నాయని, అంతర్జాతీయ కరెన్సీలతో పోలిస్తే భారత కరెన్సీ దాదాపు స్థిరంగా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రయివేటు పెట్టుబడులకు భారతదేశం అన్ని రంగాలను తెరిచిందని సీతారామన్ అన్నారు. కృత్రిమ మేధస్సు, సెమీకండక్టర్లు, తయారీ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలకు ఆర్థిక పరమైన, విధాన పరమైన మద్దతును అందించడానికి దేశం కొత్త సాధనాలను ఉపయోగిస్తుందని ఆమె చెప్పారు. అస్థిరమైన అమెరికా డాలర్ మినహా, చాలా అంతర్జాతీయ కరెన్సీలతో పోలిస్తే భారత రూపాయి స్థిరంగా ఉందని మంత్రి అన్నారు. అనేక ఇతర కరెన్సీల కంటే డాలర్తో పోలిస్తే భారత రూపాయి చాలా స్థిరంగా ఉంది. ఈ రోజు చాలా దేశాలు రూపాయల్లో వ్యాపారం చేయాలనుకోవడానికి ఇదే కారణమని సీతారామన్ అన్నారు. రూపాయి ట్రేడింగ్లో మొదట్లో ఇబ్బందులు తలెత్తవచ్చని, అయితే ఇది డాలర్ లోటు తో ఉన్న దేశాలకు ఉపకరిస్తుందని చెప్పారు.

20 లేదా ఐక్యరాజ్యసమితి వంటి గ్లోబల్ ఫోరమ్లు ఇప్పుడు సంస్థలను మెరుగుపరచడం కోసం భారత్ చెబుతున్న సూచనలను వింటున్నాయని మంత్రి అన్నారు. ఇది అభివృద్ధి చెందుతున్న ప్రపంచ పటంలో భారతదేశం ముఖ్యమైన పాత్రను ప్రతిబింబిస్తుందని నిర్మలా సీతారామన్ చెప్పారు.

## వాణిజ్య సిలెండర్ ధరలు పెంపు



మహా శివరాత్రికి ముందు, ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రజలకు గట్టి షాక్ ఇచ్చాయి. ఎల్పీజీ సిలిండర్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఈ నెల తొలి రోజు (01 మార్చి 2024) నుంచి కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. మప్రభుత్వ చమురు సంస్థలు ఇండియన్ ఆయిల్ ( , భారత్ పెట్రోలియం హిందుస్థాన్ పెట్రోలియం 19 కిలోల కమర్షియల్ సిలిండర్ రేటును పెంచాయి. ఇప్పుడు, దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో వాణిజ్య సిలిండర్పై 25.50 రూపాయలు భారం పెరిగింది.

**ఈ ఏడాది వరుసగా రెండుసార్లు వాత**

2024లో వాణిజ్య సిలిండర్ల ధరలు పెరగడం ఇది వరుసగా రెండోసారి. ఈ నెలలో మహా శివరాత్రి, హోలీ పండుగలు, సంతాప దినమైన గుడ్ఫ్రైడే రానున్న తరుణంలో ప్రభుత్వ చమురు, గ్యాస్ కంపెనీలు ఈ ధరలు పెంచాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని ఈ నెల 08న, రంగుల పండుగ హోలీని 24-25 తేదీల్లో దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. గుడ్ ఫ్రైడే ఈ నెల 29న గుడ్ ఫ్రైడే ఉంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో 19 కిలోల సిలిండర్ కొత్త ధరలు ఇవి:**

రేట్ల పెంపు తర్వాత... దేశ రాజధాని దిల్లీలో కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 25.50 పెరిగింది, రూ. 1,795 కు చేరింది. ఇంతకుముందు రూ.1,769.50 కి లభించేది. ముంబైలో రూ. 1723.50 నుంచి రూ. 1749 కి పెరిగింది. గతంలో ఇది రూ. 1887 గా ఉంది. కోల్కతాలో 1911 రూపాయలకు 19 కిలోల గ్యాస్ సిలిండర్ అందుబాటులోకి రానుంది. చెన్నైలో వాణిజ్య సిలిండర్ ధర రూ. 1937 నుంచి రూ. 1960.50 కు పెరిగింది.

మార్చి నెలకు ముందు, ఫిబ్రవరిలోనూ 19 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరను రూ. 14 మేర ఓఎంసి లు పెంచాయి. ఈ ఏడాది ప్రారంభంలో, జనవరి నెలలో, 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను తూతూమంత్రంగా కేవలం రూపాయిన్నర తగ్గించాయి.

**సామాన్యుడికి మళ్లీ మొండిచెయ్యి**

గ్యాస్ బండ విషయంలో సామాన్య ప్రజలకు ఈసారి కూడా ఊరట లభించలేదు. 14 కిలోల దేశీయ గ్యాస్ సిలిండర్ రేటును ఓఎంసిలు ఈ నెలలో కూడా తగ్గించలేదు. చివరిసారిగా, 2023 ఆగస్టు 30న, డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ రేట్లను కేంద్ర సవరించింది. అప్పటి నుంచి, ఆరు నెలలుగా రేట్లు తగ్గించకుండా అధిక స్థాయిలోనే కొనసాగిస్తోంది.

ప్రస్తుతం, 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధ దిల్లీలో రూ. 903, కోల్కతాలో రూ. 929, ముంబైలో రూ. 902.50, చెన్నైలో రూ. 918.50, హైదరాబాద్లో రూ. 955, విజయవాడలో రూ. 944.50 గా ఉంది. రవాణా ఛార్జీలను బట్టి ఈ రేటులో చిన్నపాటి మార్పులు ఉండొచ్చు.

## మనీలాండరింగ్ నిబంధనల ఉల్లంఘన

### పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై రూ.5.49 కోట్ల జరిమానా..!



: పేటీఎం పేమెంట్స్ బ్యాంక్కు మళ్లీ షాక్ తగిలింది. మనీలాండరింగ్ నిబంధనల ఉల్లంఘన కేసులో ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ రూ.5.49 కోట్ల జరిమానా విధించింది. ఆన్లైన్ జూదంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాల విషయంలో పేటీఎం పేమెంట్స్ బ్యాంకు ద్వారా నిర్వహించే అకౌంట్లకు సంబంధించి నిర్దిష్ట సమాచారాన్ని ఎఫ్ఐయూ అందుకుంది. ఈ సమాచారం ఆధారంగా రివ్యూ చేసిన అనంతరం పేటీఎంపై భారీగా జరిమానా విధించింది. ఆ సొమ్మును ఆయా సంస్థలు పేటీఎం పేమెంట్స్ బ్యాంకు నిర్వహించే అకౌంట్ల నుంచి పంపుతున్నారని కేంద్ర మంత్రిత్వ శాఖ ఆరోపించింది.

**మార్చి 15 వరకు గడువు పొడిగింపు :** మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనలు ఉల్లంఘించినట్టుగా గుర్తించిన ఎఫ్ఐయూ పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై రూ.5.49 కోట్ల పెనాల్టీ విధించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. గత ఫిబ్రవరి 15నే ఎఫ్ఐయూ ఈ ఉత్తర్వులను వెలువరించింది. ఆ తర్వాత ఫిబ్రవరి 29 నుంచి కొత్త డిపాజిట్లను స్వీకరించకుండా ఉండేందుకు ఆర్బీఐ జనవరి 31న పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై నిషేధం విధించింది. అనంతరం ఆర్బీఐ ఈ పరిమితిని మార్చి 15 వరకు పొడిగించింది. అదే క్రమంలో ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై భారీ జరిమానా విధించింది. ఆర్బీఐ ఆదేశాలకు అనుగుణంగా పేటీఎం నోడల్ అకౌంట్లను యాక్సిస్ బ్యాంక్కి మార్చేసింది. క్యూఆర్ కోడ్లు, కార్డ్ మెషీన్లు, సౌండ్బాక్స్ వంటి సర్వీసులు సక్రమంగా పనిచేసేలా చేయాలని ఆర్బీఐపై కోరింది. కానీ, ఆర్బీఐ ఈ విషయంలో కొంత వెసులుబాటును కల్పించింది. గడువు తేదీ తర్వాత కస్టమర్ అకౌంట్లు, ప్రీపెయిడ్ టూల్స్, వ్యాలెట్లు, ఫాస్ట్యాగ్లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్లలో డిపాజిట్ లేదా క్రెడిట్ లావాదేవీలు, టాప్-అప్ల అనుమతించమని ఆర్బీఐ స్పష్టంచేసింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ అకౌంట్లను వాడే వినియోగదారులు తమ వ్యాలెట్ల నుంచి నగదును విత్డ్రా చేసుకోవచ్చు. మార్చి 15 తర్వాత కొత్తగా నగదును క్రెడిట్ చేయలేరు. పేటీఎం ఫాస్ట్యాగ్లను మార్చి 15 తర్వాత రీఛార్జ్ చేయలేరని ఆర్బీఐ పేర్కొంది.

## వడ్డీరేట్ల పెంపుతో టర్మ్ డిపాజిట్ల వైపు మొగ్గు

బ్యాంకుల్లో వడ్డీ రేట్లు పెరిగిన నేపథ్యంలో ఖాతాదారులు టర్మ్ సేవింగ్స్ ప్లాన్ల వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం బ్యాంకు డిపాజిట్లలో వీటి వాటా 2023 మార్చిలో ఉన్న 57.2 శాతం నుంచి 2023 డిసెంబర్ నాటికి 60.3 శాతానికి పెరిగిందని ఆర్బీఐ తాజా వివరాలు వెల్లడిస్తున్నాయి. 2023 ఏప్రిల్- డిసెంబర్ మధ్య పెరిగిన డిపాజిట్లలో టర్మ్ డిపాజిట్ల ( వాటానే 97.6 శాతంగా ఉంది. అదే సమయంలో కరెంట్ ఖాతా, సేవింగ్స్ ఖాతాల ( డిపాజిట్లు మాత్రం తగ్గాయి. ఏడు శాతం కంటే ఎక్కువ వడ్డీ రేటు కలిగిన టర్మ్ డిపాజిట్ల వాటా 2023 డిసెంబరులో మొత్తం టర్మ్ డిపాజిట్లలో 61.4 శాతానికి చేరింది. మార్చిలో ఇది 33.7 శాతంగా ఉంది. దాదావు ఏడాది కాలంగా ఆర్బీఐ రెపోరేటును 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగిస్తోంది. చివరిసారి 2023 ఫిబ్రవరిలో 6.25 శాతం నుంచి 6.5 శాతానికి పెంచింది. 2022 నుంచి పలు దఫాల్లో దాదావు 250 బేసిస్ పాయింట్లు పెంచిన విషయం తెలిసిందే. 2023 అక్టోబరు - డిసెంబరు మధ్య పెరిగిన టర్మ్ డిపాజిట్లలో మూడోవంతు రూ.లక్ష నుంచి రూ.1 కోటి మధ్య ఉన్నవేనని ఆర్బీఐ వెల్లడించింది. అంతక్రితం త్రైమాసికంలో ఈ వాటా 46.5 శాతంగా ఉంది. డిపాజిట్లలో మహిళా ఖాతాదారుల వాటా 2023 సెప్టెంబరులో 20.2 శాతంగా ఉండగా.. అది డిసెంబరు నాటికి 20.6 శాతానికి చేరింది. మరోవైపు డిసెంబరు డిపాజిట్లలో సీనియర్ సిటిజెన్స్ వాటా 20.1 శాతంగా ఉంది.

### ఎల్వీపీ-ఈఐ వ్యవస్థాపకులు డాక్టర్ రావుకి

## వరల్డ్ ఐకాన్ 21 పురస్కారం



విజయవాడ:- ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ .రావు కి వరల్డ్ ఐకాన్ 21 అవార్డు లభించింది. ఈ మేరకు విజయవాడ ఎల్విపిఈఐ నందు జరిగిన అభినందన సభలో ఆ ఆసుపత్రి వైద్యులు వివరాలు వెల్లడించారు.

ఇటీవల ఇండోనేషియా బాలి నగరంలో నిర్వహించిన 39వ ఆసియా ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తమాలజీ (ఏపీ ఏవో) సదస్సు నందు ఈ అవార్డును డాక్టర్ రావుకి అందజేసినట్టు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా నున్న అత్యంత ప్రతిభా వంతులైనన 23 మంది నేత్ర వైద్య నిపుణులను వరల్డ్ ఐకాన్ 21 అవార్డుతో సత్కరించారన్నారు. ఈ పురస్కారాల ఎంపిక ప్రక్రియలో డాక్టర్ ఎన్.రావు 10వ స్థానంలో నిలిచారన్నారు. 21వ శతాబ్దంలో నేత్ర సంరక్షణ రంగంలో కనపరచిన అసాధారణమైన ఉత్తమ కృషి కి ఫలితంగా ఆయన కి ఈ పురస్కారం లభించింది అన్నారు. కాగా ఈ పురస్కారంనకు ఎంపికైన మొదటి ఏకైక భారతీయుడు గా డాక్టర్ ఎన్ .రావు నిలుస్తారన్నారు. ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్.రావు నేత్ర రంగంలో కళ్ళ సంరక్షణకు సంబంధించి చేసిన విశేష కృషికి ఆప్తమాలజి హాల్ ఆఫ్ ఫేమ్ నందు ప్రవేశించటం తో పాటు ప్రపంచ వ్యాప్తంగా పలు సంస్థల నుండి అనేక గౌరవ పురస్కారాలను సైతం ఇంతకూ పూర్వం అందుకున్నారన్నారు. డాక్టర్ రావు ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్ నెస్ (ఐ ఏ పి బి) సంస్థ మాజీ చైర్మన్ గా, అకాడమియా ఆప్తమాలజికల్ ఇంటర్నేషనల్స్ (ఏవో ఐ) సంస్థకు మాజీ అధ్యక్షులుగా సేవలందించారని చెప్పారు.



### పర్యావరణ అనుకూల వాణిజ్య వాహనాలను

## టాటా స్టీలుకు ఫ్లాగ్-ఆఫ్ చేసిన టాటా మోటార్స్



జంషెడ్పూర్ : భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, టాటా స్టీల్కు తన తదుపరి తరం, గ్రీన్-ఇంధనంతో నడిచే వాణిజ్య వాహనాలను ఈరోజు ఫ్లాగ్ చేసింది. ఫ్లీట్లో లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ మరియు బ్యాటరీ విద్యుత్ సాంకేతికతలతో నడిచే ప్రైమా ట్రాక్టర్లు, టిప్పర్లు మరియు అల్ట్రా ఈవీ బస్సు ఉన్నాయి. జంషెడ్పూర్లో టాటా గ్రూప్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ వాహనాలను టాటా సన్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ వేడుకకు టాటా స్టీల్ సిఇఒ మేనేజింగ్ డైరెక్టర్ టి వి నరేంద్రన్ మరియు టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్, వారి నాయకత్వ బృందాల సీనియర్ సభ్యులు హాజరయ్యారు.

టాటా మోటార్స్తో దీర్ఘకాల భాగస్వామ్యం గురించి , టాటా స్టీల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్రన్ మాట్లాడుతూ: టాటా మోటార్స్తో మా దీర్ఘకాల భాగస్వామ్యంలో ఈ డెలివరీ మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మా సంబంధిత పరిశ్రమలలో నాయకులుగా, టాటా స్టీల్ మరియు టాటా మోటార్స్ స్థిరత్వం మరియు ఆవిష్కరణల కోసం ఉమ్మడి దృష్టిని పంచుకుంటాయి. మా సామూహిక నైపుణ్యం మరియు వనరులను ఉపయోగించడం ద్వారా, మేము మా పరిశ్రమలను విప్లవాత్మకంగా మార్చడమే కాకుండా పర్యావరణ బాధ్యతలో కూడా ముందుంటాము. కలిసి, సానుకూల మార్పును తీసుకురావడానికి మరియు పర్యావరణ అనుకూల పరిష్కారాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము, ఇవి మా వ్యాపారాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా పచ్చని రేపటికి దోహదం చేస్తాయి.అన్నారు.

భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న వాహనాలను ఫ్లాగ్-ఆఫ్ చేయడం గురించి టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్టర్ గిరీష్ వాఘ్ మాట్లాడుతూ, టాటా మోటార్స్ భారతదేశంలో స్థిరమైన, సురక్షితమైన మరియు స్మార్ట్ మొబిలిటీ యొక్క గ్లోబల్ మెగాట్రెండ్ను నడుపుతోంది. మా గ్రీన్ ఫ్లీట్ ఆఫ్ కమర్షియల్ వెహికల్స్ టాటా స్టీల్ తన సప్లై చైన్ కార్బన్ న్యూట్రల్గా మార్చడానికి చేస్తున్న ప్రయత్నాలను వేగవంతం చేస్తుంది. కార్యాచరణ, పనితీరు, కనెక్టివిటీ మరియు భద్రతను మెరుగుపరచడానికి సమగ్ర పరిష్కారాలను రూపొందించడానికి మేము వారితో మరియు వారి రవాణా భాగస్వాములతో కలిసి పనిచేశాము. ఈ వాహనాల యొక్క ప్రతి అంశం విభిన్న విధి చక్రాలు మరియు ప్రత్యేక అప్లికేషన్లను అందించడానికి ఉద్దేశపూర్వకంగా పెంచబడింది. కార్బన్ పాదముద్రను తగ్గించడం మరియు 2045 నాటికి నికర-సున్నా ఉద్గారాలను సాధించడం వంటి మా సంబంధిత అన్వేషణలలో మా చారిత్రక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము. అని వివరించారు.

## ఎన్ఎస్ఈ నమోదిత పెట్టుబడి ఖాతాల సంఖ్య 16.9 కోట్ల పైమాటే



నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాలో వినూత్నమైన నమోదిత ఎట్టుబడిదారులు 9 కోట్లు (90 మిలియన్లు) దాటారు. ఎక్స్ఛేంజ్లో నమోదైన మొత్తం క్లయింట్ కోడ్ల సంఖ్య 16.9 కోట్లు (169 మిలియన్లు) ను అధిగమించింది. ఎన్ఎస్ఈ లో ప్రత్యేక పెట్టుబడిదారుల రిజిస్ట్రేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన ధోరణిని చూశాయి. 6 నుండి 7 కోట్ల (60 నుండి 70 మిలియన్లు) ప్రత్యేక పెట్టుబడిదారులు పెరగడానికి తొమ్మిది నెలల సమయం పట్టగా, ఎనిమిది నెలల్లో కోటి (10 మిలియన్లు) పెట్టుబడిదారులు వచ్చారు మరియు 8 నుండి 9 కోట్ల (80 నుండి 90 మిలియన్లు) కు కేవలం ఐదు నెలలు మాత్రమే తీసుకున్నారు. ఈ కాలంలో, రోజువారీ కొత్త ప్రత్యేక రిజిస్ట్రేషన్లు అక్టోబర్ 2023లో దాదావు 47,000 నుండి ఈ సంవత్సరం జనవరిలో 78,000 మధ్య నమోదయ్యాయి. ఇన్వెస్టర్ బేస్ గత ఐదేళ్లలో 3 కంటే ఎక్కువ పెరిగింది, డిజిటలైజేషన్లో వేగవంతమైన వృద్ధి, పెరుగుతున్న పెట్టుబడిదారుల అవగాహన, ఆర్థిక చేరిక మరియు బలమైన మార్కెట్ పనితీరు కారణంగా ఇది సులభతరం చేయబడింది. 24 ప్రారంభం నుండి ఫిబ్రవరి 29, 2024 వరకు, నిఫ్టీ 50 27% రాబడిని అందించగా, అదే కాలంలో 38% రాబడిని నిఫ్టీ 500 అందించింది. ఫిబ్రవరి 2024తో ముగిసే గత ఐదేళ్ల కాలంలో వార్షిక రాబడి నిఫ్టీ 50 మరియు నిఫ్టీ 500కి వరుసగా 15.3% మరియు 17.5%గా ఉంది. అక్టోబర్ 2023 నుండి మార్కెట్లోకి ప్రవేశించిన కొత్త పెట్టుబడిదారులలో, దాదావు 42% మంది ఉత్తర భారతదేశం నుండి వచ్చారు, ఆ తర్వాత పశ్చిమ భారతదేశం (28%), దక్షిణ భారతదేశం (17%) మరియు తూర్పు భారతదేశం (13%) ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ మరియు మహారాష్ట్ర ఈ కాలంలో అత్యధిక సంఖ్యలో కొత్త పెట్టుబడిదారులను అందించాయి, ప్రస్తుతం, అత్యధిక సంఖ్యలో యూనిక్ రిజిస్టర్డ్ ఇన్వెస్టర్లు మహారాష్ట్ర నుండి 1.6 కోట్ల (16 మిలియన్లు) ఉన్నారు, 97 లక్షల (9.7 మిలియన్లు) పెట్టుబడిదారులతో ఉత్తరప్రదేశ్ మరియు 81 లక్షల (8.1 మిలియన్లు)తో గుజరాత్ ఉన్నాయి.

ఎన్ఎస్ఇ చీఫ్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ కృష్ణన్ మాట్లాడుతూ : ఐదు నెలల కాలంలోనే తాజాగా 1 కోటి మంది కొత్త ఇన్వెస్టర్లు ఎక్స్ఛేంజ్లో చేరడం ప్రోత్సాహకరంగా ఉంది. ఈక్విటీలు, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ , ఆర్ఈఐటిలు, ఇన్విట్లు, ప్రభుత్వ బాండ్లు, కార్పొరేట్ బాండ్లు మొదలైన కొన్ని కీలకమైన డ్రైవర్లకు ఆపాదించవచ్చు అని అన్నారు.

## హీరో విడా వి1 ప్లస్ స్కూటర్ లాంచ్..

### తక్కువ ధరలో అద్భుతమైన ఫీచర్లు



ప్రస్తుత కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. పెట్రోల్, డీజిల్ ధరలు అధికమవడంతో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ భారీ స్థాయిలో ఉంది. అంతేకాకుండా కేవలం తక్కువ ఖర్చుతో 100కి పైగా మైలేజీతో వాహన ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. సేఫ్టీ పరంగా కూడా ఈ వాహనాలు చాలా బాగుండటంతో వినియోగదారులు ఎగబడి కొనేస్తున్నారు. అయితే ఈ ఎలక్ట్రిక్ వాహనాల్లో ప్రముఖ టూవీలర్ సంస్థ హీరో మోటోకార్ప్ విడా అత్యంత ప్రజాదరణ పొందింది. అద్భుతమైన ఫీచర్లతో వాహనప్రియులను బాగా ఆకట్టుకుంటోంది. ఇప్పటికే ఈ కంపెనీ నుంచి వచ్చిన చాలా మోడళ్లకి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. కాగా తాజాగా హీరో మోటోకార్ప్ తక్కువ ధరతో మరో మోడల్ను పరిచయం చేసింది. విడా వి1 ప్లస్ స్కూటర్ని మళ్లీ రీలాంచ్ చేసింది. ఈ స్కూటర్ ధరను కూడా వెల్లడించింది. ప్రస్తుతం అందుకు సంబంధించిన ధర, ఫీచర్లు గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.. హీరో మోటోకార్ప్ విడా వి1 ప్లస్ స్కూటర్ని తక్కువ ధరతో మళ్లీ లాంచ్ చేసింది. ఈ స్కూటర్ ఇప్పుడు రూ.1.15 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరలో అందుబాటులో ఉంది. ఈ టాప్ మోడల్ వి1 ప్రో కంటే రూ.30,000 తక్కువ. అయితే, ఫేమ్ 2 సబ్సిడీ, రాష్ట్ర ఈవీ సబ్సిడీ, డీలర్ డిస్కౌంట్లను ఫ్యాక్టరింగ్ చేసిన తర్వాత.. దీని ధర రూ.1 లక్ష కంటే తక్కువకు తగ్గే అవకాశం ఉంది. ఈ స్కూటర్ని ఢిల్లీలో కేవలం రూ.97,800కే కొనుగోలు చేయవచ్చు. ఏథర్ 450, ఓలా ఎస్2 ఎయిర్, బజాజ్ చేతక్, టీవీఎస్ ఐక్యూబ్, సింపుల్ డాట్ వన్ వంటి స్కూటర్లకు వ్యతిరేకంగా ఇది మంచి ఎంపిక అనే చెప్పొచ్చు. విడా వి1 ప్లస్, వి1 ప్రో రెండూ ఒకే 3.9 కిలోవాట్స్ ఎలక్ట్రిక్ మోటారును కలిగి ఉన్నాయి. ఇది 6 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. కానీ, ఈ రెండు స్కూటర్ల బ్యాటరీలు భిన్నంగా ఉంటాయి. వి1 ప్రో 3.94 కిలోవాట్స్ బ్యాటరీని కలిగి ఉంది. ఇది 110 కి.మీ మైలేజీని అందిస్తుంది. అయితే వి1 ప్లస్ 3.44 కిలోవాట్స్ బ్యాటరీని కలిగి ఉంది. ఇది 100 కి.మీ మైలేజీని అందిస్తుంది. కాగా ఈ రెండు స్కూటర్లు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. కానీ 0 నుండి 40 వరకు వేగవంతం కావడానికి వి1 ప్లస్ 3.4 సెకన్లు తీసుకుంటుంది. అలాగే వి1 ప్రోకి 3.2 సెకన్లు పడుతుంది. అలాగే ఈ రెండు స్కూటర్లు.. వి1 ప్లస్, వి1 ప్రో రెండూ ఒకే విధమైన లక్షణాలను కలిగి ఉన్నాయి. వీటిలో పూర్తిగా డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, ఆ్ల లైటింగ్, మల్టిపుల్ రైడింగ్ మోడ్లు, స్మార్ట్ఫోన్ కనెక్టివిటీ వంటి ఫీచర్లు ఉన్నాయి. అంతేకాకుండా ఈ స్కూటర్లలో వెహికల్ డయాగ్నోస్టిక్స్, లైవ్ ట్రాకింగ్, జియో ఫెన్సింగ్ వంటి కనెక్ట్ చేయబడిన ఫీచర్లు కూడా ఉన్నాయి. రెండు స్కూటర్లను టూ-సీటర్ స్కూటర్లుగా ఉపయోగించడమే కాకుండా.. మీరు వాటిని సింగిల్ సీట్ మోడల్లుగా కూడా ఉపయోగించవచ్చు.

### ఫిబ్రవరి 2024లో 4532 యూనిట్ల విక్రయించిన

## ఎంజి మోటార్ ఇండియా

ఎంజి మోటార్ ఇండియా ఈరోజు ఫిబ్రవరి 2024కి మొత్తం 4532 యూనిట్ల రిటైల్ విక్రయాల సంఖ్యను ప్రకటించింది. కంపెనీ మునుపటి నెల జనవరి 2024 కంటే 18% వృద్ధిని నమోదు చేసింది, ఆ నెలలో 3,825 యూనిట్లు విక్రయించబడ్డాయి. ఎలక్ట్రిక్ వాహనాలు ( కార్మేకర్ యొక్క మొత్తం వాహన విక్రయాలలో గణనీయమైన వాటాను అందజేస్తూనే ఉన్నాయి, ఫిబ్రవరి 2024లో విక్రయించబడిన మొత్తం యూనిట్లలో సుమారుగా 33 శాతం వాటా ఉంది. గ్లోబల్ షిప్పింగ్లో అంతరాయం, వివిధ అంతర్జాతీయ సంఘటనల పర్యవసానంగా. సంభావ్య లాజిస్టిక్స్ సమస్యలపై పని చేయడానికి కంపెనీ సన్నద్ధమవుతోంది.

## రూ.63 వేలు దాటిన పసిడి



యూఎస్లో వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆశలు పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి రేటు భారీగా బలపడింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,074 డాలర్ల వద్ద ఉంది. , మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 310 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 330 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 250 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు ఛ 300 ఎగబాకింది.

రూ.63 వేలు దాటిన పసిడి

యూఎస్లో వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆశలు పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి రేటు భారీగా బలపడింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,074 డాలర్ల వద్ద ఉంది. , మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 310 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 330 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 250 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు ఛ 300 ఎగబాకింది.

**తెలంగాణలో బంగారం, వెండి ధరలు :** హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఛ 57,900 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ఛ 63,160 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ఛ 47,370 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ఛ 76,200 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

**ఆంధ్రప్రదేశ్లో బంగారం, వెండి ధరలు**

విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ఛ 57,900 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ఛ 63,160 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ఛ 47,370 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర ఛ 76,200 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది

## నిధులున్నా జీతాలు ఇవ్వలేకపోతున్నాం

### బైజూస్ ఉద్యోగులకు రవీంద్రన్ లేఖ




న్యూఢిల్లీ, : నిధులున్నప్పటికీ, ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి బైజూస్లో ఏర్పడింది. లీగల్ వివాదం కారణంగా రైట్స్ ఇష్యూ ద్వారా ఇటీవల సమీకరించిన డబ్బును తీసుకోలేకపోతున్నామని ఉద్యోగులకు బైజూస్ వ్యవస్థాపక ుడు బైజూ రవీంద్రన్ లేఖ రాశారు.

బైజూస్ బ్రాండ్నేమ్తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మాతృసంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ను పలు ఈడీ, కార్పొరేట్ వ్యవహారాల శాఖ స్క్రూటినీ చేస్తుండగా, రవీంద్రన్ను నాయ కత్వం నుంచి తప్పించాలంటూ ఇటీవల కంపెనీ అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఆర్థిక ఇబ్బందుల్లోపడ్డప్పటికీ బైజూస్ రూ.1,600 కోట్ల రైట్స్ ఇష్యూను విజయవంతంగా పూర్తిచేసింది. కానీ యూఎస్లోని హెడ్జ్ ఫండ్ నిధుల్ని బైజూస్ దారిమళ్లించిందని, ఈ రైట్స్ ఇష్యూ చట్టవిరుద్ధమని, దానిపై స్టే ఇవ్వాలని కొంతమంది ఇన్వెస్టర్లు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ నిధుల్ని ప్రత్యేక ఎస్క్రో ఖాతాలో ఉంచాలని, విత్డ్రా చేయరాదని ఎన్సీఎల్టీ బెంగళూరు బెంచ్ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

## ఈ పోస్టాఫీస్ పథకాలకు డిమాండ్ ఎక్కువ

### ఎందులో ఎక్కువ లాభం ఉందో చూడండి..



పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్స్. చిట్టీలు కట్టో, మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టో.. అవి వస్తాయో రావో తెలియక టెన్షన్ పడుతూ ఉండే కంటే.. మీకొచ్చే సంపాదనలో నెలకు కాస్తంత పోస్టాఫీస్ స్కీమ్ లో పెడితే.. వార్షిక ప్రాతిపదికన వడ్డీతో పాటు.. మీకు కావలసినపుడు అసలు మొత్తాన్నీ తీసుకోవచ్చు. వీటికి కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఉంటుంది కాబట్టి ఇవి సేఫ్ అండ్ సెక్యూర్ గా ఉంటాయి. కొన్ని స్కీమ్ లకు త్రైమాసికాల వారిగా, మరికొన్నింటికి 6 నెలలకు, ఇంకొన్నింటికి వార్షిక ప్రాతిపదికన వడ్డీ వస్తుంది. పోస్టాఫీస్ స్కీమ్స్ లలో అన్ని వర్గాల వారికోసం స్కీమ్ లు అందుబాటులో ఉంటాయి. సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక స్కీమ్ లు సహా.. మహిళల కోసం మహిళా సమ్మాన్, ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన, ఉద్యోగులకై పీపీఎఫ్ సహా పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్లు, టైమ్ డిపాజిట్లు.. ఇలా చాలా పథకాలే ఉన్నాయి. వాటిలో కొన్ని పథకాలు, వాటిలో వచ్చే వడ్డీల గురించి తెలుసుకుందాం. పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ : ఈ అకౌంట్ లో నెలకు కనీసం రూ.500 చొప్పున డిపాజిట్ చేసుకోవచ్చు. వార్షిక ప్రాతిపదికన ప్రస్తుతం 4 శాతం వడ్డీ లభిస్తుంది. పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ అకౌంట్ : పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ అకౌంట్లలో వేర్వేరు టెన్యూర్లుంటాయి. ఒక ఏడాది టెన్యూర్ డిపాజిట్లపై 6.9 శాతం, రెండేళ్లకు 7 శాతం, మూడేళ్ల టెన్యూర్ కు 7.1 శాతం వడ్డీ, ఐదేళ్ల టైమ్ డిపాజిట్ పై 7.50 శాతం వడ్డీ అందిస్తోంది ఈ స్కీమ్. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ : పోస్టాఫీస్ పథకాలలో అత్యధిక వడ్డీని అందించే స్కీమ్ లలో ఇది ఒకటి. రూ.1000 నుంచి గరిష్టంగా రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న వడ్డీరేటు ప్రకారం.. జనవరి మార్చి వరకూ అత్యధికంగా 8.20 శాతం వడ్డీ అందిస్తోంది.

సూర్య
హైదరాబాద్
సోమవారం
4 మార్చి 2024



## వన్యప్రాణ మనుగడ, రక్షణపై చర్యలు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న పర్యావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని, వన్యప్రాణుల మనుగడ, రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తూ ప్రతి యేటా మార్చి 3 న ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం జరుపుకుంటున్నామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం (మార్చి3) సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాంకేతిక అభివృద్ధి, కొత్త ఆవిష్కరణలను వన్యప్రాణుల రక్షణ కోసం వాడాలనే సంకల్పంతో ఈ యేడు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని (వరల్డ్ వైల్డ్ లైఫ్ డే) జరుపుకుంటున్నామని చెప్పారు. జీవ వైవిధ్యం, అన్ని ప్రాణుల మనుగడే సమతుల్యమైన ప్రకృతికి జీవనాధారం. అభివృద్ధి పేరిట అడవులు, ఇతర జంతుజాలం పట్ల మనుషుల వైఖరిలో విపరీతమైన మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వన్యప్రాణుల మనుగడపై తీవ్ర ఒత్తిడి చోటు చేసుకుంటుందని తెలిపారు. మనతో పాటు రానున్న తరాలకు కూడా నివాసయోగ్యమైన పరిసరాలు కావాలంటే అన్ని జీవరాసుల మనుగడ, సహజీవన సూత్రాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే మనుషుల నిర్లక్ష్యంతో జరుగుతున్న అటవీ అగ్నిప్రమాదాలను నివారించాలి. అటవీ మార్గాల్లో ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహరించాలి. ఎండాకాలం జంతువులు, పక్షుల నీటి వసతికి వీలైనంతగా అందరూ సహకరించాలన్నారు. అటవీ నేరాల అదుపుకు, వన్యప్రాణుల వేట, స్మగ్లింగ్ నివారణకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# 10 రోజులు.. 12 రాష్ట్రాలు



- మోడీ సుడిగాలి పర్యటనలు
- లోక్సభ ఎన్నికల నగరా మోగడానికి ముందే దేశాన్ని చుట్టేసే వ్యూహం
- పలు ప్రాంతాలలో 29 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- నేడు తెలంగాణకు రానున్న ప్రధాని మోడీ

ఢిల్లీ: లోక్సభ ఎన్నికల షెడ్యూల్ రావడానికి ముందే పలు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ సుడిగాలి పర్యటనలకు షెడ్యూల్ ఖరారైంది. వచ్చే పది రోజుల్లో తెలంగాణతో పాటు మొత్తం 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 29 అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఏప్రిల్-మే నెలలో సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో అభివృద్ధి, సంక్షేమ అజెండాపై దృష్టిసారించిన ప్రధాని.. దేశంలోని పలు రాష్ట్రాల్లో రూ.లక్షల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, బిహార్, జమ్మూకశ్మీర్, అస్సాం, అరుణాచల్ప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఢిల్లీల్లో ప్రధాని పర్యటించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

మార్చి 4న సోమవారం తెలంగాణలోని ఆదిలాబాద్లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని.. ఆ తర్వాత తమిళనాడులోని కల్పకమ్లో భారతీయ నభికియా విద్యుత్ నిగం లిమిటెడ్ను సందర్శించనున్నారు. ఆదిలాబాద్, చెన్నైలలో బహిరంగ సభల్లో మాట్లాడతారని అధికారులు తెలిపారు. మళ్లీ మార్చి 5న ప్రధాని మోదీ తెలంగాణలోని సంగారెడ్డిలో పలు ప్రాజెక్టులను ప్రారంభించి సభలో ప్రసంగిస్తారు. అనంతరం అక్కడి నుంచి ఒడిశాకు వెళ్తారు. అక్కడ చండీఖోలేలో బహిరంగ సభలో ప్రసంగించి మార్చి 6న కోల్కతాలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. బరాసత్లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం అక్కడి నుంచి బిహార్కు వెళ్లి బెట్టియాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని అధికారులు తెలిపారు. మార్చి 7న జమ్మూకశ్మీర్లో పర్యటించి సాయంత్రం తిరిగి ఢిల్లీకి చేరుకొని ఓ మీడియా ఈవెంట్లో పాల్గొననున్నారు.

మార్చి 8న ఢిల్లీలో తొలిసారి జరిగే నేషనల్ క్రియేటర్స్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొని అదే రోజు సాయంత్రం అస్సాం వెళ్తారు. అస్సాంలోని జోర్హాట్లో లెజెండరీ అహోం ఆర్మీ కమాండర్ లచిత్ బోర్ఫుకాన్ విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత, జోర్హాట్లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. అరుణాచల్ ప్రదేశ్లోని వెస్ట్ కమెంగ్లో సెలా టన్నెల్ను ప్రారంభించిన తర్వాత ఇటానగర్లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత పశ్చిమబెంగాల్లోని సిలిగురిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు.

మార్చి 10న ఉత్తర్ప్రదేశ్లో పర్యటించనున్న ప్రధాని మోదీ.. అజంగఢ్లో పలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారని అధికారులు తెలిపారు. ఆ మరుసటి రోజు ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ద్వారకా ఎక్స్ప్రెస్వేలోని హరియాణా సెక్షన్ను ప్రధాని ప్రారంభిస్తారు. అదేరోజు సాయంత్రం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) కార్యక్రమంలో పాల్గొంటారు. మార్చి 12న గుజరాత్లోని సబర్మతి, రాజస్థాన్లోని పోఖ్రాన్లలో పలు కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారు. మార్చి 13న గుజరాత్, అస్సాంలో మూడు ముఖ్యమైన సెమీకండక్టర్ల ప్రాజెక్టులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేస్తారు.

### మరోమారు పాక్ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్

## నేడు ప్రమాణస్వీకారం..

ఏకాభిప్రాయ అభ్యర్థిగా బరిలోకి దిగిన షెహబాజ్కు 201 ఓట్లు



పెషావర్... పాకిస్థాన్ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ ఎన్నికయ్యారు. 336 మంది సభ్యులున్న సభలో పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్), పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) ఏకాభిప్రాయ అభ్యర్థిగా బరిలోకి దిగిన షెహబాజ్ కు 201 ఓట్లు వచ్చాయి. జైలు శిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ఖాన్కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ)కి చెందిన ఒమర్ అయూబ్ ఖాన్ 92 ఓట్లు సాధించారు. కొత్త పార్లమెంటు సమావేశాలు పీటీఐ-మద్దతుగల శాసనసభ్యుల గందరగోళం, నినాదాల మధ్య సమావేశమయ్యాయి. షెహబాజ్ సోమవారం రాష్ట్రపతి భవనమైన ఐవాన్-ఎ-సదర్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. షెహబాజ్ అంతకుముందు ఏప్రిల్ 2022 నుండి ఆగస్టు 2023 వరకు సంకీర్ణ ప్రభుత్వానికి ప్రధానమంత్రిగా పనిచేశారు, సాధారణ ఎన్నికలను నిర్వహించడానికి పార్లమెంటు రద్దు చేశారు. గత నెల జరిగిన ఎన్నికల్లో పిఎంఎల్-ఎన్ పార్టీకి 75 సీట్లు రాగా, పీపీపీ పార్టీకి 54 సీట్లు వచ్చాయి. ఎంక్యూఎం-పి పార్టీ 17 సీట్లు గెల్చుకుంది. ఇమ్రాన్ ఖాన్ పార్టీ మద్దతుతో మొత్తం 101 మంది ఇండిపెండెంట్లు గెలిచారు. జెయుఐ పార్టీ 4, పిఎంఎల్-క్యూ 3, ఐపిపి 2, బిఎన్పి రెండు సీట్లను గెల్చుకుంది. 265 సీట్లు ఉన్న పాకిస్థాన్లో ప్రభుత్వం ఏర్పాట్ చేయాలంటే 133 సీట్లు గెలవాలి. ఏ పార్టీకి కూడా సంపూర్ణ మద్దతు రాకపోవడంతో పీఎంఎల్-ఎన్, పీపీపీ పార్టీ మద్ధతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# బీసీలలకు ఎన్ని సీట్లు?

- తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు
- అధిక సీట్లు మావే అంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- రాష్ట్రంలో 56 శాతానికి పైగా బీసీల జనాభా
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో బీసీల రాగం అందుకున్న బీఆర్ఎస్
- జన గణనలో కుల గణనకు కాంగ్రెస్ ఓకే
- రాష్ట్రంలో బీసీ సీఎం హామీ పనిచేయకపోవడంతో డీలా పడ్డ బీజేపీ
- మోడీ మంత్రమే గట్టెక్కిస్తుందంటున్న కమలదళం
- బీఆర్ఎస్ను వీడుతున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్, బీజేపీ బాట
- రాబోయే ఎన్నికల్లో సత్తా చాటకుంటే పార్టీకి మరింత నష్టం
- రంగంలోకి దిగిన గులాబీ దళపతి..అత్యధిక సీట్లే లక్ష్యం







తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః త్వరలో లోక్సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తెలంగాణలో సత్తా చాటేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రంలో బీసీల జనాభా 56 శాతం. బీసీల మద్దతు ఏ పార్టీ వైపు మొగ్గు చూపితే ఆ పార్టీ గెలుపు నల్లేరు మీద నడకే. గత 3 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అతివిశ్వాసంతో బొక్కబోర్లా పడిన విషయం తెలిసిందే. ఇక 6 గ్యారెంటీల హామీల పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ ప్రజల మన్నన పొందాలని చూస్తోంది. జన గణనలో కుల గణన చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం బీసీలకు పెద్దపీట వేస్తామని స్పష్టం చేసింది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సీఎం పేరుతో బీజేపీ రంగంలోకి దిగినా ఆ పార్టీని బీసీలు నమ్మలేదు. బీజేపీలోని జాతీయ నాయకత్వం తెలంగాణలో బీసీల్లో బలమైన నేతను గుర్తించకోపోవడం కూడా ఆ పార్టీకి తగిన నష్టం వాటిల్లింది. ఎస్సీ వర్గీకరణకు ఓకే చెప్పిన కమలం పార్టీ జన గణనలో కుల గణన డిమాండ్ను పట్టించుకోకపోవడం ఆ పార్టీ కొంపముంచింది. గత 46 ఏళ్లుగా బీసీల డిమాండ్ల పై రాజీ లేని పోరాటం చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మద్దతు కోరితే ఆ పార్టీకి మేలు జరిగేది అనే ప్రచారం కూడా జరిగింది. కేంద్ర ఇంటలిజెన్స్ వర్గాలు సైతం తెలుగు రాష్ట్రాల్లో బీసీల్లో బలమైన నేతగా కృష్ణయ్యను గుర్తించి కేంద్రానికి వివరించినా..రాష్ట్ర నాయకత్వం నిర్లక్ష్యం చేయడం ఆ పార్టీకి బీసీల ఓటు బ్యాంకు దూరమయ్యింది. ఇక బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. ఓ వైపు ఇద్దరు ఎంపీల రాజీనామా, మరో ముగ్గురు ఎంపీలు పార్టీ వీడేందుకు సిద్ధం అని జోరుగా ప్రచారం.. ఇక లాభం లేదనుకొన్న గులాబీ దళపతి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స తర్వాత ఆదివారం కేసీఆర్ తెలంగాణ భవన్ వచ్చారు. వాస్తవానికి ఫిబ్రవరి 17వ తేదీన, కేసీఆర్ బర్త్ డే రోజున తెలంగాణ భవన్ రావాల్సి ఉంది. ఇతర కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. దీంతో మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ భవన్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గల బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. పార్టీ బలోపేతం, ఈ నెల 10వ తేదీన కరీంనగర్లో నిర్వహించే సభ గురించి మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటాలని, డీలా పడిపోవద్దని నేతల్లో మనోధైర్యం నింపారు కేసీఆర్. 2019 లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 9 స్థానాలను గెలుచుకుంది. వచ్చే ఎన్నికల్లో ఆ పరిస్థితి లేదని రాజకీయ పరిణామాల ద్వారా తెలుస్తోంది. పార్టీని సిట్టింగ్ ఎంపీలు వీడుతున్నారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, నాగర్ కర్నూలు ఎంపీ పి రాములు బీఆర్ఎస్ పార్టీకి ఝలక్ ఇచ్చారు. ఇద్దరు నేతలు భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ ఫస్ట్ లిస్ట్లో బీబీ పాటిల్కు టికెట్ దక్కింది. నాగర్ కర్నూలులో రాములుకు బదులు అతని కుమారుడు భరత్కు టికెట్ కేటాయించారు. మరో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు బీఆర్ఎస్ పార్టీ వీడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిసింది. బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారని.. రేపో, మాపో కమలం గూటికి చేరడం ఖాయం అని తెలుస్తోంది. కుమారుడి టికెట్ కోసం మాజీ మంత్రి ప్రయత్నించారని, మాజీ ఎమ్మెల్యేలు బీజేపీతో చర్చలు జరిపారని ప్రచారం జరుగుతోంది. ఇక ప్రస్తుతం ఎమ్మెల్సీ కవిత అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎందుకు పట్టించుకోలేదని అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్షాలు ఎదురు దాడికి దిగుతున్నాయి. కాగా.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందనే ఆరోపణలు కోకొల్లలు. అసెంబ్లీ, పార్లమెంటు సీట్లతో పాటు స్థానిక సంస్థల కోటా రిజర్వేషన్లలో బీసీలకు సరియైన సీట్లు కేటాయించక పోవడం తెలిసిందే. కేసీఆర్ ప్రభుత్వంలో జన గణనలో కుల గణన డిమాండ్ను పట్టించుకోక పోవడం కూడా బీసీలని తీవ్ర నిరాశకు గురిచేసింది. అలాగే బీసీ కార్పొరేషన్, 12 బీసీ కుల ఫెడరేషన్లకు నిధులు కేటాయించక పోవడం బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం 5లక్షల 77వేల మంది దరఖాస్తు చేసుకోగా వాటిని పూర్తిగా నిలిపివేయడం తెలిసిందే. బీసీల డిమండ్లపై ఆర్.కృష్ణయ్య కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దళిత బంధు పథకంతో పాటు బీసీ బంధు అమలు చేసి అర్హులైన బీసీలకు రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినా నాటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. బీసీ బంధును అమలు చేసిన బీఆర్ఎస్ సర్కార్ కేవలం రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ పథకంలోనూ సిట్టింగ్ ఎమ్మెల్యేలు తమ అనుచర గణానికే ఇప్పించారనే ప్రచారం కూడా జరిగింది. బీసీల ఓటు బ్యాంకును కొల్లగొట్టేందుకు అన్ని పార్టీలు చూస్తున్నాయి. అయినా..బీసీల మద్దతు ఏ పార్టీకి లాభం చేకూరుస్తుందో వేచి చూడాలి

### రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో

## డొనాల్డ్ ట్రంప్ జోరు..

- మరో మూడు రాష్ట్రాల్లో అపూర్వ విజయం
- దీంతో ట్రంప్ అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్లే
- సూపర్ ట్యూస్డేలో అధ్యక్ష అభ్యర్థిగా ఎన్నిక షురూ



వాషింగ్టన్: రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ( దూసుకెళ్తున్నారు. తాజాగా జరిగిన మిస్సోరి, మిచిగన్, ఐదహో ప్రైమరీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. దీంతో అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో ట్రంప్ ముందంజలో ఉన్నారు. దీంతో ట్రంప్ అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్లే. మంగళవారం జరిగే సూపర్ ట్యూస్డే లో డెమోక్రటిక్, రిపబ్లికన్ మద్దతుదారులు అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకోనున్నారు.

ఏంటీ సూపర్ ట్యూస్డే?

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీల తరవున పోటీపడే అభ్యర్థిని ఎన్నుకునేందుకు నిర్వహించే ఓటింగ్ ప్రక్రియ. ఈ రోజు అన్ని రాష్ట్రాల్లోని పార్టీల ప్రతినిధులు ఓటింగ్లో పాల్గొంటారు. రిపబ్లికన్ పార్టీకి మొత్తం 2,429 మంది ప్రతినిధులు ఉండగా.. అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడే వ్యక్తికి 1,215 మంది మద్దతు అవసరం. ఇక, డెమోక్రటిక్ పార్టీకి 3,979 మంది ఉన్నారు. వీరిలో 1,439 మంది మద్దతును అధ్యక్ష అభ్యర్థిత్వం పోటీ పడే వ్యక్తికి లభించాలి. ఇప్పటి వరకు జరిగిన ప్రాథమిక ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్నకు 244 మంది ప్రతినిధుల మద్దతు లభించగా.. మరో పోటీదారు నిక్కీ హేలీకి కేవలం 24 మంది మద్దతు తెలిపారు. మంగళవారం జరిగే ఓటింగ్లో ట్రంప్నకు 874 ఓట్లు అవసరం. మరోవైపు డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బైడెన్ దక్షిణ కరోలినాలో 95 శాతం, మిచిగన్లో 80 శాతం ఓట్లు గెలుపొందినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

### ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు

## పవర్ ఇంజనీర్స్ లేఖ

సదానందంను వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలో జరిగే పార్లమెంట్ ఎలక్షన్లలో పవర్ ఇంజనీర్స్ అభ్యర్థిని పరిశీలించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గేకు అల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ లెటర్ రాసింది.

ఈమేరకు దేశంలోని విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణపై, విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకించినందుకు కాంగ్రెస్ పార్టీకి అసోసియేషన్ ఆల్ ఇండియా చైర్మన్ శైలేంద్ర దూబే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో పవర్ ఇంజనీర్స్కు లోక్సభ అభ్యర్థిత్వం పరిశీలించాలని కోరారు. స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్గా సేవలందిస్తున్న పరికి సదానందంకు వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలని ఖర్గేను కోరారు. దేశవ్యాప్తంగా లక్ష మంది ఇంజనీర్లతో 50 ఏళ్ల క్రితం ఏఐపీఈఎఫ్ ఏర్పాటైందనీ, విద్యుత్ సంస్థలు అభివృద్ధికి, ఇంజనీర్లు, వినియోగదారుల సమస్యలను పరిరక్షించేందుకు కీలకంగా పనిచేస్తుందని గుర్తు చేశారు.

ఏఐపీఈఎఫ్ అంతర్భాగమైన తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ సదానందం గత 20 ఏళ్లుగా వివిధ హోదాల్లో, ఆరేళ్లు వరంగల్ లోక్ సభ పరిధిలో పనిచేశారనీ తెలిపారు. ఎస్సీల్లో బలమైన సామాజిక వర్గానికి చెందిన వక్తిగా అన్ని వర్గాల మద్దతు ఉందని పేర్కొన్నారు.

లోక్సభ పరిధి లో విద్యుత్ ఇంజినీర్లు, ఉద్యోగులు, పెన్షనర్లకు, సింగరేణి, ఆర్టీసీ, రెవిన్యూ డిపార్ట్మెంట్ల సపోర్ట్తో పాటు అన్ని వర్గాల మద్దతు ఉందని, సదానందంను అభ్యర్థిగా రంగంలోకి దిగితే విజయం సాధ్యమవుతుందని లేఖలో పేర్కొన్నారు.

# విద్యపై నిర్లక్ష్యం ఎందుకు..?

- మెస్ చార్జీలు..స్కాలర్షిప్పులు పెంచాలి
- నాసిరకమైన ఆహారంతో విద్యార్థుల అవస్థలు
- సీఎం రేవంత్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలి
- ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యపై ప్రభుత్వం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి వెంటనే పరిష్కరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పెరిగిన ధరల ప్రకారం రాష్టంలోని 8 లక్షల మంది కాలేజీ, గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని అలాగే 16 లక్షల కాలేజీ విధ్యార్ధుల స్కాలర్ షిప్ లు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన ధరల ప్రకారం మెస్ ఛార్జీలు/స్కాలర్ షిప్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు నేడు ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నా జరిపారు. భారీ యెత్తున విద్యార్థులు రావడంతో ఆ ప్రాంతమంత జనంతో కిక్కిరిసిపోయింది. పెరిగిన ధరల ప్రకారం మెస్ ఛార్జీలు పెంచాలని -ఉద్యోగులు జీతాలు పెంచుతారు.- మా స్కాలర్ షిప్ పెంచరా ? అంటూ నినాదాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ మా హాస్టళ్ళ పిల్లలను చూడండి మా బ్రతుకులు బాగు పరచండి అంటూ నినాదాలు ఇచ్చారు. వేలాది మందితో భారీ యుత్తున జరిగిన ధర్నాకు బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు అంజి, నీల వెంకటేష్, పగిళ్ళ సతీశ్, పి.సుధాకర్, నందా గోపాల్, మోడి రామ్ దేవ్, నిఖిల్, ఉదయ్ నేత తదితరులు నాయకత్వం వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ 6 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు స్కాలర్ షిప్ లు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు, నూనెలు, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు రెండు రెట్లు -మూడు రెట్లు పెరిగాయి. ఇలా పెరగడంతో హాస్టల్ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. ధరలు పెరగడంతో హాస్టల్ మెను పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు తగ్గించారు. మరల హాస్టల్ విద్యార్థుల కష్టాలు ప్రారంభమయ్యాయి. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం. సంబంధిత కమిషనర్లు ఒకనాడు కూడా హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల సాదక బాధకాలు తెలుసుకోవడం. లేదు. మనం పోరాడకపోతే మన హాస్టళ్ళ పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదన్నారు. హోటల్ లో ఒక పూట భోజనం 80 రూపాయలు ఉంది. కాని హాస్టల్ విద్యార్థులకు పూటకు 10 రూ. లకు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. భావి భారత పౌరులకు, కాబోయే డాక్టర్లకు, ఇంజినీర్లకు, శాస్త్రవేత్తలకు, మంత్రులకు, ముఖ్యమంత్రులకు పూటకు 10 రూ. ల నాసిరకం భోజనం పెడితే భావి భారత పౌరులు ఎలా అభివృద్ధి చెందుతారని ప్రశ్నించారు. ఎదిగే-చదివే వయస్సులో నాసిరకం ఆహారం పెడితే జ్ఞాన సమాజం ఎలా ఏర్పడుతుందని ప్రశ్నించారు. వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రతిపక్షాలు నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అమీర్పేటలో గృహజ్యోతి పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మీటర్ రీడింగ్ తీసి జీరో బిల్లులను మహిళలకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నామని వెల్లడించారు. ఒక్కో ఇంటికి రూ.వెయ్యి విలువైన కరెంటును ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. విపక్షాలు నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాలని, అనవసరమైన విమర్శలొద్దని సూచించారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్లతోపాటు మిగతా వాగ్దానాలు పూర్తిచేస్తామని చెప్పారు. అంతకుముందు ఆయన చింతల్ బస్తీలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి గత నెల 27న ప్రారంభించిన విషయం తెలిసిందే. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి నెలకు 200 యూనిట్లు వినియోగించే గృహ విద్యుత్ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ వర్తింపజేస్తున్నారు. జారీ చేసిన జీరో బిల్లులో వినియోగించిన కరెంటుకు ఎంత చార్జీ అయిందో పేర్కొంటున్నారు. ఆ తర్వాత గృహజ్యోతి సబ్సిడీ కింద ఆ మొత్తాన్ని మైనస్గా చూపిస్తూ నెట్ బిల్ అమౌంట్ జీరోగా చూపిస్తున్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని.. ఈ విషయంలో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు నల్గొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి నల్గొండ జిల్లాలో 4 లక్షలు 53 వేల మందికి గృహజ్యోతి లో భాగంగా మార్చి 1వ తేదీ నుంచి ఉచితంగా ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. పేద ప్రజలు ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మార్చి 11వ తేదీన ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. నల్గొండ జిల్లాలోని మామిళ్లగూడెంలో 50 ఎకరాల్లో రెండు వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టబోతున్నామని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పులు చేస్తే, ఆర్థికంగా ఇబ్బందులున్నా హామీలు నెరవేరు స్తున్నామని వివరించారు. రూ. 40 వేల కోట్ల బకాయిలు ఉన్నా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్స్ ఇస్తున్నామని అన్నారు. తాము గ్యాస్, గృహజ్యోతి పథకాలతో పేదవారికి రూ. 1000 మిగిల్చామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ పేద ప్రజల గురించి అలోచించలేదని చెప్పారు. ఐదేళ్లు ప్రతిపక్షంగా ఉండి ఈ ప్రభుత్వాన్ని చూసైనా వారు నేర్చుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు.



## ముఖ్యమంత్రిని కలిసిన వరంగల్ మేయర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :మంత్రి పొంగులేటి తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా బీఆరెస్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి కలుసుకున్నారు. అభినందనలు తెలియజేశారు .తాజా పరిణామాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## యువత చెడు మార్గంలో వెళ్లవద్దు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సికింద్రాబాద్ తిరుమలగిరి విలేజ్ గ్రౌండ్‌లో యూనిటీ స్పోర్ట్స్ అకాడమిక్ క్లబ్ నిర్వహిస్తున్న, ఫుట్ బాల్ టోర్నమెంట్ బహుమతి ప్రధాన ఉత్సవం లో ముఖ్యఅతిథిగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఫలక్నామ,హైదరాబాద్ గ్లోబ్ టీమ్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ను వీక్షించారు, అనంతరం మాట్లాడుతూ ఫుట్ బాల్ ఆట ఆడటం తో మానసిక గా శారీరకంగా దృఢంగా ఉండవచ్చని,యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. యూనిటీ స్పోర్ట్స్ క్లబ్ వారు ఘనంగా స్వాగతంపలికి మేమొంటో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఛైర్మన్ ఆరుల్ రాజ్ , కోశాధికారి రైమూడ్ హార్వుడ్, రాయడన్, రోజ్,అల్వాల్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ జీవకన్ ,కంటోన్మెంట్ మాజీ వైస్ ఛైర్మన్ జయప్రకాశ్ , కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ కుమార్ , మైఖేల్ పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- శీర్షిక, సమష్టి కృషితోనే పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- 2008 తర్వాత ఏపీలో ఒక్క పోలియో కేసు కూడా లేదు
- 53.36లక్షల మంది చిన్నారులకు పల్స్ పోలియో లక్ష్యంగా పెట్టుకున్నాం
- రాష్ట్రవ్యాప్తంగా 37,465 పోలియో కేంద్రాల ద్వారా కార్యక్రమం
- 74,930 బృందాలతో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు
- 1693 మొబైల్ టీంలను కూడా ఏర్పాటు చేశాం
- 67.73లక్షల డోసులను అందుబాటులో ఉంచాం
- గుంటూరులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో: సమష్టి కృషి వల్లనే నేడు మన దేశంలో పోలియో రహిత సమాజాన్ని స్థాపించుకోగలిగామని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబసంక్షేమం, వైద్యవిద్యా శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. జాతీయ పోలియో నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఆదివారం దేశ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రానికి సంబంధించి గుంటూరు శ్రీనివాసరావుతోటలోని యూపీహెచ్సీలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్యా శాఖ మంత్రి విడదల రజని హాజరై అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 15 ఏళ్ల చరిత్రలో మన రాష్ట్రంలో ఒక్క పల్స్ పోలియో కేసు కూడా నమోదుకాలేదని, ఇది మన రాష్ట్రం సాధించిన విజయం అని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎంతో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్లనే ఈ ఘనతను సాధించగలిగామని చెప్పారు.

2008 తర్వాత ఒక్క పోలియో కేసు కూడా మన రాష్ట్రంలో నమోదు కాలేదని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 53.36 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 37,465 పోలియో కేంద్రాల ద్వారా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

**5, 6 తేదీల్లో కూడా..**

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఈనెల 4, 5, 6 తేదీల్లో కూడా నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ మూడు రోజులూ వైద్య సిబ్బంది ఇంటింటికీ వచ్చి సర్వే చేస్తారని పేర్కొన్నారు. ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులు ఉంటే వారిని గుర్తించి పోలియో టీకాలు వేస్తారని వెల్లడించారు. ఇంటింటికీ వెళ్లి టీకాలు వేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 74,930 బృందాలను నియమించామని చెప్పారు. 1693 మొబైల్ టీమ్స్ ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ఎయిర్పోర్టులు, ముఖ్య కూడళ్లు, పర్యాటక ప్రాంతాల్లో పోలియో బూత్లు ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 67.76 లక్షల డోసుల టీకా అందుబాటులో ఉంచామన్నారు.

**పిల్లల ఆరోగ్యం ఎంతో ముఖ్యం**

రెండు చుక్కల మందు పిల్లల ఆరోగ్యానికి భద్రతను ఇస్తుందని, అయిదేళ్ల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అందరూ తప్పనిసరిగా వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మంత్రి విడదల రజిని సూచించారు. ఒకప్పుడు పోలియో వస్తే జీవితాంతం నడవలేక బాధపడాల్సి వచ్చేదని, ప్రస్తుతం శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందని వివరించారు. తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకుండా ఏటా పల్స్ పోలియో కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేశారు.

కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు, స్టేట్ నోడల్ ఆఫీసర్ జె.విజయలక్ష్మి , డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మి , జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి కే.వి.సుబ్బరాజు , ఎన్ సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ డా.శ్రావణ బాబు , డిపిఎంఓ డా. రత్నమన్మోహన్ ,కార్పొరేటర్ గేదెల నాగరంగమణి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, మండల ఇన్చార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రితో ఎన్ఆర్ఐ బృందం భేటీ

- గల్ఫ్ కార్మికుల సంక్షేమం, ఎన్నికల మ్యానిఫెస్టో అమలుపై చర్చ
- దుబాయ్‌కి రావాలంటూ టిపిసిసి ఎన్నారై సెల్ విన్నపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మార్చి నెలలో దుబాయిలో బహిరంగ సభలో ప్రసంగించవలసిందిగా టిపిసిసి ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరారు.గల్ఫ్ దేశాల్లో మరణించిన వారికి రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా కోసం తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేయాలని కోరారు. ఈ మేరకు ఎన్నికల సందర్భంగా గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఇందుకు సంబంధించి నేరుగా రాహుల్ గాంధీ దృష్టికి కూడా తీసుకువెళ్లిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.టిపిసిసి ఎన్నికల మ్యానిఫెస్టో 2023 (అభయ హస్తం) లో పేర్కొన్న విధంగా 'గల్ఫ్ కార్మికుల సంక్షేమం మరియు ఎన్నారైల సంక్షేమం' కోసం వాగ్దానం చేయబడిందన్నారు.ఎన్నారైలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గల్ఫ్ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.మరణించిన గల్ఫ్ కార్మికుని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపుతో పాటు విదేశాలలో వున్న వలస కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కోరారు.సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), ఒమన్, బహ్రెయిన్, ఖతార్, కువైట్ వంటి ఆరు గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి) దేశాలలో దాదావు 15 లక్షల మంది తెలంగాణ వలసదారులు నివసిస్తున్నారని మరియు పని చేస్తున్నారాన్నారు. ప్రతి తెలంగాణా వలసదారు స్వరాష్ట్రంలోని వారి కుటుంబ సభ్యులలో కనీసం ముగ్గురిని ప్రభావితం చేయగలుగుతారు. ఈ విధంగా మొత్తం 45 లక్షల మంది వ్యక్తులు ప్రభావితం అవుతారు. టిపిసిసి ఎన్నారై విభాగానికి చెందిన ఆరుగురు సభ్యుల ప్రతినిధి బృందం 2024 జనవరి 26 నుండి 28 వరకు యూఏఈ దేశంలోని దుబాయి, అబుదాబిలను సందర్శించింది.

# అందువల్లే పవన్ టార్గెట్ అవుతున్నాడు

- గత ఎన్నికల కంటే ఈసారి వైసీపీ ఎంతో బలోపేతం అయిందన్న సజ్జల
- అందుకే జగన్ వై నాట్ 175 అంటున్నారని వెల్లడి
- దేశంలోనే ట్రెండ్ సెట్టర్‌గా జగన్ పాలన నిలిచిపోతుందని వ్యాఖ్యలు
- పవన్‌కు సొంత అజెండా లేదని విమర్శలు
- చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టునే చదువుతుంటాడని స్పష్టీకరణ



అమరావతి... గత ఎన్నికల కంటే ఈసారి వైసీపీ ఎంతో బలోపేతం అయిందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. పలువురు సీనియర్ జర్నలిస్టులతో ఆయన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు సూటిగా అడిగిన ప్రశ్నలకు సజ్జల సమాధానాలు ఇచ్చారు. 2019 ఎన్నికల సమయంలో... చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యాడని భావించిన ప్రజలు జగన్ పై కొత్త ఆశలు నిలుపుకుని వైసీపీకి అవకాశం ఇచ్చారని వివరించారు. కరోనా సంక్షోభం కొనసాగిన రెండేళ్ల కాలం తీసేసినా, ఈ 57 నెలల ప్రస్థానంలో సంక్షేమంతో కూడిన అభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధి, విద్య, వైద్యం... ఇలా సామాన్యుడికి అవసరమైన అంశాలలో దేశంలోనే ఒక ట్రెండ్ సెట్టర్ గా జగన్ పాలన నిలిచిపోతుందని సజ్జల వివరించారు. అందుకే సీఎం గారు వై నాట్ 175 అంటున్నారు... దాన్నే మేం రిపీట్ చేస్తున్నాం అని తెలిపారు. ఇక, జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ గురించి ఓ జర్నలిస్టు సజ్జలను అడిగారు. పవన్ కల్యాణ్ బలవంతుడా, బలహీనుడా అని ప్రశ్నించారు. ఆయన బలం చూడాల్సిన అవసరం తమకేంటని సజ్జల బదులిచ్చారు. పవన్ బలవంతుడు కాకపోతే ఆయనను అంతగా ఎందుకు టార్గెట్ చేస్తున్నారని సదరు జర్నలిస్టు తన ప్రశ్నను మరో కోణంలో సంధించారు. అందుకు సజ్జల స్పందిస్తూ... చంద్రబాబుకు లబ్ధి చేకూర్చడమే తన అజెండా అన్నట్టుగా పవన్ వైఖరి ఉందని విమర్శించారు. పవన్ కు ఒక సొంత అజెండా లేదని, చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టునే చదువుతున్నాడని, అందువల్లే పవన్ ఎక్కువగా టార్గెట్ అవుతున్నాడని వివరించారు. షర్మిల అంశాన్ని ప్రస్తావిస్తూ... ఇంట్లో వాళ్లకే న్యాయం చేయని వ్యక్తి, ప్రజలకేం న్యాయం చేస్తాడని ప్రజలు అడిగితే బాగానే ఉంటుందని, కానీ చంద్రబాబు ఆ ప్రశ్న అడగడం ఏంటని సజ్జల పేర్కొన్నారు. షర్మిల అంటున్న మాటలను చంద్రబాబు చిలకపలుకుల్లా పలుకుతున్నారని విమర్శించారు. చంద్రబాబు వంటి సీనియర్ నాయకుడు అలా మాట్లాడాల్సిన అవసరంలేదని అన్నారు.

# కోడికత్తి శ్రీను ఎందుకు దాడి చేశాడంటే

- వివరాలు వెల్లడించిన మాజీ ఎంపీ హర్షకుమార్
- ఇటీవల బెయిల్‌పై విడుదలైన కోడికత్తి శ్రీను
- శీనుతో కలిసి తాను 48 రోజులు రాజమండ్రి జైల్లో ఉన్నానన్న హర్షకుమార్
- అతడిలో క్రిమినల్ మనస్తత్వం లేదని వెల్లడి



అమలాపురం... కోడికత్తి కేసులో ఇటీవల బెయిల్ పై విడుదలైన జనుపల్లి శ్రీను మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ ను కలిశాడు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోడికత్తి శ్రీనుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ, కోడికత్తి శ్రీను జైలు నుంచి విడుదలైన తర్వాత తొలిసారి తన వద్దకు వచ్చాడని వెల్లడించారు. తాను, శ్రీనివాస్ కలిసి 48 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నామని హర్షకుమార్ తెలిపారు. అప్పుడు తనకు శ్రీనివాస్ చాలా సన్నిహితం అయిపోయాడని వివరించారు. "శ్రీను క్యారెక్టర్ ను నేను చాలా దగ్గరగా చూశాను. అతని మంచితనం, ప్రవర్తన గమనించాను. ఎలాంటి క్రిమినల్ మనస్తత్వం గానీ, కుట్రపూరిత వైఖరి గానీ లేదు. ఇలా ఎందుకు చేశావ్ శ్రీనూ అంటే... దళితుల సమస్యలను పైకి తీసుకురావాలన్న ఉద్దేశంతోనే దాడి చేశానని చెప్పాడు. ఒక లెటర్ రాశాను సర్... ఆ లేఖ సంచలనం సృష్టించాలనుకున్నాను సర్ అని చెప్పాడు. అంతేకాదు, నాకు జగన్ అంటే చాల అభిమానం సర్... నేను ఆయన అభిమానిని అని జగన్ కు కూడా తెలుసు అన్నట్టుగా చెప్పాడు. అంతేతప్ప, శ్రీనుకు జగన్ ను చంపాలన్న ఉద్దేశం లేదు. అంతవరకు స్పష్టంగా తెలుస్తోంది" అని హర్షకుమార్ వివరించారు.

# మల్కాజ్ గిరి ఎంపీ కాంగ్రెస్ రేసులో ముగ్గురు రెడ్డిలే

- పోటీలో డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి
- ఈ ముగ్గురిలో ఎవరికి ఎంపి సీటు ఎవరికి దక్కేనో..?







తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో అతిపెద్ద పార్లమెంటరీ నియోజకవర్గం మల్కాజ్ గిరి నుండి పోటీ చేసేందుకు రెడ్డిలు ఉత్సాహం చూపుతున్నారు. తెలంగాణ సీఎంగా నియమితులైన ఎనుముల రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యమయించే మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ ప్రతిష్టాత్మకంగా మారింది. భారతీయ జనతా పార్టీ ఇప్పటికే మాజీమంత్రి బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ ను అభ్యర్థిగా ప్రకటించింది. అయితే కాంగ్రెస్ నుండి 40 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్న డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి పోటీలో ఉన్నట్లు ప్రచారం వినిపిస్తోంది. మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ రెడ్డిలో రెడ్డిలు చక్రం తిప్పే నియోజకవర్గం కావడంతో ఈ ముగ్గురు రెడ్డిలు ముందు వరుసలో ఉన్నారు.

డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎన్. ఎస్.యు.ఐ విద్యార్థి నాయకునిగా ప్రారంభమైన నా రాజకీయ జీవితం యువజన కాంగ్రెస్ లో పలు పదవులు నిర్వహిస్తూ క్రమశిక్షణ గల నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేశాను. ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, 2004 ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పరిశీలకులుగా, 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (పిసిసి) సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. ఇందిరాగాంధీ మెదక్ నుండి పోటీ చేసిన సమయంలో సైతం డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ఆమె గెలువుకు కృషి చేసినట్లు తెలిసింది. కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి సైతం సేవా కార్యక్రమాలతో రాజకీయ అరంగేట్రం చేసి టీఆర్ఎస్ పార్టీ తరఫున ఇబ్రహీం పట్నం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం చంద్రశేఖర్ రెడ్డి అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగుతున్న హరి వర్ధన్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలై కొంతకాలం టిఆర్ఎస్ లో కూడా పనిచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న హరి వర్ధన్ రెడ్డి సైతం మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి టికెట్ ఆశిస్తున్నారు. బలమైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఈ ముగ్గురు నేతలు మల్కాజిగిరి పార్లమెంట్ పై దృష్టి సారించడంతో ఇతర బీసీ నేతలు ఈ నియోజకవర్గంలో టికెట్ వస్తుందన్న ఆశలు మాత్రం లేనట్టు తెలుస్తోంది.

అయితే బలమైన రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన డాకా రెడ్డి చంద్రశేఖర్, రెడ్డి కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, హరి వర్ధన్ రెడ్డి ఈ ముగ్గురు రెడ్డిలలో ఎవరికి టికెట్ వస్తుందో తెలియాలంటే కొంతకాలం వేచి చూడాల్సిందే.



## ఆమె ఓ మాజీ ఎమ్మెల్యే

# నేడు దినసరి కూలీ

- పేదరికంలో పాతపట్నం పాతకాలపు ప్రజాప్రతినిధి
- సహాయం చెయ్యండి మహాప్రభో అంటూ వేడుకోలు
- రేషన్, వైద్యసేవలందించండి అని అధికారులకు మొర
- నిజాయితీగా ఉండటమే తప్పా? అంటూ ప్రశ్నలు
- 1972 లో పాతపట్నం కాంగ్రెస్ విజయం అందిన చుక్క పగడాలమ్మ దైన్యస్థితి

పాతపట్నం : 1972 లో పాతపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన చుక్క పగడాలమ్మ ప్రస్తుతం పేదరికం జీవితం గడుపుతున్నారు. ఒక్కసారి సర్పంచ్ అయితేనే చాలు ఇక లైఫ్ లాంగ్ అవసరమైన ఆర్థిక వనరులు పోగేసు కోవడానికి డోకా లేదనుకునే రోజులివి. మరి అదే ఎమ్మెల్యే గా చేస్తే...మరి ఆలోచించక్కర్లేదు. ఎమ్మెల్యేగా అయిదేళ్లు సేవలందించిన ఆమె రేషన్ ,వైద్యసేవలందించండి వేడుకుంటుంది..మీరు నమ్ముతారా...? మీరు నమ్మినా.. నమ్మక పోయినా ఇదో పచ్చి నిజం.. వేలమందికి ప్రజా ప్రతినిధిగా సేవలందించిన ఆ ఎమ్మెల్యే ఇప్పుడు తనకు సహాయం చెయ్యండి మహాప్రభో అంటూ వేడుకుంటోంది. ఆమె ఎక్కడనేది మీరే చూడండి.

**1972–78 మధ్యలో పాతపట్నం ఎమ్మెల్యే సుక్క పగడాలమ్మ !**

పేరు సుక్కా పగడాలమ్మ. ఈమె 1972–78 మధ్య లో శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజికవర్గానికి శాసనసభ్యురాలిగా కొనసాగింది. ఎస్సి రిజర్వుడు గా ఉన్న ఈ స్థానం అప్పట్లో విజయనగరం జిల్లా పార్వతీపురం పార్లమెంట్ పరిధిలో ఉండేది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ మంత్రి లుకలాపు లక్ష్మణదాసు ఆశీస్సులతో పగడాలమ్మ ఎమ్మెల్యేగా ఎన్నికైంది. అసలే మారుమూల జిల్లా.. ఆపై మహిళ ఆంధ్రా ఒడిస్స సరిహద్దు ప్రాంతం అయిన ఈ నియోజికవర్గానికి పగడాలమ్మ ఆరేళ్ళపాటు నిస్వార్థంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ప్రజలకు సేవ చేసింది. ఇవన్నీ గతం.. ప్రస్తుతం మాత్రం ఈ మాజీ శాసన సభ్యురాలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటోంది.

**కటిక పేదరికంలో పగడాలమ్మ**

మెతుకు కరువై.. బతుకు బరువై.. జీవనయానం అష్టకష్టాలు తో సాగిస్తోంది. అప్పట్లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తన ముప్పై ఎకరాలు భూమి సైతం హారతి కర్పూరం అయింది. పగడాలమ్మ కు ముగ్గురు ఆడపిల్లలు వారి పెళ్ళిళ్ళు చేయడానికి సగం ఖర్చు అయిపోయింది. రెండేళ్ళ క్రితం అనారోగ్యం తో భర్త మృతి చెందడంతో ఈమె జీవనం మరింత కష్టతరమైంది. ఆసుపత్రులలో వైద్యానికి ఉన్నదంతా ఖర్చుపెట్టడంతో ఇక ఈమెకు మిగిలింది అప్పులే.. తన ఎమ్మెల్యే పదవి సొంతంగా ఎలాంటి తోడ్పాటు అందించలేకపోయినప్పటికీ మాజీ ఎమ్మెల్యే కి ఇచ్చే ముప్పై వేల రూపాయల ఫించను మాత్రం అప్పుల వడ్డీలకు సరిపోతోంది. ఇలాంటి ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పగడాలమ్మ.. పదవున్నప్పుడు గౌరవించిన వారే ఇప్పుడు మొఖం చాటేస్తున్నారు.



**నిజాయితీగా ఉంటే ఇలాంటి కష్టాలేనా ?**

పివి. నరసింహారావు, జలగం వెంగళరావు ముఖ్యమంత్రులుగా పనిచేసిన హయాం లో పగడాలమ్మ ఎమ్మెల్యేగా సేవలందించింది. తన పేదరికాన్ని గుర్తించి మాజీ ఎమ్మెల్యేగా తనను ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని వినయంగా కోరుతోంది ఈ పగడాలమ్మ. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం ముక్తాపురం గ్రామం లో కడు దయనీయంగా ఉంటున్న ఈ మాజీ ఎమ్మెల్యే కు నేటి ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవడం తో పాటు, ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుతున్నారు స్థానికులు.ఇందిరాగాంధీ లాంటి నేతలతో కలసి పనిచేసిన ఈ మాజీ ఎమ్మెల్యే వేలాది మందికి సహకారం అందించింది. అలాంటి నేత ఇప్పుడు తనకు గూడు, ఆర్థిక సాయం చెయ్యాలంటూ కనిపించిన వారందరిని వేడుకుటోంది.

**రాజకీయ నేతలు తీదుకోవాలని విజ్ఞప్తులు**

ఇలాంటి మాజీ ఎమ్మెల్యే లు ఎక్కడైన ఉంటారంటే ఎవరినోట వినలేదు..మరి పగడాలమ్మ కు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతోంది. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డికి తన పరిస్థితి తెలియచేసిన తర్వాత .. తనను రావాలని కబురు వచ్చింది. అయితే ప్రమాదం చోటుచేసుకోవడం ఆయన కానరాని లోకానికి వెళ్లిపోవడంతో తర్వాత పగడాలమ్మను పట్టించుకునేవారే లేకపోయారు.

**ఇందిరా గారితో ఫోటో మర్చిపోలేను**

మొదటి దళిత ఎమ్మెల్యే అయిన సుక్క పగడాలమ్మ గారు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే గా పోటీచేసారు. భర్త సహకారంతో ఎన్నికల్లో గెలిచిన పగడాలమ్మ అసెంబ్లీ కి వెళ్ళినపుడు అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న పీవీ నరసింహారావు గారు అత్యధిక మెజారిటీతో గెలిచిన మహిళా ఎమ్మెల్యే మీరేనమ్మ అంటూ ప్రశాంసించారట. ఇక ఆయన తరువాత ఒక ఏడాదికే వెంగలరావు గారు ముఖ్యమంత్రి అయ్యారు. అయితే దాదాపు అసెంబ్లీ 6 సంవత్సరాలు ఉండటం విశేషం. అప్పటికే జై ఆంధ్ర ఉద్యమం ఊపందుకోవడతో అసెంబ్లీ ఒక ఏడాది అదనంగా ఉందట. ఇక జై ఆంధ్ర సమయంలో ఎమ్మెల్యేలలందరూ ఢిల్లీ వెళ్లి అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ని కలువగా ఆమె ఎంతో చక్కగా మాట్లాడారు. ఆమెతో ఒక ఫోటో తీసుకోవాలని అడిగితే భుజం మీద చేయి వేసుకుని నాతో ఫోటో తీసుకున్నారు, ఆ సమయంలో అంత స్థాయి లో ఉన్న ఆమె నా మీద చేయి వేసి ఫోటో తీసుకోవడంతో భయమేసింది అంటూ అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇక నియోజకవర్గం కోసం ఎమ్మెల్యే అయ్యాక మొదట కరెంటు శాంక్షన్ చేయించుకున్నామని, అలానే రోడ్లు సరిగా లేక ఒరిస్సా మీదుగా వెళ్తుంటే ఒరిస్సా వాళ్ళతో ఇబ్బందులు ఉండటం వల్ల రోడ్లు శాంక్షన్ చేయించుకున్నాం అంటూ ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో చేసిన పనులను చెప్పారు . ఎక్కడికి వెళ్లాలన్నా భర్తతో కలిసి బస్ లోనే ప్రయాణం అంటూ చెప్పి ఇపుడు పరిస్థితులు అలా లేవంటూ తెలిపారు. అసెంబ్లీ కి వెళ్లి సంతకం పెడితే రోజూ 40 రూపాయలు ఇచ్చేవరంటూ తెలిపారు. ఇక ఎమ్మెల్యే నెల జీతం 300 రూపాయలు అంటూ తెలిపారు. బస్ లో వెళ్లాలంటే టికెట్ డబ్బులు ఇచ్చేవరంటూ ఇపుడంతా మారిపోయిందంటూ ఒక ఎమ్మెల్యే వెళ్తే వెంట నాలుగు వాహనాల కన్వాయ్ వెళ్తుంది అంటూ అప్పటికి ఇప్పటికీ తేడా తెలిపారు. ప్రస్తుతం ఒక చిన్న ఇంట్లో ఉన్న ఆమె ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఉద్యోగాలు అలా ఇప్పించినవారు ఇప్పుడు మంచి స్థానంలో ఉన్నారు అంటూ భర్త బ్రతికున్నంత వరకు ఎపుడైనా ఉత్తరం పంపేవారు చాలా మంది అంటూ తెలిపారు.

# ఇది ఒక్క జగనన్నకు మాత్రమే సాధ్యం

- రాష్ట్ర సచివాలయాన్ని ప్రభుత్వం తాకట్టు పెట్టినట్టు వార్తలు
- రూ.370 కోట్లకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు తాకట్టు పెట్టినట్టు కథనం
- శ్రీలంక కూడా ఇలా ఎప్పుడూ చేయలేదన్న గంటా శ్రీనివాసరావు
- రాష్ట్ర ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్న టీడీపీ నేత




విశాఖపట్నం .. రాష్ట్ర సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టు పెట్టారన్న వార్తలపై టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించారు. నిన్న మొన్నటి వరకు ప్రభుత్వ భవనాలు తాకట్టు పెట్టేశారు... ఇప్పుడు ఏకంగా రాష్ట్ర సచివాలయాన్నే తాకట్టు పెట్టడం ఏంటి జగన్ మోహన్ రెడ్డి గారూ? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో మునిగిపోయిన శ్రీలంక కూడా తమ పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టలేదని, కానీ ఇది ఒక్క జగనన్నకు మాత్రమే సాధ్యమని మరోసారి నిరూపించారు అంటూ గంటా వ్యంగ్యం ప్రదర్శించారు. ప్రజలు మరోసారి గెలిపిస్తే శ్రీహరికోట, సాగర్ డ్యామ్, శ్రీశైలం డ్యామ్, పోలవరం డ్యామ్ కూడా తాకట్టు పెట్టేస్తారేమో అని సందేహం వెలిబుచ్చారు. "మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాటకు తెరలేపారు. చివరికి ఉన్న ఒక్క రాజధానిలో రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టేశారు. నిన్న విశాఖలో 13 ప్రభుత్వ ఆస్తులు, భవనాలు, కాలేజీలు తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్ల అప్పులు తెచ్చారు. మద్యం తాకట్టు పెట్టి రూ.48 వేల కోట్ల అప్పు తెచ్చారు. ఆర్ అండ్ బీ ఆస్తులు తాకట్టు పెట్టి రూ.7 వేల కోట్ల అప్పు తెచ్చారు. కానీ ఇప్పటిదాకా రోడ్లు వేయలేదు. టిడ్కో ఇళ్లు తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు తెచ్చారు కానీ ఇప్పటివరకు ఆ టిడ్కో ఇళ్లు పూర్తి చేయలేదు. చెత్త పన్నుతో సహా పలు రకాల పన్నులతో రూ.లక్షల కోట్ల మేర బాదారు. ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారు. ఇప్పుడు మరో రూ.370 కోట్ల అప్పు కోసం రాష్ట్ర సచివాలయ సముదాయాన్ని హెచ్ డీఎఫ్ సీ బ్యాంకుకు తాకట్టు పెట్టి రాష్ట్ర ప్రతిష్ఠను మంటగలిపారు. ఈ 58 నెలల కాలంలో రూ.12 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. సంక్షేమ పథకాలకు రూ.2 లక్షల కోట్లు పోగా, మిగిలిన లక్షల కోట్లు ఏమయ్యాయి? రేపు మన ప్రైవేటు ఆస్తులను, భూములను కూడా తాకట్టు పెట్టి లక్షల కోట్లు అప్పు తెచ్చుకుని లూటీ చేసే ప్రమాదం కూడా ఉంది. రాష్ట్ర ప్రజలందరూ ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రాన్ని తాకట్టాంధ్రప్రదేశ్ గా మార్చిన ఈ అరాచక ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలి" అని గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

ప్రపంచంలో అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద ఇప్పటికే పగుళ్లు సంభవించి మూడు నెలలు సమయం గడిచిపోయింది. మరో మూడు నెలల్లో వర్షాకాలం రానున్నది. అయితే మరమ్మతులు చేపట్టాలని, వరద ముప్పును నివారించాలని సాంకేతిక నిపుణులు డిమాండ్ చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. అయితే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలమేరకే తాము నడుచుకుంటామని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్రానికి లేఖ కూడా రాయడం జరిగింది. అయితే వర్షాకాలం ముంచుకొస్తున్న పరిస్థితుల్లోనే మరోవైవు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ 4 నెలల్లో నివేదికను సమర్పిస్తామని ప్రకటించడం విశేషం. ఈ మేరకు అచ్చున్న స్థాయిలో నిపుణులతో కూడిన ఒక కమిటీని కూడా నియమించడం జరిగింది. కమిటీ నివేదిక ఆలస్యం అయ్యే పరిస్థితిలు కనిపిస్తుండడంతో ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు లేకపోలేదు అనే ఆందోళన సర్వత్ర వ్యక్తం అవుతుంది. దీనిపై రాష్ట్రంలో తాజాగా పొలిటికల్ హీట్ పెరిగింది. ప్రాజెక్టుపై ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ, ఆ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకున్నట్టు తాజా పరిణామాలు బట్టి తెలుస్తోంది. అవినీతి కాళేశ్వరం అంశాన్ని కూడా ప్రభావితం చేసే అవకాశాలు ఉన్నాయి. కాగ్ రిపోర్ట్, నేషనల్ సేఫ్టీ డ్యాన్స్ సేఫ్ట అథారిటీ , విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉన్నప్పటికీ మరమ్మతుల విషయమై ఎన్ డి ఎస్ ఏ నివేదికను ప్రాతిపదికగా తీసుకుంటామని ప్రకటించడం తాజాగా కొసమెరుపు.

కాళేశ్వరం 8 కహానీ

# ఎన్‌డిఎస్‌ఏ చేతుల్లో
# కాళేశ్వరం భవితవ్యం

● మూడు నెలల్లో మరమ్మతులు ● మృగ్యమే ● తెరపైకి సమగ్ర నివేదిక వ్యవహారం ● తక్షణ మరమ్మత్తులపై తేల్చని సర్కారు ● నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ 4 నెలల గడువుతో ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకం? ● మలుపులు తిరుగుతున్న మేడిగడ్డ బ్యారేజీ ఉనికి ● అవినీతిపై సిబిఐ విచారణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనకడుగు ● కొనసాగుతున్న ప్రతిష్టంభన



కాళేశ్వరం ప్రాజెక్టు భవితవ్యం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ చేతుల్లోకి వెళ్ళింది. ఫలితంగా వర్షాకాలం రానున్న నేపథ్యంలో మరో మూడు నెలల్లో మేడిగడ్డ వద్ద పగుళ్లకు సంబంధించి మరమ్మతులు నిర్వహించే పరిస్థితులు మృ్యాఎగ్యంగా మారాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై సమగ్ర నివేదికను సమర్పించాలని నెల రోజుల క్రితమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీని కోరింది. అనేక తర్జనభర్జనల అనంతరం ఒక కమిటీని నియమించింది. అయితే ఆ నివేదిక నాలుగు నెలల్లో వెలుగు చూసే అవకాశాలు ఉన్నాయి. ఈ లోపు వర్షాకాలం వస్తుందని, అలాంటప్పుడు మరమ్మతులను ఇప్పటికిప్పుడు చేయడం సాధ్యం కాదనే సంకేతాలను ఇచ్చినట్టు అయింది. నివేదిక ప్రభుత్వానికి అందిన అనంతరం తదుపరి కార్యాచరణ సిద్ధం చేయడానికి మరింత సమయం పట్టి అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే ప్రాథమిక నివేదికను ఎన్డీఎస్ఏ సమర్పించడం జరిగింది. మరమ్మతులకు బదులుగా ప్రాజెక్టును వునాదులతో సహా తిరిగి నిర్మించాలని ఒక నివేదికను సమర్పించింది. ప్రాథమిక



నివేదిక ఇప్పటికే రాజకీయ ప్రకంపనాలు సృ్యాఎష్టిస్తున్నది. అలాంటప్పుడు తుదిని వేదిక ఏ విధంగా ఉంటుందో అనే ఆసక్తి నెలకొంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సమర్పించే నివేదిక ప్రభుత్వానికి అత్యంత కీలకంగా మారనున్నది. వాస్తవానికి నివేదిక ప్రాజెక్టుకు వ్యతిరేకంగా వచ్చిన సమక్షంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఉనికి ప్రమాదంలో పడే అవకాశాలున్నాయి. ఈ ప్రాజెక్టుపై ఒక రూపాయి ఖర్చు పెట్టినా వృ్యాఎధా ప్రయాస అవుతుందని అభిప్రాయంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు వ్యక్తం చేస్తున్నారు. దానిని డెడ్ స్టోరేజ్ అంటున్నారు. మరమ్మతుల వల్ల ప్రాధాన్యం ఏమీ ఉండదు అనేది వారి అభిప్రాయంగా మారింది. ఫలితంగానే ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం పోషిస్తున్న పాత్రపై వస్తున్న విమర్శలకు విరుగుడుగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి ఒక లేఖ రాయడం జరిగింది. అందుకు అనుగుణంగానే కమిటీ కూడా ఏర్పాటు జరిగిపోయింది. ఇదిలా ఉండగా ప్లానింగ్, రూపకల్పన, నాణ్యత ప్రమాణాలు, ఆపరేషన్ మెయింటెనెన్స్ విషయాల్లో వైఫల్యం జరిగిందనేది ప్రభుత్వ వాదనగా ఉంది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సమర్పించిన ప్రాథమిక నివేదిక ఆధారంగానే ప్రభుత్వం ఇప్పటికి పలు అంశాలపై లోతుగా పరిశీలన జరిపింది. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడానికి కారణమని డ్యామ్ సేఫ్టీ అథారిటి ఇచ్చిన నివేదిక నివేదిక సంచలనంగా మారిన నేపథ్యంలోనే, పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు కావడం విశేషం. బ్యారేజ్ వునాది కింద ఉన్న ఇసుక కొట్టుకుపోవడం, ఫౌండేషన్ మెటీరియల్ పటిష్ఠత సామర్థ్యం తక్కువగా ఉండటం, బ్యారేజ్ లోడ్ వలన ఎగువన ఉన్న కాంక్రీట్ పైల్స్ బలహీన పడటం వల్ల పిల్లర్స్ సపోర్డ్ బలహీనపడిందని పేర్కొంది.కాళేశ్వరంపై నేషనల్ డ్యాన్స్ సేఫ్టీ అథారిటీ ప్రాథమిక నివేదిక తమకు సమ్మతం కాదనే సంకేతాలను విపక్షాలు మరియు కొందరు సాంకేతిక నిర్ణయం నిపుణులు అంటున్నారు ఇస్తున్నారు.మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగడానికి కారణ బ్యారేజ్లనునిర్లక్ష్యంగా నిర్మించడమే కారణమని పేర్కొనడం జరిగింది.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇప్పటికే తీవ్రంగా స్పందించింది. ఈ రిపోర్టులో సంచలన విషయాలు వెల్లడించింది. బ్యారేజ్ ప్లానింగ్, డిజైన్ సరిగా లేదని తేల్చింది. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ ఆపరేషన్ మెయింటెనెన్స్ వైఫల్యం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయాయన్నారు. బ్యారేజ్ వునాది కింద ఉన్న ఇసుక కొట్టుకుపోయిందని.. ఫౌండేషన్ మెటీరియల్ పటిష్టంగా లేదని తేల్చారు. బ్యారేజ్ లోడ్ వల్ల కాంక్రీట్ బ్రేక్ అయిందని తెలిపారు. బ్యారేజీని తేలియాడ నిర్మాణంగా రూపొందించారు, కానీ స్థిరమైన నిర్మాణంగా నిర్మించలేదని రిపోర్టులో వెల్లడించారు. బ్యారేజీ వైఫల్యం వల్ల ఆర్థిక వ్యవస్థకు ప్రజా జీవితానికి తీవ్ర ప్రమాదం ఉందని చెప్పారు. బ్యారేజ్ బ్లాక్లలో సమస్య వల్ల మొత్తం బ్యారేజ్ ఉపయోగించడానికి అవకాశం లేదన్నారు. ఈ దశలో రిజర్వాయర్ నింపితే బ్యారేజ్ మరింత కుంగుతుందన్నారు. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల నిర్మించారని.. ఈ రెండు ప్రాజెక్టులలో ఇవే పరిస్థితిలో వచ్చే అవకాశం ఉందన్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన అన్నారం, సందిళ్లను తనిఖీ చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మొత్తం బ్యారేజ్ని వునాదుల నుంచి తొలగించి తిరిగి పూర్తిగా నిర్మించాలన్నారు. కమిటీ కోరిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని... 20 అంశాలు అడిగితే కేవలం 12 అంశాల వివరాలను మాత్రమే ఇచ్చిందని రిపోర్టులో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన డేటా అసంపూర్ణంగా ఉందని తెలిపారు.గత సంవత్సరం అక్టోబర్ లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోగా, ఈ ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సిక్స్ మెన్ కమిటీని నియమించింది. ఈ కమిటీ రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించింది. రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులతో మేడిగడ్డను పరిశీలించింది. అనంతరం ఢిల్లీకి వెళ్లిన ఈ కమిటీ.. తాజాగా 43 పేజీలతో కూడిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొనడం తెలంగాణ ఎన్నికల వేళ హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తుండగా.. ప్రస్తుత నివేదిక ఆ హీట్ను మరింత పెంచుతోంది. ప్రభుత్వ వైఖరి పై విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అత్యున్నత సంస్థ అయిన నేషనల్ డ్యాన్స్ సేఫ్టీ అథారిటీకి సమగ్ర నివేదిక కోసం కోరడం తమ బాధ్యత అనే ప్రభుత్వం పేర్కొంది. నివేదిక వచ్చిన తర్వాత తుది నిర్ణయం తీసుకోవాలని ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఇదే అంశం అత్యంత కీలకంగా మారనున్నది. కాపర్ డ్యాం కట్టి మరమ్మతులు చేపట్టాలన్న, వుమూడు బ్యారేజీలపై మరింత ముందుకు సాగాలన్న నివేదిక ఆధారంగానే కార్యచరణ రూపొందిస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి సైతం ప్రకటించారు. కాళేశ్వరంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరకొర సమాచారం అందించిదని.. తాము అడిగిన 20 అంశాలకు 11 అంశాలకు మాత్రమే సమాధానం ఇచ్చిందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ప్రాథమిక నివేదికలో ఆరోపించింది. ఇన్స్ట్రుమెంటేషన్, వర్షాకాలం ముందు తర్వాత ఇన్స్పెక్షన్ రిపోర్టులు, కంప్లేషన్ రిపోర్టులు, క్వాలిటీ రిపోర్టులు, థర్డ్ మానిటరింగ్ రిపోర్టులు, భౌగోళిక సమాచారం, వర్షాకాలం ముందు తర్వాత నది కొలతలను చూపించే స్ట్రక్చరల్ డ్రాయింగ్లపై తెలంగాణ గత సర్కార్ తమకు సమాచారం ఇవ్వలేదని తెలిపింది. ఒకవేళ సమాచారాన్ని దాచిపెట్టినట్లయితే చట్టపరమైన చర్యలకు తీసుకునే అవకాశం కూడా తమకు ఉంటుందని డ్యామ్ అథారిటీ పేర్కొనడం గమనార్హం. బ్యారేజీని తేలియాడ నిర్మాణంగా రూపొందించారు కానీ స్థిరమైన నిర్మాణంగా నిర్మించలేదు. బ్యారేజీ వైఫల్యం వల్ల ఆర్థిక వ్యవస్థకు ప్రజా జీవితానికి తీవ్ర ప్రమాదం.బ్యారేజీ బ్లాక్ లలో సమస్య వల్ల మొత్తం బ్యారేజ్ని ఉపయోగించడానికి అవకాశం లేదు.ఈ దశలో రిజర్వాయర్ నింపితే బ్యారేజ్ మరింత కుంగుతుందిఅని పేర్కొనడం జరిగింది. వెంటనే యుద్ధ ప్రాతిపదికన అన్నారం, సుందిళ్లను తనిఖీ చేయాలి. అన్నారం, సుందిళ్లలో కూడా ఇదే తరహా సమస్యలు ఉన్నాయి అని తన నివేదికలో డ్యామ్ అథారిటీ పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజ్ 2019లో నిర్మించబడింది. 2023 అక్టోబర్ 21వ తేదీన బ్యారేజ్ వునాది భారీ శబ్దంతో కుంగిపోయింది. జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయిన ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు కూడా ఉన్నారు. ఈ కమిటీ అక్టోబర్ 24వ తేదీన మేడిగడ్డ డ్యామ్ను సందర్శించింది. అక్టోబర్ 25వ తేదీన తెలంగాణ ప్రభుత్వం నుంచి 20 అంశాలపై సమాచారాన్ని కోరింది. కానీ, సర్కార్ పూర్తి సమాచారం ఇవ్వలేదు. అక్టోబర్ 29లోపు పూర్తి డేటాను ఇవ్వకపోతే బ్యారేజీ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించిందని భావించాల్సి వస్తోందని కమిటీ చెప్పినా కూడా తెలంగాణ సర్కార్ పట్టించుకోలేదుఅనే ఆరోపణలు ప్రాధాన్యతను సంప్రదించుకున్నాయి.

వి. వీరాంజనేయులు, తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్





## నాలుగు నెలల్లో కమిటీ నివేదిక

**జె. చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యం**



కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు నిర్మాణాన్ని పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని నియమించింది. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ సారథ్యంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. ఇందులో యు.సి. విద్యార్థి, ఆర్.పాటిల్, శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్ సభ్యులుగా నియమించింది. ఎన్డీఎస్ఏ డైరెక్టర్ (టెక్నికల్) అమితాబ్ మీనా ఈ కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. మేడిగడ్డ బ్యారేజీలోని ఫియర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని ఫిబ్రవరి 13న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను నిపుణుల అధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్ఏ విజ్ఞప్తి చేసింది. స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మూడు బ్యారేజీలపై కమిటీని నియమిస్తూ మార్చి 2వ తేదీ శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది.బ్యారేజీలను పరిశీలించి, కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫారసు చేయాలని ఈ కమిటీకి సూచించింది. నాలుగు నెలల్లోవు తమ రిపోర్టును అందజేయాలని కమిటీకి నిర్ణీత గడువును విధించింది.

## కాలయాపనకే కుట్ర–కేటీఆర్



కాళేశ్వరం ప్రాజెక్టు పైన జరుగుతున్న గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలకు వివరించేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.నల్లగొండ సభలో కెసిఆర్ చెప్పినట్టుగానే కాంగ్రెస్ అసత్య ప్రచారాలను వివరించేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించే, అసలు నిజాలను ప్రజలకు చెప్పే క్రమంలో తమ కాళేశ్వరం పర్యటన మొదటి అడుగు మాత్రమేనన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న మిగిలిన అన్ని ప్రాజెక్టులను, రిజర్వాయర్లను, కెనాలను, టన్నెళ్ళను కాలువలను ప్రజలకు వివరించేందుకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తాం అన్నారు. కేవలం కాలయాపన చేసేందుకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రయించిందని విమర్శించారు . మేడిగడ్డ వద్ద మరమ్మతులు చేపట్టే ఆలోచన ఈ సర్కార్లు ఉన్నట్టు కనిపించడం లేదని, వారి కుట్రలను బహిర్గతం చేస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో ఒక్క మేడిగడ్డలో మూడు పిల్లర్లల్లో వచ్చిన సమస్యను పట్టుకొని లక్ష కోట్లు వృ్యాఎధా అన్న తీరుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక దుర్మార్గమైన ప్రచారం చేస్తుందన్నారు.ఈ దుర్మార్గమైన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రచారాన్ని తిప్పి కొడతామన్నారు.రాబోయే రోజుల్లో రైతన్నల పంటలు ఎండవద్దు అంటే కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్ళే దిక్కు అనే విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఇంజనీరింగ్ నిపుణులు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించి మేడిగడ్డ వద్ద తక్షణ మరమ్మతులు చేపట్టేందుకు సాంకేతికంగా ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు.

## చిత్తశుద్ధి లేని బిఆర్ ఎస్–మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్



పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లడం కోసమే బీఆర్ఎస్ మేడిగడ్డ టూర్ డ్రామా ఆడారని రామగుండం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. మేడిగడ్డకు రమ్మని ప్రభుత్వం ఆహ్వానించి నప్పుడు ఎందుకు రాలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.మేడిగడ్డకు కెసిఆర్ ను కూడా ముందుకు తీసుకు వెళ్ళలేదని తీసుకురా కేటీఆర్‌ను ప్రశ్నించారు. కేసీఆర్ ను మేడిగడ్డ పగుళ్ల ముందు నిలబెట్టి మాట్లాడించు అన్నారు. మేడిగడ్డ బొందల గడ్డ అన్న కేసీఆర్ ఇప్పుడు ఏం పీకడానికి మిమ్మల్ని పంపిస్తున్నాడన్నారు.పెద్ద ఇంజినీర్ అని టోపి పెట్టుకొని తిరిగిన కేసీఆర్ ఇప్పుడెందుకు మేడిగడ్డ వెళ్లడం లేదు..? అంటూ నిలదీశారు.కాళేశ్వరంలో శివుడిని దర్శించుకొని ముక్కునేలకు రాసి చెంపలేసుకొని గుండుకొట్టించుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు.కాంగ్రెస్ కట్టించిన ప్రాజెక్టులు దశాబ్దాలైనా చెక్కు చెదరలేదన్నారు. ఇంకా ప్రారంభోత్సవం కూడా సరిగా జరగని కాళేశ్వరం అప్పుడే కూలిపోయిందన్నారు.గద్దర్, సాంబశివుడి లాంటి తెలంగాణ కవులు, తెలంగాణ వాదుల గురించి మాట్లాడే నైతిక అర్హత బి ఆర్ ఎస్ నాయకులకు లేదన్నారు. చేసిన పాపాల వల్లనే ఎన్నికల్లో ఓడిపోయారని, ప్రజల తీర్పును శిరసా వహించి ప్రతిపక్షంగా ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే హితవు పలికారు.


## గుజరాత్ టైటాన్స్‌కు బిగ్ షాక్..

### రూ.3.6 కోట్ల ఆటగాడికి రోడ్డు ప్రమాదం!

ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు గుజరాత్ టైటాన్సు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు యువ వికెట్ కీపర్, జార్ఖండ్ ప్లేయర్ రాబిన్ మింజ్ ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతని పరిస్థితి విషమంగా లేనప్పటికీ గాయాలైనట్లు తెలుస్తోంది. శనివారం తన 'కవాసకి సూపర్ బైక్'పై ఒంటరిగా వెళ్తున్న రాబిన్ మింజ్.. అదుపు తప్పి ఎదురుగా వచ్చిన మరో బైకర్ను ఢీ కొట్టినట్లు అతని తండ్రి ఫ్రాన్సిస్ మింజ్ తెలిపాడు. ఈ ప్రమాదంలో అతనికి స్వల్ప గాయాలయ్యాయని, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని పేర్కొన్నాడు.
రోడ్డుపై పడిపోవడంతో రాబిన్ మింజ్ కుడి మోకాలు కొట్టుకుపోయిందని, బైక్ ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నదని ఫ్రాన్సిస్ మింజ్ తెలిపాడు. 'రాబిన్ మింజ్ తన బైక్పై పూర్తిగా నియంత్రణ కోల్పోయాడు. ఎదురుగా వచ్చిన మరో బైకర్ను ఢీకొట్టాడు. ప్రస్తుతం అయితే ఎలాంటి సీరియస్ లేదు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు'అని ఫ్రాన్సిస్ మింజ్ తెలిపినట్లు గుజరాత్ టైటాన్స్ పేర్కొంది. కల్నల్ సీకే నాయుడు ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో కర్ణాటకపై జార్ఖండ్ తరఫున 137 పరుగులు చేసిన రాబిన్ మింజ్.. ఈ మ్యాచ్ అనంతరం ఇంటికి వచ్చాడు.అతను ఐపీఎల్ 2024 ప్రీ సీజన్ క్యాంప్లో చేరాల్సి ఉంది. కానీ ప్రస్తుత ప్రమాదం అతని చేరికను ఆలస్యం చేసే అవకాశం ఉంది. ఐపీఎల్ 2024 సీజన్లో రాబిన్ మింజ్ను గుజరాత్ టైటాన్స్ రూ. 3.6 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. సన్రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్తో పోటీపడి మరీ కొనుగోలు చేసింది.ఇటీవలే రాబిన్ మింజ్ తండ్రి ఫ్రాన్సిస్ మింజ్ను రాంచీ విమానాశ్రయంలో కలిసానని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్మన్ గిల్ తెలిపాడు. రాబిన్ మింజ్ పెద్దగా దేశవాళీ క్రికెట్ ఆడకపోయినా.. 14 టీ20 మ్యాచ్లో 148.9 స్ట్రైక్రేట్తో 353 పరుగులు చేశాడు. దూకుడుగా ఆడగలిగే సామర్థ్యం ఉండటంతో అతని కోసం ఫ్రాంచైజీలు ఎగబడ్డాయి.

### తాము లేకపోతే గెలవడం కష్టమనే వారికి

# ఇదొక హెచ్చరిక



ఇంగ్లాండ్తో టెస్టు సిరీస్ను భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. ఎక్కువగా యువకులతో కూడిన టీమ్ఇండియా బలమైన ఇంగ్లిష్ జట్టును సునాయాసంగా ఓడించడం విశేషం. సీనియర్లు విరాట్ కోహ్లి, ఛెతేశ్వర్ పుజారా, రహానె, కేఎల్ రాహుల్ (తొలి టెస్టు మినహా) లేనప్పటికీ భారత్ గెలిచింది. సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటీదార్, ఆకాశ్ దీప్, ధ్రువ్ జురెల్ ఈ సిరీస్లోనే అరంగేట్రం చేశారు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు.
ఈ విజయం తప్పకుండా కొందరికి హెచ్చరిక అని పేర్కొన్నాడు. తాము లేకపోతే భారత్ గెలవలేదని అనుకొనే వారికి ఇదొక బలమైన సందేశమని వ్యాఖ్యానించాడు.మూడేళ్ల కిందట.. ఆసీస్తో టెస్టు సిరీస్ కోసం కొందరు సీనియర్ క్రికెటర్లు మిస్ అయ్యారు. అయినా, భారత్ అద్భుత విజయం సాధించింది. కేవలం 36 పరుగులకే (అడిలైడ్) ఆలౌటైన తర్వాత మెల్బోర్న్ టెస్టులో విజయం.. సిడ్నీ మ్యాచ్ను డ్రా చేసుకోగలిగాం. సిడ్నీలోనూ రిషభ్ పంత్ మరో అర్ధ గంటపాటు క్రీజ్లో ఉంటే భారత్ గెలిచేదేమో. అప్పుడు యువ క్రికెటర్లు చూపించిన తెగువ.. ఇప్పుడు ఇంగ్లాండ్తో టెస్టు సిరీస్లోనూ కనిపిస్తోంది. అందుకే, నేనెప్పుడూ చెబుతూ ఉంటా.. కేవలం పెద్ద స్టార్లు అవసరం లేదు. ఇకనుంచి ఎవరైనా స్టార్లు తాము లేకపోతే భారత్ గెలవడం కష్టమని భావించే వారికి ఇది హెచ్చరికలాంటిది. క్రికెట్ అనేది జట్టుగా పోరాడేది. కేవలం ఒకరిద్దరి మీదనే ఆధారపడి ఉండదు. ఇంగ్లాండ్పై సిరీస్ విజయంలో కీలక పాత్ర కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు కోచ్ రాహుల్ ద్రవిడ్దే. వారిద్దరే కుర్రాళ్లకు అవకాశం ఇచ్చారు. వారికి తగ్గట్టుగా మార్చుకున్నారు. ప్రోత్సాహం అందించి సహజసిద్ధమైన ఆటను బయటకు తీశారు. అందుకే, జట్టులో పెద్ద స్టార్లు లేకపోయినా.. పెద్ద మనసు ఉంటే చాలు విజయాలు సాధించడానికి అని నిరూపించారు. స్వదేశంలోనే సిరీస్ కాబట్టి గెలిచిందనే అభిప్రాయమూ కొందరిలో ఉంటుంది. కానీ, బజ్బాల్తో ప్రత్యర్థులను ఇరుకున పెట్టాలని భావించే ఇంగ్లాండ్ను అడ్డుకోవడం వంటి కఠిన సవాల్ను భారత యువ జట్టు తట్టుకోగలిగింది అని గావస్కర్ వెల్లడించారు. భారత్ - ఇంగ్లాండ్ జట్ల మధ్య చివరి టెస్టు మ్యాచ్ మార్చి 7న ధర్మశాల వేదికగా ప్రారంభం కానుంది.

## ముంబయికి మూడో విజయం



మహిళల ప్రిమియర్ లీగ్లో గత మ్యాచ్లో ఓడిన ముంబయి ఇండియన్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. ఆల్రౌండ్ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ శనివారం 7 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఘనవిజయం సాధించింది. ముంబయి బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మొదట బెంగళూరు 131/6తో సరిపెట్టుకుంది. నాట్ సీవర్ (2/27), పూజ వస్త్రాకర్ (2/14), ఇసీ వాంగ్ (1/20) బంతితో ఆర్సీబీని దెబ్బతీశారు. ఎలీస్ పెర్రీ (44 నాటౌట్; 38 బంతుల్లో 5స4) టాప్ స్కోరర్. అమేలియా కెర్ (40 నాటౌట్; 24 బంతుల్లో 7స4) యాస్తిక భాటియా (31; 15 బంతుల్లో 4స4, 2స6) మెరవడంతో లక్ష్యాన్ని ముంబయి కేవలం 15.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. టోర్నీలో ముంబయికి ఇది మూడో విజయం. దీంతో ఆ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. కెర్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.
అలవోకగా..: ఓపెనర్ యాస్తిక భాటియా రెచ్చిపోవడంతో స్వల్ప ఛేదన ముంబయికి మరింత తేలికైపోయింది. చెలరేగి ఆడిన యాస్తిక.. ఎడాపెడా ఫోర్లు, సిక్సతో జట్టుకు అదిరే ఆరంభాన్నిచ్చింది. ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండరీ దాటించిన ఆమె.. మోలనూ ఓవర్లో వరుసగా 6, 4.. తర్వాత రేణుక ఓవర్లో సిక్స్, డివైన్ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు బాదేసింది. నాలుగో ఓవర్లో యాస్తిక ఔటయ్యేటప్పటికి ముంబయి స్కోరు 45. మరో ఓపెనర్ హేలీ మాథ్యూస్ (26).. జట్టు స్కోరు 69 వద్ద వెనుదిరిగింది. ఆ తర్వాత ధాటిగా ఆడిన అమేలియా కెర్.. జట్టును సాఫీగా లక్ష్యం దిశగా తీసుకెళ్లింది. నాట్ సీవర్ (27)తో మూడో వికెట్కు 49 పరుగులు జోడించి విజయాన్ని ఖాయం చేసిన ఆమె.. పూజ వస్త్రాకర్ (8 నాటౌట్)తో కలిసి లాంఛనాన్ని పూర్తి చేసింది.
బెంగళూరు కట్టడి: అంతకుముందు బెంగళూరును ముంబయి ఇండియన్స్ కట్టడి చేసింది. ఆర్సీబీ ఇన్నింగ్స్ ఏ దశలోనూ ఊపందుకోలేదు. ఆ జట్టు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఎలీస్ పెర్రీ పోరాడడంతో ఆర్సీబీ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. సీవర్, పూజ వస్త్రాకర్, ఇసీ వాంగ్.. బెంగళూరుకు కళ్లెం వేయడంతో కీలక పాత్ర పోషించారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన బెంగళూరు.. ఇన్నింగ్స్ను పేలవంగా ఆరంభించింది. మూడో ఓవర్లోనే స్మృతి మంధాన (9)ను ఔట్ చేయడం ద్వారా ఆర్సీబీని వాంగ్ దెబ్బతీసింది. ఆ తర్వాత బ్యాటర్లు వరుస కట్టారు. సబ్బినేని మేఘన (11), సోఫీ డివైన్ (9), రిచా ఘోష్ (7) చకచకా వెనుదిరగడంతో ఆర్సీబీ 8.2 ఓవర్లలో 42/4తో కష్టాల్లో చిక్కుకుంది. ఆ దశలో పెర్రీ చక్కని బ్యాటింగ్తో ఇన్నింగ్స్ను నిలబెట్టింది. కెర్ బౌలింగ్లో వరుస బంతుల్లో కట్, పుల్తో బౌండరీలు రాబట్టింది. సోఫీ మోలనూ (12)తో అయిదో వికెట్కు 29 పరుగులు జోడించి పరిస్థితిని కాస్త మెరుగుపర్చింది. ఆ తర్వాత జార్జియా వేర్హామ్ (27; 20 బంతుల్లో 3స4)తో ఆరో వికెట్కు 52 పరుగులు జోడించి బెంగళూరుకు గౌరవప్రదమైన స్కోరు అందించింది. చక్కగా స్ట్రైక్రొటేట్ చేస్తూ, అప్పుడప్పుడు బౌండరీలు సాధించిన వేర్హామ్.. పెర్రీకి మంచి సహకారాన్నిచ్చింది. ఆమె 19వ ఓవర్లో వెనుదిరిగింది.
బెంగళూరు ఇన్నింగ్స్: 131/6 (ఎలీస్ పెర్రీ 44 నాటౌట్, వేర్హామ్ 27, నాట్ సీవర్ 2/27, పూజ వస్త్రాకర్ 2/14)
ముంబయి ఇన్నింగ్స్: 133/3 (అమేలియా కెర్ 40 నాటౌట్, యాస్తిక 31, నాట్ సీవర్ 27; సోఫీ డివైన్ 1/16)

### వారు భారత జట్టులోకి రావాలంటే..

# ఐపీఎల్‌లో రాణిస్తేనే సరిపోదు!



ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ సెంట్రల్ కాంట్రాక్టను కోల్పోవడంపై చర్చ నడుస్తున్న వేళ.. బీసీసీఐ ఆగ్రహానికి గల కారణాలు ఒక్కోటి వెల్లడవుతూ ఉన్నాయి. వారిద్దరి స్వయంకృతం వల్లే కాంట్రాక్టు చేజార్చుకున్నట్లు తెలుస్తోంది. మరి కొద్ది రోజుల్లో ఐపీఎల్ టోర్నీ ప్రారంభం కానుంది. ఇందులో రాణిస్తే చాలు బీసీసీఐ దృష్టిలో పడొచ్చని అనుకుంటే పొరపాటే అవుతుంది. ఎందుకంటే, ఐపీఎల్లో ఎలా ఆడినా.. జాతీయ జట్టులోకి రావాలంటే మాత్రం దేశవాళీ క్రికెట్ కూడా ఆడాల్సి ఉంటుందనే వార్తలు వస్తున్నాయి.
ఇషాన్ బ్రేక్ తీసుకున్న సమయంలో ఎన్సీఏ లేదా రాష్ట్ర జట్టుకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కానీ, ఐపీఎల్ కోసం ప్రాక్టీస్ చేసుకుంటున్నాడు. అందుకే, బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కలేదు.
శ్రేయస్ విషయంలోనూ ఇదే సమస్య తలెత్తింది. అయితే, ఇప్పటికీ వీరిద్దరికి జాతీయ జట్టులోకి తలువులు తెరిచే ఉన్నాయి. దేశవాళీలో ఆడితేనే అవకాశం ఉంటుంది అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.
వన్డే వరల్డ్ కప్ కోసమే శ్రేయస్ గత ఐపీఎల్ ఆడలేదా?
వెన్ను నొప్పి కారణంగా ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ మధ్యలోనే బయటకొచ్చేసిన శ్రేయస్.. ఇప్పుడు ఫిట్నెస్ను సాకుగా చూపి రంజీల్లో ఆడకపోవడంపై బీసీసీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. అందుకే, సెంట్రల్ కాంట్రాక్టు రద్దు చేసింది. తాజాగా రంజీ ట్రోఫీ సెమీస్లో ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ క్రమంలో అతడి గురించి కీలక విషయాలు బయటకొస్తున్నాయి. గతేడాది వన్డే ప్రపంచ కప్ కోసం గత ఐపీఎల్కు శ్రేయస్ దూరంగా ఉండిపోయాడని సమాచారం.
అతడి స్థానంలో నితీశ్ రాణా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. గతేడాది శస్త్రచికిత్స అనంతరం నొప్పి నివారణ మాత్రలను వాడాడు. వరల్డ్ కప్ సమయంలోనూ ఇంజెక్షన్లు తీసుకున్నాడు.
సెమీస్, ఫైనల్లోనూ మళ్లీ గాయం తిరగబెట్టింది. అయినా మొత్తం టోర్నీ ఆడాడు. దాని కోసం గత ఐపీఎల్ సీజన్లోనూ ఆడలేదు. ఇక వన్డే ప్రపంచ కప్ తర్వాత ఆసీస్తో టీ20 సిరీస్ ఆడాడు.
దక్షిణాఫ్రికా పర్యటనకూ వెళ్లాడు.
జనవరిలో రంజీ మ్యాచ్లో ఆడేందుకు ఆసక్తి చూపాడు. ఇంగ్లాండ్తో టెస్టు సిరీస్లోనూ పాల్గొన్నాడు. ఇలా వరుసగా మ్యాచ్లు ఆడిన క్రికెటర్లు ఎవరూ లేరు. అయినా, అతడిపై వేటు పడటం ఆశ్చర్యంగా ఉంది అని కోల్కతా నైట్రైడర్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

# పటీదార్‌కు పరీక్ష



ప్రతిభ పరంగా ఢోకా లేదు. నైపుణ్యాలనూ సందేహించే అవసరం లేదు. ఫస్ట్క్లాస్ క్రికెట్లో మెరుగైన గణాంకాలు. కానీ అరంగేట్ర టెస్టు సిరీస్లో మాత్రం వరుస వైఫల్యాలు. భారీ ఇన్నింగ్స్ను ఆడలేక.. కీలక పరుగులు చేయలేక.. మంచి అవకాశాలను వృథా చేసుకుంటున్నాడనే వ్యాఖ్యలు. జట్టులో చోటు దొరకడమే కష్టమవుతున్న నేపథ్యంలో.. తిరిగి పుంజుకోకుంటే వేటు తప్పదనే సంకేతాలు! ఈ ఉపోద్ఘాతమంతా టీమ్ఇండియా ఆటగాడు రజత్ పటీదార్ గురించే. ఇంగ్లాండ్తో సిరీస్లో అంచనాల మేర రాణించలేకపోయిన అతనికి.. చివరి టెస్టు కఠిన పరీక్షగా మారనుంది.ఇంగ్లాండ్తో అయిదు టెస్టుల సిరీస్ను టీమ్ఇండియా 3-1తో సొంతం చేసుకుంది. ఇక నామమాత్రమైన చివరి టెస్టు మాత్రమే మిగిలింది. గురువారం ధర్మశాలలో ఆ మ్యాచ్ ఆరంభం కానుంది. సిరీస్ ఫలితాన్ని పరిగణలోకి తీసుకుంటే ఈ మ్యాచ్కు అధిక ప్రాధాన్యత లేనట్లే. కానీ రజత్ పటీదార్కు మాత్రం ఈ పోరు ఎంతో ముఖ్యమైంది. ఇది టీమ్ఇండియాలో తన చోటును నిర్ణయించే కీలక మ్యాచ్ అని చెప్పొచ్చు. 32, 9, 5, 0, 17, 0.. వరుసగా ఆరు ఇన్నింగ్స్లో రజత్ చేసిన పరుగులివి. తన అరంగేట్ర సిరీస్లో ఇప్పటివరకూ 10.5 సగటుతో 63 పరుగులు మాత్రమే చేశాడు. రజత్ నుంచి ఏ మాత్రం ఆశించని ప్రదర్శన ఇది. అతని ప్రతిభకు తగ్గ ఆటతీరు ఇది కానే కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
అవకాశం అందుకోలేక..: మొదట కోహ్లి తొలి రెండు టెస్టులకు దూరమవగానే.. ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు రజత్ను జట్టులోకి తీసుకున్నారు. దేశవాళీల్లో పరుగుల వేటలో సాగుతున్న సీనియర్ బ్యాటర్ పుజారాను కాదని, టన్నుల కొద్దీ పరుగులు చేసిన యువ ఆటగాడు సర్ఫరాజ్ను కాదని రజత్ను ఎంపిక చేశారు. ఇందుకు కారణం గత కొద్దికాలంగా దేశవాళీ క్రికెట్లో మధ్యప్రదేశ్, భారత్- ఎ తరఫున అతని నిలకడైన ప్రదర్శనే. శ్రేయస్, కేఎల్ రాహుల్ ఉండటంతో తొలి టెస్టులో అవకాశం రాలేదు. కానీ గాయంతో రాహుల్ దూరమవడంతో విశాఖలో జరిగిన రెండో టెస్టుతో రజత్ టెస్టు అరంగేట్రం చేశాడు. కానీ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. ఒత్తిడిని అధిగమించలేకపోతున్నాడు. మూడో టెస్టుతో అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ ఆకట్టుకున్నారు. పటీదార్ను మాత్రం వైఫల్యాలు వెంబడిస్తున్నాయి. షార్ట్ పిచ్ బంతులు ఆడటంలో బలహీనత, స్పిన్నర్లను ఎదుర్కోవడంలో తడబాటు అతణ్ని దెబ్బతీస్తోంది. అతనిలో నైపుణ్యాలు లేవా? ప్రతిభ లేదా అంటే కాదు. ఫస్ట్క్లాస్ క్రికెట్లో 58 మ్యాచ్లో 43.68 సగటుతో 4063 పరుగులు చేశాడు. ఇందులో 12 శతకాలున్నాయి. ఇంగ్లాండ్ లయన్స్తో అనధికారి టెస్టు సిరీస్లో భారత్- ఎ తరఫున సత్తాచాటాడు. ఇంగ్లాండ్తో సిరీస్లోనూ ఇప్పటివరకూ షాట్లపై నియంత్రణ పరంగా కనీసం 100 బంతులాడిన వాళ్లలో శుభ్మన్ గిల్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్ మాత్రమే పటీదార్ (89.02 శాతం) కంటే మెరుగ్గా ఉన్నారు. అలాగే తప్పుడు షాట్ల విషయానికి వస్తే తక్కువగా ఆడింది కూడా అతనే. 18 షాట్లు మాత్రమే ఇలాంటివి. కానీ ఆరు సార్లు ఔటయ్యాడు. అతనికి అదృష్టమూ కలిసి రాలేదనే చెప్పాలి. క్రీజులో ఆత్మవిశ్వాసంతో కాసేపు నిలబడగలిగితే రజత్ పరుగులు సాధిస్తాడు. అతనికి ఆ సమయం రావాలి.
పడిక్కల్ వస్తాడా?: ఇప్పటికే సిరీస్ గెలిచిన నేపథ్యంలో నామమాత్రమైన ఈ చివరి టెస్టులో రజత్ స్థానానికి దేవ్దత్ పడిక్కల్ ఎసరు పెట్టేలా కనిపిస్తున్నాడు. పడిక్కల్ టెస్టు అరంగేట్రం చేసే అవకాశాలు లేకపోలేదు. అతను 31 ఫస్ట్క్లాస్ మ్యాచ్లో 44.54 సగటుతో 2227 పరుగులు సాధించాడు. ఫస్ట్క్లాస్, లిస్ట్- ఎ క్రికెట్లో కలిపి గత 14 ఇన్నింగ్స్లో దేవ్దత్ ఆరు సెంచరీలు చేశాడు. ఓ ఇన్నింగ్స్లో అజేయంగా 93 పరుగులు చేశాడు. ఒకవేళ రజత్ను పక్కనపెట్టే ఆస్కారముంటే.. విదర్భతో మధ్యప్రదేశ్ రంజీ సెమీస్ నేపథ్యంలో చివరి టెస్టుకు ముందు బీసీసీఐ అతణ్ని జట్టు నుంచి విడుదల చేసేదనే వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి. అలా చేయలేదంటే అతనిపై నమ్మకముంచిన టీమ్ఇండియా మేనేజ్మెంట్ మరో అవకాశం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. జట్టులో చోటు కోసం తీవ్రమైన పోటీ ఉంది. అవకాశం దొరకడమే కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో వరుసగా మూడు టెస్టుల్లోనూ వైఫల్యం అంటే ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఈ నేపథ్యంలో చివరి టెస్టులో పటీదార్ పరుగులు సాధించకపోతే మాత్రం అతను తిరిగి జట్టులోకి రావడం కష్టమే.

## సన్‌రైజర్స్ కెప్టెన్‌గా కమిన్స్?



దిల్లీ: ఈ ఏడాది ఐపీఎల్లో సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ మారబోతున్నాడా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. మార్క్రమ్ స్థానంలో కమిన్స్కు సారథ్య బాధ్యతలు అప్పజెప్పేందుకు సన్రైజర్స్ యాజమాన్యం ఆసక్తితో ఉన్నట్లు సమాచారం. నిరుడు ఐపీఎల్ వేలంలో కమిన్స్ కోసం సన్రైజర్స్ ఏకంగా రూ.20.5 కోట్లు చెల్లించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యధిక ధర. జట్టుకు కెప్టెన్గా నియమించడం కోసమే కమిన్స్కు జట్టు భారీ మొత్తం చెల్లించిందని తెలిసింది. గత సీజన్లో మార్క్రమ్ నాయకత్వంలోని సన్రైజర్స్ 14 మ్యాచ్లో కేవలం నాలుగు విజయాలతో పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో ప్రధాన కోచ్ బ్రయాన్ లారా స్థానాన్ని డేనియల్ వెటోరితో భర్తీ చేసిన విషయం విదితమే. మరోవైపు ఆస్ట్రేలియా జట్టు సహాయక కోచ్గా వెటోరి ఉన్నాడు. కమిన్స్ సారథ్యంలో కంగారూ జట్టు నిరుడు ప్రపంచ టెస్టు ఛాంపియన్గా నిలవడంతో పాటు వన్డే ప్రపంచకప్ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో వెటోరి, కమిన్స్ కలిసి సన్రైజర్స్ కోసం పనిచేయబోతున్నారని సమాచారం. ఇక సన్రైజర్స్కు చెందిన సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టును వరుసగా రెండో సారి దక్షిణాఫ్రికా టీ20 లీగ్లో సారథిగా మార్క్రమ్ విజేతగా నిలిపాడు. అయినప్పటికీ ఐపీఎల్లో మాత్రం సన్రైజర్స్ కెప్టెన్గా అతనిపై వేటు పడటం ఖాయమేనని తెలిసింది. మరోవైపు ఆ జట్టు బౌలింగ్ కోచ్ డేల్ స్టెయిన్ ఈ ఏడాది ఐపీఎల్కు దూరంగా ఉండనున్నట్లు సమాచారం. బాధ్యతల నుంచి విరామం కోరుకుంటున్న అతను.. 2025 ఐపీఎల్ కోసం తిరిగి జట్టుతో చేరే అవకాశముంది. స్టెయిన్ స్థానంలో న్యూజిలాండ్ మాజీ పేసర్ జేమ్స్ ఫ్రాంక్లిన్ సన్రైజర్స్ జట్టుతో చేరనున్నాడు.

## ఆసీస్ చేతిలో కివీస్ ఘోర ఓటమి..



ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్లో న్యూజిలాండ్ ఓడిపోవడం భారత్కు కలిసొచ్చింది. అదేంటి ఆ జట్టు ఓడిపోతే మనకు కలిగిన లాభమేంటనేగా? మీ సందేహం. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ 2023-25 సీజన్ నడుస్తోంది. వచ్చే ఏడాది మార్చి లోగా టాప్ -2 జట్లు ఫైనల్లో తలపడతాయి. ఇప్పటికే రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరిన టీమ్ఇండియా హ్యాట్రిక్పై కన్నేసింది. అయితే, న్యూజిలాండ్ నిన్నటి వరకు అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత భారత్ కొనసాగుతోంది. అయితే, ఇప్పుడు ఆసీస్ చేతిలో పరాజయం పాలైన కివీస్ రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం టీమ్ఇండియా 64.58 విజయాల శాతంతో టాప్లో నిలవగా.. న్యూజిలాండ్ 60 శాతం, ఆస్ట్రేలియా 59.09 శాతంతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి.ఇంగ్లాండ్తో భారత్ మార్చి 7 నుంచి చివరి టెస్టు ఆడనుంది. ఇప్పటికే సిరీస్ను కైవసం చేసుకున్న టీమ్ఇండియా అందులోనూ గెలిస్తే పర్సంటేజీ మరింత మెరుగై అగ్రస్థానం నిలబడుతుంది. ఓడితే మళ్లీ మూడో స్థానానికి పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మార్చి 8 నుంచి ఆసీస్-కివీస్ మధ్య రెండో టెస్టు జరగనుంది. ఆ తర్వాత నుంచి దాదాపు మూడు నెలలపాటు టెస్టులను ఈ నాలుగు జట్లూ ఆడవు.
తేలిపోయిన కివీస్..
కొండంత లక్ష్యం. ఓవర్ నైట్ స్కోరు 111/3 స్కోరుతో పోరాడుతున్నట్లే కనిపించిన కివీస్. కానీ, నాలుగో రోజు ఆటలో నాథన్ లైయన్ (6/65) దెబ్బకు కుదేలైంది. ఓవర్నైట్ స్కోరుకు మరో 85 పరుగులను మాత్రమే జోడించి చివరి ఏడు వికెట్లను కోల్పోయింది. ఆసీస్ నిర్దేశించిన 369 పరుగుల లక్ష్య ఛేదనలో కివీస్ 196 పరుగులకే ఆలౌటైంది. దీంతో 172 పరుగుల తేడాతో ఆసీస్ విజయం సాధించింది. రచిన్ రవీంద్ర (59) నిన్నటి స్కోరుకు మరో మూడు పరుగులు మాత్రమే జోడించాడు. డారిల్ మిచెల్ (38), స్కాట్ కుగ్గెలిజిన్ (26) కాసేపు పోరాడారు. తొలి ఇన్నింగ్స్లో కంగారూల జట్టు 383 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ 179 రన్స్కే పరిమితమైంది. రెండో ఇన్నింగ్స్లో 164 పరుగులకే ఆసీస్ ఆలౌటైంది.

## జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఎస్ఆర్ఎం విన్నర్స్

- క్రికెట్, కబాడీ, బాస్కెట్‌బాల్ పోటీల్లో విశేష పతిభ
- ట్రోఫీలను ప్రదానం చేసిన ఆసియా క్రీడల రజిత పతక విజేత యర్రాజి జ్యోతి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఫిబ్రవరి 28 నుంచి ఉద్గమ్ -24 పేరిట ప్రారంభమైన జాతీయస్థాయి క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు కోలాహలంగా జరిగిన క్రీడా పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది. యూనివర్సిటీ క్రీడాజట్లు క్రికెట్, కబాడీ, వాలీబాల్ ఆటల్లో విశేషమైన ప్రతిభను కనబరిచాయి. క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్రికెట్ జట్టు గుంటూరు కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీ జట్టుపై కేవలం ఆరు ఓవర్లలోనే 65 పరుగుల లక్ష్యాన్ని సాధించి విన్నర్స్ గా నిలిచింది. కబాడీలో అమృతసాయి ఇంజినీరింగ్ కాలేజీ ప్రథమ స్థానాన్ని సొంతం చేసుకోగా, ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ ద్వితీయ స్థానంలో నిలిచింది. వాలీబాల్ మెన్స్ ఫైనల్స్లో సెయింట్ ఆన్స్ కాలేజీ, మోహన్ బాబు యూనివర్సిటీలు మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నాయి.
**విజేతలకు ట్రోఫీలు... :** ఆదివారం ఉదయం జరిగిన క్రీడా పోటీల ముగింపు సభకు ఆసియా క్రీడల రజిత పతక విజేత యర్రాజీ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో యర్రాజీ జ్యోతి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రేమకుమార్, డైరెక్టర్ అనిల్ నిగమ్ లు ముఖ్య అతిథిని సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు సిద్ధార్థ త్రిపాఠీ, పంకజ్ బల్వేరియా, సుస్మితా సింగ్, స్పోర్ట్స్ మేనేజర్ శ్రీపతి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

